ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 185, పేజీలు : 12 వెల : 6.50


హర్యానాలో మళ్లీ ఘర్షణలు.. తృటిలో తప్పించుకున్న జడ్జి

జ్ఞానవాపి మసీదులో సర్వేకు హైకోర్టు అనుమతి

9లో

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం



## ● పాఠశాలల్లో బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు ● రాష్ట్రంలో నాడు, నేడు కింద 468 జూనియర్ కళాశాలల అభివృద్ధి ● ప్రతి స్కూల్‌లో కంటింజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి: సిఎం జగన్

**విజయవాడ,ఆగను3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ (అంతర్జాలం) సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.తద్వారా అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు.ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.పాఠశాల విద్య,బాలిక సంరక్షణ,డిజిటలైజేషన్, బాలికల సంరక్షణ,భద్రత తదితర అంశాలపై సిఎం జగన్ అధికారలుకు పలు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులకు వివరిస్తూ ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటుచేస్తామన్నారు. దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇందుకు సంబంధించి తాను విద్యా అధికారులతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటానన్నారు. విద్యావ్యస్థ అభ్యున్నతిని మనం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ప్రణాళిక కచ్చితంగా అమలు కావాలన్నారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఈ విద్యాసంవత్సరమే అందించిన క్రమంలో ఎక్కడైన విద్యార్థులకు ఈ కిట్ అందకుంటే,ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో బాలిక భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాఠశా లలనిర్వహణ,నూతనంగా అందుబాటులో తెచ్చిన సాంకేతిక సదుపాయాలపై పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామ న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్ధంగా వినియోగించుకోవాలని అధి కారులను ఆదేశిస్తున్నారు.ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఉపాధ్యాయులను మంచి చదువుల కోసం వాడుకోవాలని, అందుకనే నూతన విద్యావిధానమని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నారు. విద్యార్థులకు మనం 8వ తరగతిలోనే ట్యాబ్స్ ఇస్తున్నామన్నారు. ఇవి మంచి ఎడ్యుకేషనల్ కంటెంట్‌తో ఉంటాయి.

మారే తరగతికి అనుగుణంగా కంటెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. అమలులోకి వచ్చిన నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయ కూడద

≫2



# ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఓకే

## బిల్లుపై చర్చలో ఆప్, విపక్ష సభ్యుల రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల నియామకాలు, బదలీలకు సంబంధించి ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు మూజువాణి ఓటుతో లోక్‌సభ అమోదం తెలిపింది. మొత్తం విపక్షం వాకౌట్‌చేయడంతో అధికార పక్ష సభ్యుల మెజార్టీతో ఈ బిల్లును ఆమోదించారు. ఢిల్లీలో పాలనా సేవల నియంత్రణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం, చర్చలుజరిగిన అనంతరం ప్రతిపక్షం సభనుంచి వాకౌట్‌చేసింది. బిల్లును ఏకపక్షంగా లోక్‌సభ ఆమోది స్తోందని చెపుతూ బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతకుముందు నుంచి కూడా ప్రతిపక్షకూటమి ఇండియాలో భాగస్వామిగా

≫2

## వర్సిటీలు, ట్రిపుల్ ఐటిలలో

# నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

### 3295 మంది అధ్యాపక పోస్టులకు 23న నోటిఫికేషన్ జారీ

### సెప్టెంబరు 3,4 వారాల్లో ఆన్‌లైన్ పరీక్షలు

### అక్టోబరు 10 నాటికి ఫలితాలు విడుదల

### నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తి

**విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు.ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీల్లో 3295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు.నవంబరు నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల్లో ప్రొసెసర్ పోస్టుల భర్తీపై ఆగస్టు 23న నోటిఫికేషన్ జారీ అవుతుంది. మొత్తం 3295 అధ్యాపక పోస్టులకు సంబంధించి ఈ నోటిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబరు 3,4 వారాల్లో పరీక్షలు నిర్వహిస్తారు.అక్టోబరు 10 నాటికి పరీక్షా ఫలితాలు విడుదల చేస్తారు.రిటన్ టెస్ట్ ఫలితాలు విడుదల అనంతరం నెల రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తవుతుంది.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటారు.ఆన్‌లైన్ పరీక్షా విధానంలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తి స్థాయి రెగ్యులర్ సిబ్బంది నియామకానికి సమావేశంలో సిఎం జగన్ అంగీకరించారు. విశ్వవిద్యాలయాల్లో 2635 అసిస్టెంట్ ప్రొపెసర్లు, అసోసియేట్ ప్రొపెసర్లు, ప్రొపెసర్లుతో పాటు ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టుల భర్తీ చేస్తారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో దాదాపు 51వేల పోస్టులను భర్తీ చేస్తారు.ఉన్నత విద్యాశాఖలో అత్యున్నత ప్రమాణాల కల్పనలో భాగంగా ఇప్పటికే ప్రపంచ స్థాయి కరిక్యూలమ్ ఏర్పాటు దిశగా సన్నాహాలు చేస్తున్నారు.ఈ అంశాలన్నింటి ఉటంకిస్తూ సీఎం జగన్ సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీలో 660 అధ్యాపక, సహాయక ప్రొపెసర్లు, సంయుక్త ప్రొపెసర్లు, ప్రొఫెసరు పోస్టుల భర్తీకి అధికారులు చేసిన ప్రతిపాదనలకు అంగీకరిస్తున్నట్లు తెలిపారు.

≫2

# ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై స్టే

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ఊహించని షాకిచ్చింది.అమరావతిలో సిఆర్డీఏ పరిధిలో ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. గురువారం ఆ మేరకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రరాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమరావతి ఆర్-5 జోన్ ఏర్పాటు చేసారు. 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో రైతులు దాఖలు చేసిన పిటిషన్లపై విచారించిన అనంతరమే ఆ న్యాయస్థానాల ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఆ స్థలాల్లో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసింది.ఈ స్థలాల్లో సిఎం జగన్ గత నెలలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లులకు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవో ఇచ్చారు. అయితే ఆర్-5

≫2

# పవన్ మూడోవిడత వారాహి యాత్ర 10 నుంచి

### విశాఖలో యాత్ర మొదలు: నాదెండ్ల

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడో విడత వారాహి విజయయాత్ర ఈ నెల 10 నుంచి విశాఖపట్టణంలో మొదలవుతుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వారాహి యాత్ర ఏర్పాట్లపై ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నాయకులతో ఆయన గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్రను

≫2



సాగునీటి ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న చంద్రబాబు నాయుడు

# గోదావరి నీళ్లు సీమకు ఇవ్వడమే నా లక్ష్యం

### మూడు నెలల్లో వైఎస్సార్సీ పని ఖాళీ: మాజీ సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** గోదావరి నీళ్లను రాయలసీమకు ఇవ్వటమే తన జీవిత లక్ష్యం అని, మూడు నెలల్లో వైఎస్సార్సీ పని అయిపోతుందని మళ్లీ ఎప్పుడు వైఎస్సార్సీ అధికారంలోకి రాదని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని వైవిఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు టిడిపి హయాంలోనే ఎక్కువ నదులు ఖర్చు చేశామని వైఎస్సార్సీ హయాంలో ఏమి చేయలేదని పలు లెక్కలతో చంద్రబాబు వివరించే ప్రయత్నం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి నీళ్ల ఇవ్వడం వల్లే కియా కార్ల ఫ్యాక్టరీ వచ్చిందని అది టిడిపి వల్లే సాధ్యమైందని ఆయన వెల్లడించారు. వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టులకు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. సిఎం జగన్ ప్రాజెక్టుల కోసం ఏం చేయకపోగా

≫2





గురువారం మన్యం బంద్ కారణంగా పాడేరులో రోడ్లు నిర్మానుష్యంగా మారిన దృశ్యం


- '3'లో

# ఇసుక తవ్వకాలు ఆపండి

### ఎన్జీటీ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జిటీ) తీర్పును వెల్లడించింది. నాగేంద్రకుమార్ ధాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను

≫2



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీకి తన సోదరుడు ఆర్‌కె చక్రవర్తి ఆత్మకథను బహూకరిస్తున్న బిజెపి ఎంపి, ప్రముఖ నటి హేమమాలిని

# లోక్‌సభ ఓకే

≫ ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారు. విపక్ష కూటమి సైతం ఢిల్లీసేవలు బిల్లు కేంద్రం పరిధిలో ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను నిర్వీర్యం చేసినట్టు అవుతుందని, నిష్క్రియ ప్రభుత్వాలుగా మార్చడానికి, అధికార పక్షం రాజకీయ లబ్ధికే చేపట్టిందని విమర్శలు చేసారు. మణిపూర్ హింసపైనా చర్చజరగాలని డిమాండ్‌తోపాటు సేవల నియంత్రణ బిల్లును వెనక్కితీసుకోవాలంటూ విపక్షాలు నిరసనలు ప్రకటించాయి. బిల్లు ప్రవేశపెట్టడంలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హోంమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేసారు. ప్రతిపక్షాల అడ్డుకోవడం అర్థరహితమని, ఈ బిల్లుతో పర్యవేక్షణ అధికారాలు మొత్తంకేంద్రం పరిధిలోనే ఉండాలని స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కొనసాగుతోందని అనాటి రాజకీయ ఉద్దండులు సైతం ఇదే చెప్పారని, ఢిల్లీకి రాష్ట్రహోదాను కూడా వ్యతిరేకించారని అమిత్‌షా తన ప్రసంగంలో విపక్షాలను దుయ్యబట్టారు. ఎట్టకేలకు ప్రతిపక్షం వాకౌట్‌తో ఢిల్లీ సేవల నియంత్రణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

**నెహ్రూ, అంబేద్కర్‌లే ఢిల్లీకి రాష్ట్రహోదా వ్యతిరేకించారు: అమిత్‌షా**

ప్రతిపక్ష పార్టీలు తమ కూటమి గురించి మాత్రమే కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. కేంద్రం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై జరుగుతున్న చర్చలోభాగంగా ఆయన విపక్షాలకూటమి ఇండియాపై చురకలువేసారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి నాయకులే ఢిల్లీకి రాష్ట్రహోదాను వ్యతిరేకించారని గుర్తుచేసారు. మీకూటమిలో ఉన్నారన్న ఒక్క కారణంతో ఢిల్లీలో జరుగుతున్న అవినీతి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని, ఎందుకంటే ఈకూటమి ఉన్నప్పటికీప్రధానిమోదీ రానున్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉందని, ఆపార్టీ కొత్తగా ఏర్పడిన ప్రతిపక్షాలకూటమి ఇండియాలోభాగం అయింది. ఈక్రమంలోనే అమిత్‌షా ఈసూచనలుచేసారు. అలాగే ఆప్‌పై తీవ్ర స్థాయి విమర్శలుకూడాచేసారు. 2015లో ఢిల్లీలో ఆప్ అధికారంలోకి వచ్చింది. వారి ప్రధాన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే. ఇక్కడ బదిలీల అంశం సమస్యకాదని, వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిలో జరుగుతున్న అవినీతి దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రించుకోవడమే అసలు సమస్య అని అన్నారు. 2015 ముందువరకూ వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగాయని ఆప్‌పై విమర్శల దాడిచేసారు. నెహ్రూ, సర్దార్ పటేల్, సి.రాజగోపాలాచారి, రాజేంద్ర ప్రసాద్, బిఆర్ అంబేద్కర్ వంటి నాయకులు ఢిల్లీకి పూర్తిస్థాయి హోదా ఇవ్వాలన్న ఆలోచనను వ్యతిరేకించారని ఆయన సభలో ప్రస్తావించారు.

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం

≫ న్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ వారంలో ప్రతిపాదనలను ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. నూతన విద్యావిధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఈపి) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. నాడు-నేడు పనులు నిధుల విడుదల దగ్గర నుంచి పనుల వరకు షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలోగా అన్నీ జరగాలని సిఎం చెప్పారు. దీనివల్ల ఫలితాలు త్వరగా పిల్లలకు అందుతాయన్నారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనల ప్రకారం అంగన్‌వాడీ సెంటర్లను మ్యాపింగ్ చేసిన అధికారులు వాటి వివరాలను సిఎంకు తెలిపారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు.చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలగిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు నాడు,నేడు మొదటి విడతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఐంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు.ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగి వున్నాయన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజనీర్లు,సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. స్కూల్లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించాలన్నారునాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతిగదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు. మొదటి విడత నాడు-నేడు, రెండవ విడత నాడు-నేడు ఇది అదనం అని చెప్పారు. దీనిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహిస్తారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్ట్‌చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామని అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు,తెలుగుభాష పట్ల వారిలో మక్కువను పెంచుతామన్నారు. ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయినట్టు అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే విద్యాసంవత్సరంలో పిల్లలు పాఠశాలలకు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్నారు.వచ్చే ఏడాది విద్యాకానుకను పాఠశాల తెరిచే నాటికే అందించాలన్నారు.వచ్చే ఏడాదినుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్,స్పోర్ట్స్ డ్రెస్,మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు. స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరీ తప్పని సరిగా అందివ్వాలన్నారు. పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్యయనం చేసేదిశలో శిక్షణ ఇవ్వాలన్నారు. 8,9,10 తరగతివిద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైనవిధంగా ఉండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు.
పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు.పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించేపడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు, పాఠ్యపుస్తకాలు ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ తరగతి నుండే టోఫెల్ శిక్షణ ఉంటుందని పనుర్ధాటించారు.సీబీఎస్‌ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,మొదట 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు,జేబీఎస్ఈ అఫిలియేషన్ మీద కూడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.



ఎంపి రామ్ మోహన్‌నాయుడు నాయకత్వంలో ఏపి సర్పంచులు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకొన్న దృశ్యం

# ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదు

## ఏపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదని రాష్ట్ర ఫైనాన్స్ శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు.గత ప్రభుత్వం సంక్షేమం పేరిట హద్దులు మీరి అప్పులు చేసి,వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చాలా తక్కువ అప్పులను చేసిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా వెల్లడించారన్నారు. గురువారం సచివాలయంలో రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏపి అప్పుల గురించి అత్యున్నత చట్టసభలో గణాంకాలతో సహ ఆర్థిక మంత్రి వెల్లడించినా తెలుగుదేశం చెందిన కొంత మంది నాయకులు,మేధావులుగా తమను తాము ప్రకటించుకున్న వారు,ఆర్థిక నిపుణులు రాష్ట్ర ఎకానమీపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడు అప్పులపై రాష్ట్రానికి కేంద్రం సహకరించిందని వీళ్లంతా అబద్దాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా పలు కుట్రలు చేసారన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి దేశాన్ని ఉద్దేశించి మాట్లాడితే దాన్ని నమ్మరన్నారు.కొత్తగా వచ్చిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి మాట్లాడితే అవి అబద్దాలైన కొందరు పనిగట్టుకుని కొండంతలు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు. సంఘంమంత్రి నిర్మలా సీతారామన్ మాటలను జనంలోకి వెళ్లనివ్వడం లేదన్నారు.ఆమె మాటలు అబద్ధమన్నట్లు మాట్లాడుతున్నారన్నారు.ఆర్బీఐ చెప్పినా నమ్మం అంటారన్నారు.స్వయం ప్రకటిత మేధావులుచెబితే ఆదేరైట్ అంటాడన్నారు. దేశంలో నిబంధనలు ఉండవా ? మన రాష్ట్రానికి ప్రత్యేకంగా రూల్స్ ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. 2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగేనాటికి ఉన్న రాష్ట్ర అప్పు 2,64లక్షల కోట్లు అన్నారు. 2023లో అప్పు రూ.4.22లక్షల కోట్లు అన్నారు. అంటే తమ ప్రభుత్వం నాలుగేళ్లలో చేసిన అప్పు 1.77లక్షల కోట్లు అన్నారు.సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.20వేల కోట్లు గత ప్రభుత్వం చేసిందన్నారు.2019 ఏప్రిల్ నెలలో 5వేల కోట్లు అప్పు చేసి,పసుపు,కుంకుమ పేరిట వాడిన విషయం,దారిమళ్లించిన విషయం వాస్తవమా? కాదా? అన్నారు.కార్పొరేషన్ ద్వారా తమ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.10.200వేలకోట్లు అన్నారు. గత ప్రభుత్వ హయంలో రెవెన్యూలోటు 2.4శాతం, అప్పుడు జాతీయసగటు 2.5శాతం అన్నారు.మా ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2.7శాతమన్నారు.ఇప్పుడు జాతీయ సగటు 4.8శాతం రెవెన్యూలోటు ఉందన్నారు.జాతీయ సగటులో సగం మాత్రమే రాష్ట్రంలో రెవెన్యూలోటు ఉందన్నారు.

# ఇళ్ల నిర్మాణంపై స్టే

≫ జోన్‌లో ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సవాల్ చేస్తూ రాజధాని ప్రాంత గ్రామాల రైతు సంక్షేమ సంఘాలు,రాయపూడి దళిత బహుజన సంక్షేమ ఐక్య కార్యచరణ సమితి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరపడానికి ముందు హైకోర్టు తీర్పును రిజర్వుచేసింది. ఆ సందర్భంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చేసే వ్యయం ఎవ్వరు భరిస్తారని ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో ఇళ్లనిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది.హైకోర్టు తీర్పుపై ఎపి ప్రభుత్వ సుప్రీం కోర్టు ఆశ్రయించనున్నట్లు సమాచారం!

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 314925
2nd Prize Rs.7000/- 06569
3rd Prize Rs.3500/-
19576 34527 39001 52701 61271
67480 76050 77346 78215 79198
4th Prize Rs.200/-
0564 1435 4234 4713 6089 7750 8017
8212 9350 9529
5th Prize Rs.100/-
0082 0141 1420 1820 2493 3507 3693
5839 7081 9555
6th Prize Rs.50/-
0031 1769 3059 4977 6256 7590 9219
0329 1903 3195 5141 6487 7744 9232
0699 1906 3197 5147 6629 7884 9294
0703 1974 3402 5199 6717 7980 9398
0831 2015 3671 5274 6731 8137 9503
0981 2028 3679 5289 6744 8435 9606
0999 2115 3850 5373 6830 8482 9629
1088 2137 4188 5496 6962 8493 9798
1092 2269 4300 5521 7092 8506 9976
1154 2416 4324 5588 7106 8812 9995
1181 2517 4350 5931 7252 8937
1195 2797 4402 6044 7301 8953
1301 2834 4694 6055 7478 9015
1577 2840 4935 6100 7486 9159
1593 2937 4952 6142 7575 9165

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 771253
2nd Prize Rs.7000/- 06972
3rd Prize Rs.3500/-
07312 16196 34698 37532 44768
54921 72558 75668 82841 92407
4th Prize Rs.200/-
0570 1243 1642 2621 2655 4053 5827
9292 9774 9994
5th Prize Rs.100/-
0901 1408 1716 2266 2605 4153 4631
7355 7706 8232
6th Prize Rs.50/-
0154 0843 1998 3674 5512 7033 8943
0204 0862 2243 3713 5519 7158 9062
0299 0881 2353 3736 5575 7164 9302
0314 0905 2512 3793 6087 7225 9448
0363 1095 2555 4008 6309 7401 9510
0437 1107 2580 4088 6323 7732 9585
0451 1119 2694 4095 6377 7735 9727
0586 1161 2843 4115 6381 7876 9743
0623 1373 2894 4425 6387 7952 9770
0701 1388 2955 4567 6397 8163 9972
0708 1426 3098 4722 6413 8193
0757 1506 3338 4940 6416 8200
0805 1549 3429 5216 6429 8282
0827 1757 3489 5385 6457 8463
0832 1975 3627 5419 6900 8656

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:03/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 676894
2nd Prize Rs.7000/- 33730
3rd Prize Rs.3500/-
04897 09707 24882 48592 50588
63595 64155 83787 89052 96213
4th Prize Rs.200/-
1803 3160 3634 3667 5620 5644 6305
6410 6652 7639
5th Prize Rs.100/-
2090 2183 3503 3878 5386 6019 6493
7632 8095 9427
6th Prize Rs.50/-
0150 2021 3695 5165 6277 8179 9512
0364 2055 3732 5281 6435 8246 9558
0477 2417 3979 5286 6770 8252 9596
0666 2473 4007 5300 6780 8339 9653
0930 2640 4091 5447 6808 8486 9722
1007 2678 4185 5591 6813 8554 9751
1079 2733 4231 5763 6885 8587 9785
1226 2929 4246 5766 6989 8793 9825
1285 3011 4498 5914 7107 8830 9847
1342 3079 4585 5918 7427 8839 9919
1498 3194 4658 5938 7672 8876
1660 3271 4734 6001 7746 8983
1851 3338 4737 6012 7756 9089
1960 3437 4780 6121 8007 9253
1964 3443 5091 6219 8009 9298

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 937481
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
06793 09873 25710 33075 62893
67159 67518 79663 95361 98441
4th Prize Rs.200/-
0384 1071 1116 1811 3251 4941 5537
8597 9261 9694
5th Prize Rs.100/-
0074 0340 0836 1162 2302 4859 6588
9071 9604 9693
6th Prize Rs.50/-
0234 2049 3134 4466 5843 6935 8517
0400 2072 3221 4500 6047 7030 8950
0797 2083 3360 4562 6048 7119 9038
0804 2195 3374 4797 6165 7384 9174
1056 2577 3498 4842 6179 7621 9267
1144 2600 3533 4884 6218 7776 9464
1191 2610 3565 4890 6329 7887 9634
1224 2633 3770 4910 6387 7923 9864
1369 2665 3821 4932 6688 7925 9943
1460 2668 3984 5081 6705 8038 9992
1466 2717 4213 5092 6726 8087
1672 2796 4230 5178 6728 8108
1675 2827 4248 5249 6732 8128
1805 2913 4445 5720 6827 8160
1955 3028 4457 5787 6891 8323

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 479139
2nd Prize Rs.7000/- 06220
3rd Prize Rs.3500/-
01831 18718 26111 33367 41229
42596 51868 65046 75777 77533
4th Prize Rs.200/-
1070 3030 3220 3612 3834 4925 5549
6112 6193 8383
5th Prize Rs.100/-
2268 2447 3908 4353 6882 7537 7558
8192 8671 9691
6th Prize Rs.50/-
0019 1817 3519 5399 6688 7613 9295
0507 2026 3886 5580 6756 7993 9338
0528 2212 3930 5667 6895 7996 9377
0569 2331 3992 5698 7019 8238 9451
0772 2381 3993 5780 7039 8318 9674
0917 2551 4024 5940 7080 8546 9752
0979 2649 4362 6125 7180 8572 9802
1228 2857 4399 6214 7199 8641 9934
1297 2936 4765 6267 7217 8655 9957
1667 3098 4817 6389 7220 8728 9974
1687 3116 4848 6470 7265 8813
1738 3228 4955 6575 7303 8898
1770 3252 5032 6603 7335 8941
1801 3283 5118 6619 7356 8982
1808 3407 5178 6671 7516 9260

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 685328
2nd Prize Rs.7000/- 93308
3rd Prize Rs.3500/-
15027 15126 21376 28475 58725
71807 73878 83273 83930 91583
4th Prize Rs.200/-
0411 1247 1284 2432 2956 5925 7239
8233 9418 9633
5th Prize Rs.100/-
2038 2057 3037 4378 5258 6349 7494
8179 8278 9928
6th Prize Rs.50/-
0029 1885 3188 4297 5641 7178 9003
0078 1972 3291 4597 5700 7259 9008
0088 2022 3394 4611 5855 7286 9061
0097 2075 3571 4665 5857 7298 9297
0287 2299 3598 4793 6008 7377 9302
0378 2335 3599 4810 6035 7474 9448
0392 2408 3670 4879 6048 7514 9475
0461 2493 3790 5051 6209 7710 9656
0581 2673 3847 5136 6373 7744 9688
0603 2677 3931 5183 6620 7778 9693
0614 2751 3997 5204 6705 7999
0637 2871 4246 5229 6711 8374
0736 2879 4250 5305 6852 8511
1064 2925 4268 5374 6991 8694
1857 3083 4274 5408 7168 8996

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 327516
2nd Prize Rs.7000/- 46569
3rd Prize Rs.3500/-
04075 07840 19970 21158 42950
63250 76868 82589 91427 99968
4th Prize Rs.200/-
0395 1003 1338 1882 1915 3997 5539
7620 8014 8277
5th Prize Rs.100/-
1103 2215 2423 2636 3847 3859 4544
5884 6899 9186
6th Prize Rs.50/-
0186 1651 2695 3885 5151 6528 8399
0213 1714 2733 4265 5160 6583 9202
0299 1805 2791 4292 5208 6683 9393
0369 2056 2974 4420 5229 7010 9444
0394 2071 3011 4462 5376 7039 9506
0591 2190 3077 4512 5504 7102 9654
0683 2212 3179 4650 5530 7169 9671
0688 2235 3190 4694 5532 7246 9692
0740 2276 3334 4703 5671 7578 9794
0845 2365 3449 4798 5807 7740 9848
0985 2385 3566 4814 5838 7838
1231 2419 3607 4892 6067 8045
1284 2477 3694 4917 6363 8177
1430 2609 3762 4954 6404 8293
1592 2677 3769 5141 6417 8314

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 574637
2nd Prize Rs.7000/- 66823
3rd Prize Rs.3500/-
05570 38477 58943 61680 66645
76568 87472 88011 88965 92595
4th Prize Rs.200/-
0221 1822 2276 3684 4484 5122 6196
7283 8113 9705
5th Prize Rs.100/-
1104 5113 5128 5869 7401 7965 8084
9330 9449 9574
6th Prize Rs.50/-
0050 1467 3036 4395 6058 7779 9275
0162 1603 3139 4717 6240 7859 9283
0304 1844 3202 5233 6257 8013 9341
0322 1963 3275 5270 6275 8085 9373
0546 2211 3345 5320 6523 8361 9389
0578 2214 3361 5351 6663 8459 9484
0597 2292 3645 5433 6837 8681 9680
0626 2355 3695 5687 7061 8769 9789
0709 2446 3706 5712 7260 8792 9861
0763 2556 3776 5892 7286 8849 9960
0966 2727 3976 5926 7345 8922
1080 2767 4011 5958 7601 8967
1164 2828 4110 5968 7630 9009
1312 2957 4130 5998 7640 9107
1319 3004 4190 6053 7680 9171

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 724774
2nd Prize Rs.7000/- 66198
3rd Prize Rs.3500/-
01061 30322 32009 44201 45733
64844 65334 79334 80741 83146
4th Prize Rs.200/-
0752 3279 4826 5163 5537 5792 6108
6951 9619 9706
5th Prize Rs.100/-
0329 1487 2021 2067 3757 4981 7583
8111 9806 9840
6th Prize Rs.50/-
0134 1368 2525 4080 5569 7189 8793
0169 1387 2592 4094 5703 7301 8929
0198 1398 2851 4097 5932 7403 8930
0201 1430 2857 4161 6349 7521 8955
0213 1441 2908 4235 6358 7543 9473
0359 1467 2928 4279 6437 7550 9501
0418 1661 3126 4525 6469 7754 9503
0484 1670 3199 4712 6602 7817 9522
0568 1700 3297 4765 6731 8076 9625
0623 1900 3316 4806 6739 8081 9726
0652 2129 3346 4906 6812 8474
0672 2175 3447 4952 6862 8566
0832 2406 3587 4968 6947 8665
0900 2408 3736 5376 7076 8695
1181 2455 3942 5496 7118 8778

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 982140
2nd Prize Rs.7000/- 54940
3rd Prize Rs.3500/-
00846 19145 24229 41075 42415
44045 71232 79371 82121 97220
4th Prize Rs.200/-
0799 0934 1365 2045 4063 6926 7383
9002 9317 9395
5th Prize Rs.100/-
1202 1385 1607 1847 1922 3692 4736
6580 8065 9908
6th Prize Rs.50/-
0343 1317 2792 4113 5859 7728 9210
0436 1356 2890 4124 5867 7851 9276
0472 1436 2917 4243 5902 7999 9378
0509 1448 2925 4401 6084 8106 9469
0579 1471 3081 4581 6185 8119 9739
0612 1482 3102 4726 6404 8482 9770
0709 1542 3206 4803 6744 8552 9833
0746 1797 3226 4904 6749 8664 9869
0824 2310 3317 5037 6871 8711 9876
0862 2424 3421 5187 7017 8716 9948
0911 2498 3694 5366 7087 8836
0918 2511 3732 5375 7146 8885
0947 2579 3742 5494 7318 8947
1189 2685 3769 5538 7468 9028
1311 2772 4006 5618 7721 9108

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 831933
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
18832 29136 31316 42436 53461
64624 75243 86121 86870 97717
4th Prize Rs.200/-
2316 3149 4797 4876 5742 6063 6104
6943 7723 8781
5th Prize Rs.100/-
1073 1169 1897 2218 2864 5376 6812
8021 8530 9783
6th Prize Rs.50/-
0082 1100 2520 4024 5873 7437 9235
0188 1101 2761 4041 5963 7492 9267
0318 1141 2943 4074 6060 7513 9277
0374 1431 3070 4103 6264 7550 9430
0403 1554 3188 4154 6334 7593 9748
0531 1625 3370 4473 6521 7763 9845
0609 1746 3403 4701 6646 7941 9852
0611 1776 3413 4708 6677 7962 9857
0668 1781 3481 5085 6718 8177 9884
0672 1838 3598 5394 6997 8221 9957
0716 1867 3729 5412 7043 8317
0727 2140 3747 5575 7111 8635
0728 2298 3759 5612 7241 8663
0884 2496 3811 5642 7373 9108
1044 2511 3940 5662 7415 9172

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 417912
2nd Prize Rs.7000/- 52964
3rd Prize Rs.3500/-
17431 28463 39765 41756 52637
62622 74543 85526 85673 96924
4th Prize Rs.200/-
0551 1417 1568 4634 4894 5640 5795
6735 8703 9425
5th Prize Rs.100/-
0478 1225 1248 2254 3281 3523 4379
7972 8934 9132
6th Prize Rs.50/-
0033 2332 3374 5842 6605 7587 8958
0150 2485 3437 5850 6607 7768 9207
0193 2752 3575 5931 6609 7821 9270
0674 2767 3687 5948 6754 7967 9301
0758 2768 3806 6142 6755 7994 9323
0762 2875 3972 6223 6765 8112 9489
0943 2932 4138 6237 6855 8350 9603
1013 3021 4871 6277 6991 8357 9648
1151 3033 4896 6297 7121 8632 9943
1459 3038 4960 6315 7126 8681 9955
1909 3216 5094 6324 7299 8725
2081 3260 5374 6349 7444 8795
2120 3309 5639 6439 7463 8841
2131 3341 5704 6445 7487 8865
2308 3365 5723 6464 7575 8872

# నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

≫ వాటిని కుడా ఈ రి క్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలన్నారు.నిర్దేశించిన ప్రమాణాలతో అభ్యర్థులు కచ్చితంగా క్వాలిఫై కావాలన్నారు.నూటికి నూరు వాతం మెరిట్ ఉండాలన్నారు.అదే విధంగా ఇప్పటికే కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 1 మార్కు చొప్పున గరిష్ఠంగా 10 మార్కులు వెయిటేజీ ఇవ్వాలని అధికారులు చేసిన ప్రతిపాదనను సిఎం జగన్ అంగీకరించారు.ఇంటర్వ్యూ(మౌఖిక పరీక్ష) సందర్భంలో ఈ వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి,కళాశాల విద్యాశాఖా మ ంత్రి కమీషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎపీపీఎస్‌సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వారాహి యాత్ర 10 నుంచి

≫ మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలన్నారు. నాయకులు,వీర మహిళలు, జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాని సూచించారు. యాత్రలో భాగంగా విశాఖలో జనవాణి కార్యక్రమం ఉంటుందన్నారు.విశాఖలో భూకబ్జాలు, పర్యావరణం ధ్వంసమైన ప్రాంతాలను క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పవన్ కల్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారని వివరించారు.ఈ నెల19వ వరకు వారాహి యాత్ర కొనసాగుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఇసుక తవ్వకాలు ఆపండి

≫ ధర్మాసనం చేపట్టింది.రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్జీటీ. గత ఉత్తర్వులు అరణియాన్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్జీటీ వ్యాఖ్యా నించింది. ట్రైబునల్ తీర్పునకు ఏపీ ప్రభుత్వ వక్రభాష్యం చెప్పిందని మండిపడింది. రాష్ట్ర పర్యావరణం అంచనా (సీయా) ఆదేశాల తరువాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఎపి ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ కుడా నివేదిక ఇవ్వాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను ఎన్జీటీ అమలు చేయాలని ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇవ్వడమే నా లక్ష్యం

≫ ఎవరికో పుట్టిన బిడ్డని కూడా తనకు పుట్టిన బిడ్డగా చెప్పుకున్నట్లు చెబుతుంటాడని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రానికి సిఎం జగన్ ఎంత విధ్వంసం చేస్తున్నాడు.. ఈ ప్రాంతానికి ఎవరుఎంత న్యాయం చేశారో తెలియజేయడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు వెల్లడించారు. దేశంలోనే అనంతపురం పేద జిల్లా, తాము సాగు నీళ్లు ఇచ్చిన తర్వాత జిల్లా బాగుపడింది. అనంతపురంకు నీళ్లు పట్టిసీమ పుణ్యమే, వర్షాధార పంటలు బాగాదెబ్బతిన్నాయి అని ఆయన వెల్లడించారు. రాయలసీమకు గుండెకాయలాంటిది బెనకచెర్ల, గోదావరి నీరు కృష్ణా మీదుగా బనకచర్ల ద్వారా రాయలసీమకు నీరు అందించవచ్చు అన్నారు. గోదావరి నీళ్ల రాయలసీమకు ఇవ్వడం నా జీవిత ఆశయం. టిడిపి హయాంలో అనంతపురం జిల్లా రైతాంగానికి ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చామని ఆయన వివరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికో పెట్టిన బిడ్డను నా బిడ్డ అని చెప్పుకుంటాడు.. దానిపైనే ఆర్గుమెంట్ పెడతాడు అని చంద్రబాబు వివరించారు. కియా కార్ల పరిశ్రమ విషయంలో ఎంతో మంది పోటీపడి ఏ ఇబ్బంది రాదని హామీ ఇచ్చా.. ఆరు నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియా ప్రాజెక్టు తీసుకుని వచ్చాను అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారధి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జెసి ప్రభాకర్‌రెడ్డి, జితేంద్రగౌడ్, కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, కృష్ణకుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ తదితరులుపాల్గొన్నారు. కాగా అనంతపురం జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గురువారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పేరూరు రిజర్వాయర్ పనులను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిశీలించారు. అనంతరం ఆత్మకూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అలాగే పెనుకొండ ప్రాంతంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించడంతోపాటు కియా కార్ల ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీ తీసుకుని కియా కార్ల ఫ్యాక్టరీ అనంతపురం జిల్లాకు రావడానికి టిడిపి ప్రభుత్వం చేసిన కృషిని చంద్రబాబు వివరించారు.

## వారం - వర్జ్యం

**4-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
తదియ సా.05-12; శతభిషం ఉ.11-58
వర్జ్యం సా.05-56 ల 07-25
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. చెడు స్నేహం మంచిదికాదని తెలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సమస్యలను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మన్యం బంద్ విజయవంతం




**పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, మహిళలను నగ్న ప్రదర్శనకు నిరసనగా రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుంచి వర్షం పడుతున్నా బంద్ విజయవంతానికి నిర్వాహకులు వర్షంతోనే తడుస్తూ ర్యాలీగా తిరిగారు. పాడేరు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. పట్టణంలో హోటళ్లు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, వైన్ షాపులు ఇతరదుకాణాలు మూసివేసి బంద్‌కు వ్యాపారులు సహకరించారు. మన్యం బంద్‌లో భాగంగా పాతబస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించిన ర్యాలీ ముగింపులో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసి కార్పొరేట్ కోసమే మతోన్మాద శక్తులు మణిపూర్‌లో మారణహోమం సృష్టించారని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతోనే మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడులు జరిగాయని, అర్హత లేని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియకు కుక్కి నాగ తెగలు అడ్డుగా ఉన్నారని మైతిలను రెచ్చగొట్టే ఆదివాసీలపై

## మణిపూర్ ఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలి

## బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించి మరో మణిపూర్‌గా మార్చవద్దు

దాడులు నిర్వహించారని ఆయన అన్నారు. భరత మాతను పూజించే మతోన్మాదులు భారత దేశ మహిళలకు కనీస విలువ ఇవ్వకుండా మణిపూర్ ఆదివాసీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడ్డారనీ, ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగిం పులకు గురిచేసి భారత దేశ పరువును ప్రపంచంలో మంటగలిపిన మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌సాక్షిగా దేశానికి క్షమాపణ చెప్పాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో అవిశ్వాస తీర్మా నంకు మద్దతు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి సపోర్ట్ చేయడం ఆదివాసి వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడమేనని అప్పలనర్స ఆరోపించారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని, 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, 10 వేల ఇళ్లు ధ్వంసం చేశారని 60వేల మంది ఆదివాసీలు పునరావాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, 1200 చర్చిలు ఇళ్లను తగలబెట్టి వందల కోట్లు ఆస్తులు నష్టం కలగజేశారని అన్నారు. వారికి రక్షణ కల్పించాలని శాంతి భద్రత నెలకొల్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్‌చేశారు. ఆదివాసీ మహిళ రాష్ట్రపతి, గవ ర్నర్‌ను నియమించి దాడులు నిర్వహించే కుట్రను మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు.

ఆదివాసీలకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో సవరించి ఆమోదించిన అటవీ సవరణ చట్టం రద్దు చేయడానికి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్రాన్ని మరో మణిపూర్‌గా మార్చడానికి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి అర్హత లేని బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని అప్పల నర్స డిమాండ్ చేశారు.

గిరిజన జిల్లా ఏర్పాటు చేసి గిరిజన నేతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా ఆదివాసీలకు మోసం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలతో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



తిరుపతిలోని బాలమందిర్‌లో అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం ప్రారంభించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి

## బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ మార్గనిర్దేశకులు కావాలి

**తిరుమల, ఆగస్టు 3 పభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని, ఎలాంటి ఆదరణ లేకుండా ఉన్న పిల్లలను ప్రయోజకులు చేసేందుకు తిరుపతిలో నిర్వహిస్తున్న బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ ప్రయోజకులు కావాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వతరగతి నుండి డిగ్రీ వరకు 500మంది విద్యార్థులు బాలమందిరంలో వసతి పొందుతున్నారని చెప్పారు. వీరికి చదువుతోబాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టిటిడి కల్పిస్తోందన్నారు. బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజనీరింగ్, ఎంబిఎ,ఎంసిఎ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని ఛైర్మన్ వివరించారు. తిరుపతిలోని బాలమందిర్‌లో 10.75కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులు చేయడానికి 1943లో ఎస్వీ అనాధ శరణాలయాన్ని టిటిడి ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి ఎస్వీ అనాధ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాల మందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. బాల మందిరం నిర్వహణకు టిటిడి ప్రత్యేకంగా ట్రస్ట్‌నుప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, విజిఒ మనోహర్, బాలమందిర్ ఎఇఒఅమ్ములు పాల్గొన్నారు.



## శ్రీమఠంలో ఘనంగా అధిక శ్రావణమాస ఉత్సవాలు

### ఆహ్వాన పత్రికను విడుదల చేసిన పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అధిక శ్రావణమాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునుండే సుప్రభాతసేవ, ని ర్మల విసర్జన సేవ, రాయ పాద పూజ, అష్టోదకం, కనాకాభిషేకం, పంచామృతాభిషేకం, మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో వందలాది భక్తులమధ్య అష్టోత్తర పారాయణం చేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి మహా అభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం పీఠాధిపతి ఈ నెల 29వ తారీఖు నుండి ప్రార ంభం కానున్న రాఘవేంద్రస్వామి 352వ ఆరాధ నోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి అలంకారం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష

## ఆకట్టుకున్న అలంకరణ

## కిటకిట లాడిన ఆలయం

నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.



గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

## వయసు మీరడంతో మతి భ్రమించిన బాబు

### రాయలసీమ ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ మానసపుత్రికలే: అవినాష్

**పులివెందుల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనుభవం.. పెద్దరికం నేర్పుతుంది కానీ, చంద్రబాబుకు మతి భ్రమించేలా చేస్తోందని, ఏదైనా చేసిన పనులు సరిగా లేకపోతే విమర్శలుచేస్తే స్వాగతిస్తామని కానీ మాట్లాడిన ప్రతి మాట పచ్చి అబద్ధం మాట్లాడితే పులివెందుల ప్రజలు సహించరని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కోసం వచ్చి పులి వెందులలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్ధం అన్నారు. సాగునీటి ప్రాజెక్టు లన్నీ తానేప్రారంభించినట్లు చెప్పుకోవడం దారుణం అన్నారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అని, వ్యవసాయమే దండగ అని చెప్పిన మనిషి నేడు తాను చేసినట్లు చెప్పుకోవడం కుటిల నీతి తెలుస్తోందన్నారు. 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి తద్వారా రాయల సీమలో కలిపి ఆరు జిల్లాలకు సాగునీరు అందించిన ఘనత దివంగత నేత వైఎస్‌ఆర్‌దే అన్నారు 2019కి ముందు గండి కోటలో 3టీఎంసీలు నిల్వ చాలు అని అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు జీవో జారీచేశా రని, 2019లో అధికారం లోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గండికోట ప్రాజెక్టుకు సంబం ధించి రూ.950కోట్లు భూ పరిహారాన్ని చెల్లించి 27టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా చేశార న్నారు. కానీ నేడు తానే గండికోటకు నీళ్లు ఇచ్చాను అని చెప్పుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. చిత్రావతి రిజర్వాయరునందు చంద్ర బాబు 14ఏళ్ల ముఖ్య మంత్రిగా ఉన్న హయాం లో 3టీఎంసీల నీరు కూడా నిల్వ చేయలేద న్నారు. వైఎ స్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన వెంటనే చిత్రావతి బ్యాలెన్సి ంగ్ రిజర్వా యరు సమీపంలో ఉన్న నాలుగు ముంపు గ్రామా లకు రూ.270కోట్లు పరిహారం చెల్లించి వారిని అక్కడ నుండి ఖాళీ చేయించి పది టీఎంసీలు నీరు నిల్వ చేశారన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి మాట్లాడే ప్రతి మాట ఒక అబద్ధ బూటకమని, తాను ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో 2016నుండి 2019వరకు రెండున్నర సంవత్సరాలకు సంబంధించి రూ.1000 కోట్లు డ్రిప్ కంపెనీలకు నిధులు మంజూరు చేయకపోవడం వలన స్కీం నిర్వీర్యం అయింద న్నారు. పంటల బీమా విషయా నికి వస్తే చంద్ర బాబు హయాంలో కంటే రెట్టింపు సొమ్మును ఈ నాలుగేళ్లలోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. కడపఎయిర్ పోర్టుకు సంబం ధించి రూ.5కోట్లు ఖర్చుచేసి రన్‌వే నిర్మించి అలాగే డిల్లీలో ఫారెస్టు అధికారు లతో చర్చించి వారిని ఒప్పించి నైట్ ల్యాండింగ్ పనులను పూర్తి చేసి పెద్ద పెద్ద విమానాలు వచ్చేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే కానీ నేడు తన వల్లే విమానాలు కడప జిల్లాకు వచ్చాయని తెలపడం హాస్యాస్పదం అన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No. 09 /MAU61-USI0HB(OTH)/81/2023-HB/ Dated: 02.08.2023
Name of Work: "Providing covered path way from existing High Court Building to the Annexe Building at High Court of Andhra Pradesh, Nelapadu"-Estimate Amount: Rs.15.00 Lakhs. The bid can be downloaded on AP e-procurement portal from 04.08.2023 to 07.08.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 07.08.2023 up to 15.00 Hrs, Technical bid opening 07.08.2023 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

AMBIT Finvest Pragati ke partner AMBIT FINVEST PRIVATE LIMITED
కార్పొరేట్ కార్యాలయం : కనాకియా వాల్‌స్ట్రీట్, 5వ అంతస్తు, A506-510, అంధేరి-కుర్లారోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093.
డిమాండ్ నోటీస్
ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") క్రింద ఏర్పాట్లు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్").

| రుణగ్రహీత(లు) యొక్క పేరు | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం |
| --- | --- |
| 1. సురేష్ అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ 2. పెంటెల సురేష్ 3. ముసులూరి అనూష లోన్ నం॥లు VJY000000016386 | 28.07.2023 రూ.19,48,926.13/- (రూపాయలు పంతొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల, తొమ్మిది వందల ఇరవై ఆరు మరియు పదమూడు పైసలు మాత్రమే) 29.07.2023 : నాటికి |

స్థిరాస్తి/తనఖా పెట్టబడిన ఆస్తుల వివరణ
ఆంధ్రప్రదేశ్-521182, కృష్ణాజిల్లా, గంపలగూడెం మండలం, గ్రామ పంచాయత్, అంజనేయస్వామి వెనుక వైపు, కోనయపాలెం, పాత బెల్లంకొండ శివారు, R.S. నం. 14/1, ఇం.నం-5-18. సెక్యూర్డ్ ఆస్తుల సరిహద్దులు : తూర్పు : 15 అడుగుల వెడల్పురోడ్, పడమర : బెల్లంకొండ రాముకు చెందిన ఆస్తి, ఉత్తరం : పెంటెల రామయ్యకు చెందిన ఆస్తి, దక్షిణం : పెంటెల అంజయ్యకు చెందిన ఆస్తి.

ప్రశాంత్ ఓహాల్, అధీకృత అధికారి
యాంబిట్ ఫిన్‌వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్
తేది: 04.08.2023, ప్రదేశం : కృష్ణా



చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న కాలవ కుటుంబ సభ్యులు

## కాలువ ఇంటికి చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఇంటిని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొడుకు, కోడలిని, కూతురు, అల్లుడిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దంపతులు శాలువాతో సత్కరించిచిరు జ్ఞాపికను అందజేశారు.

# అనుబంధ ఆలయాల నిర్వహణ కష్టం

### ఆస్తులను కాపాడుకోవాల్సిన సంయుక్త బాధ్యత ఇఒ, ధర్మకర్తల మండళ్లపై ఉంది

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ధర్మకర్తల మండళ్లకు శిక్షణ: సితా డైరెక్టర్ డి.రామచంద్రరావు



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని చిన్న దేవాలయాల నిర్వహణ రోజు రోజుకు కష్టంగా మారుతుందని రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ డైరెక్టర్ డి.రామచంద్రరావు అభిప్రాయపడ్డారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని దేవాలయాల ధర్మకర్తల మండళ్ల చైర్మెన్లు సభ్యులు ఒక్క రోజు సమావేశం గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వటానికి వచ్చిన డి.రామచంద్రరావుతో ప్రభాతవార్త కలసి నపుడు ఆయన శిక్షణ ఆవశ్యకతను, అవసరాన్ని వివరించారు. నేడు రాష్ట్రంలోని చిన్న ఆలయాల ఆదాయాల పరిస్థితి అందోళనకరంగా మారిందన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలోని పది పెద్ద దేవాలయాల ఆదాయాలతో చిన్న ఆలయాలను కాపాడుకోవాల్సి వస్తుందన్నారు. చిన్న ఆలయాల నిర్వహణకు వస్తున్న ఆదాయాలకు పొంతన కుదరటం లేదన్నారు. దేవాలయాలను నిర్వహించుటకు ఆలయానికి సంబంధించిన భూములను కాపాడుకొని ఆలయ ఆదాయాలను పరిరక్షించుకొనుటకు ప్రభుత్వం ఒక్క రోజు శిక్షణను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్క రాయలసీమలోని ఆలయాలకు సంబంధించి మినహా అన్ని జిల్లాలోని పాలకమండళ్ళకు శిక్షణ పూర్తి చేసామన్నారు.

**ఇఒలు పాలకమండళ్ళ మధ్య సమన్వయం ఎంతో అవసరం:**

రాష్ట్రంలోని చిన్న దేవాలయాల మనుగడకు అక్కడ పని చేసే ఇఒలు ధర్మకర్తల, పాలకమండళ్లు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించిన ప్రభుత్వం ఆలయాల స్వయం ఆర్థిక ప్రతిపత్తి కోసం పాలక మండళ్ళకు శిక్షణ ఇచ్చి అధికారులతో సమన్వయంగా పనిచేయించేందుకు శిక్షణకు ఆదేశించిందని రామచంద్రారావు వివరించారు. అనుబంధ ఆలయాలకు ఆదాయాలు రావటం లేదని దాంతో అక్కడ పని చేసే సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితి ఉందన్నారు. ఒకప్పుడు దేవాలయాల నిర్వహణకు కొందరు దాతలు తమ ఆస్తుల్ని ధారాదత్తం చేసారన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఆలయాల ధర్మకర్తల మండళ్లపై ఉందని ధర్మకర్తల మండళ్ల ఆయా ప్రాంతాల్లోని ఇఒలు సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు. ముఖ్యంగా దేవాలయ ఆస్తులు పరాధీనం కాకుండా కాపాడాలని దానిపై వచ్చే ఆదాయాలను అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు. సమన్వయంతోపని చేయటానికి రాష్ట్ర దేవాదాయ పాలన సంస్థ తమ వంతు కృషి చేస్తుందన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సినీప్రముఖులు

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం సినీప్రముఖులు దర్శించుకున్నారు. సినీ సంగీత దర్శకుడు కోటి, దర్శకుడు బి.గోపాల్ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు

### తనది కాని భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమిలో పాగా వేయాలని చూసిన మహిళ

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా కె.కోటపాడు లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి అనే మహిళ భర్తతో కలిసి నివసిస్తూ భర్త లేడని తప్పుడు పత్రాలు సృష్టించి గత కొన్నేళ్లుగా ఒంటరి మహిళా పెన్షన్ అందుకుంటుంది. ఈ ఘటన కొద్ది నెలల ముందే వెలుగులోకి వచ్చింది. ఆమె అంగన్వాడి కేంద్రంలో తన కుమారుని పేరు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రస్తుత మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామంలో సమగ్ర విచారణ జరిపి ఆమె ఒంటరి మహిళ కాదని ధృవీకరిస్తూ రిపోర్టు ఇచ్చారు. అంతేకాకుండా తనది కాని పంట భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఫిర్యాదులు చేసి వాటిలో సాగుచేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతోంది. ఈ రోజు అదే గ్రామానికి చెందిన విఆర్‌పి శ్రీను తన పంట భూమిలో వేసిన టేకు మొక్కలు అన్ని నరికి వారిపై తప్పుడు కేసులు వేయడం ప్రారంభించింది. ఇలా తనకు కావలసిన వాటి కోసం తమ్ముడి వరుస అయ్యే వారిపై రేప్ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. సదరు మహిళపై ఈ అరాచకాలకు వ్యతిరేకంగా ఏ కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఫిర్యాదు చేసిన ఆమెపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆమెపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె వెనుక ఎవరు వున్నారు. అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దొరబాబు గ్రామంలో ప్రజలతో, బాధితులతో చర్చించి మన పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకొని వెళ్లారు. సదరు మహిళ తన స్వలాభం కోసం మన మినిస్టర్ పేరు కూడా వాడుకోవడం గమనార్హం. ఈ విషయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

వార్త

కాలాన్ని అందంగా వృధా చేసే పద్ధతినే లేఖలు రాయడం అంటారు.

-జాన్‌యార్లే

# 'దోమ'ను గెలవలేమా?


ఎవరిగోల వారి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే మరొక పక్క వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో రాజకీయ పార్టీలనేతలు మునిగి తేలుతున్నారు. దేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. డెంగ్యూ,చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా లక్షలాది మందిఆస్పత్రుల పాలవుతున్నారు. దేశంలో ప్రజారోగ్యం పరిస్థితి ఇంత తీవ్రంగాఉంటే దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో దీని గూర్చి కనీసం ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరం. ప్రజల పరిస్థితిని పట్టించుకునేతీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు. ఈ వ్యాధులే కాదు కేన్సర్, ఎయిడ్స్‌వంటి ప్రాణాంతక వ్యాధులు కూడాప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడుఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులుప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్తకొత్తమందులు కనుగొంటూ సరికొత్తచికిత్స విధానాన్ని చేపడుతున్నట్లు చెప్పుకుంటున్నా మానవుని మేధాశక్తిని సవాల్ చేసి ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది ప్రకృతి పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితేఅతివృష్టి లేకుంటే అనావృష్టిగా ఉంది. ఇటీవల తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలు కుంభవృష్టి కారణంగా వరదలతో అతలాకుతలం అయ్యాయి. గోదావరి తెలుగురాష్ట్రాల్లో సృష్టించిన బీభత్సం అంతాఇంతాకాదు. ఇంకా ఆయాగ్రామాల ప్రజలు వరద ముంపు నుంచి బయటపడలేకపోతున్నారు. ఇప్పుడు వరదలు తగ్గుముఖం పట్టినా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారంలో ఉన్న నేతలు ఎంతగా చెప్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకునేవారే లేరు. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతిఅలావుంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభానికి తెలంగాణ రాష్ట్రంలో కలుషితనీరు, దోమల వ్యాప్తి కారణంగా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికిపైగా వాంతులు, విరోచనాలతో (గ్యాస్ట్రోఎంటర్‌ట్రైటెస్ట్) ఆస్పత్రుల పాలైనట్లు ప్రభుత్వ రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరోవైపు చాపకింద నీరులా టైఫాయిడ్ విస్తరిస్తున్నది. ఇక డెంగ్యూ కేసులు గతంలో కంటే రెట్టింపుగా నమోదు అవుతున్నాయి. కొత్త నీరు వచ్చి పాతనీరు వెళ్లే క్రమంలో జలాలు కలుషితం కావడం దీనికితోడు వరదకారణంగా తాగునీటిపైప్‌లైన్‌లో లీకేజీలు ఏర్పడి కాలుష్యానికి అవకాశాలు పెరుగుతున్నాయి.నీటి అపరిశుభ్రతకూడా తోడవుతున్నది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా వ్యాధులు పెరిగిపోతున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా కొన్నివ్యాధుల పరంపర కొనసాగుతూనేఉంది.పొరుగునున్న బంగ్లాదేశ్,నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ తదితర దేశాల్లో డెంగ్యూ కేసులు కలవరపెడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య తగ్గిన ప్రయాణ సమయం పెరిగిన వాణిజ్యసంబంధాలతోపాటు వ్యాధులను వ్యాప్తి చేసే వైరస్‌లు అత్యంత వేగంగా దేశ సరిహద్దులు దాటుతున్నాయి.అందులోభాగంగానేడెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లోఫీవర్ వంటి వాహకజనిత వ్యాధులు ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్నాయి. 1970కి ముందు కేవలం తొమ్మిది దేశాలకే పరిమి తమైన డెంగ్యూ చివరకు వందదేశాలకుపైగా విస్తరించింది. ఆసియా,ఆఫ్రికా, లాటిన్ అమెరికా తదితర దేశాల్లో దీని ప్రభావం మరీ ఎక్కువగా ఉంది. భారత్‌కు సంబంధించి 1960కి ముందు డెంగ్యూ బయటపడినా గత రెండు దశాబ్దాలుగా విజృంభించిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా సంక్రమిస్తున్న వ్యాధుల్లో డెంగ్యూ ఒకటిగా చెప్పొచ్చు.అంతేకాదు ప్రపంచాన్ని వణికిస్తున్న మొదటి పది వ్యాధుల్లో డెంగ్యూ కూడా చేరిపోయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలోనే హెచ్చరించింది.అత్యంత వేగంగా వ్యాప్తిచెందే ఇన్‌ఫ్లుయంజా, ఎబోలా, జికా,సార్స్‌లను నియంత్రించడం అత్యంత కష్టమైనపని. మహ మ్మారిగా వ్యవహరించే స్పానిష్‌ఫ్లూ 1918లో ప్రపంచవ్యాప్తంగా ఐదుకోట్ల మందిని పొట్టన పెట్టుకున్నది. మొన్న కరోనా కూడా ఎంతటి బీభత్సాన్ని సృష్టించిందో అందరికి తెలిసిందే. డెంగ్యూజ్వరాలకు ఇప్పటికి ఖచ్చితమైన చికిత్స లేకపోవడం ఒక సమస్యగా చెప్పొచ్చు. అయితే డెంగ్యూ విస్తరణను కొంతవరకు శ్రీలంక అడ్డుకోగలిగింది.పోలియో,మశూచి వంటి మహమ్మారులను తరిమికొట్టగల మనదేశంలో డెంగ్యూను నిలువరించడం అసాధ్యమేమీకాకపోవచ్చు.పాలకపెద్దల్లో చిత్తశుద్ధి, ప్రజా చైతన్యం,అవగాహన, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో వీటిని నిరోధించవచ్చనేది నిపుణులఅభిప్రాయం. ఈవ్యాధికి ప్రధాన కారణాలు. పారిశుద్ధ్యం నిర్వహణ, దోమల ఉత్పత్తి స్థావరాలను గుర్తించి నిర్మూలించడం ద్వారా దీనిని విస్తరణకు అడ్డుకట్టవేయవచ్చు.అంతేకాదు ఈ దోమలపైయుద్ధం ప్రకటించి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిప్రజల్లో విస్తృతంగాతీసుకువెళ్లాలి.మంచి నీరు కలుషితంకాకుండా పంచాయతీరాజ్, పురపాలకసంస్థలు పటిష్టమైన చర్యలుచేపట్టాలి.ప్రజారోగ్యసంరక్షణబాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.




సిసిరో

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

**మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు.**

**ఎస్. రామ కిష్టయ్య**

భారీ వరద నీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఇటీవల ఇంజినీర్ ఇన్‌చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి చేసిన సూచనలు ఆచరణకు దూరంగా ఉన్నాయి. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో చేసిన 36 ప్రతిపాదనలకు ఆమోదం లభించి, నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40 కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టు నిర్మితమైంది. ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమయింది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోని పొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5 టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నాశిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేల ఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది.1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనా వేశారు. తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల



పాతవి, కొత్తవి కలిపి 18 గేట్ల 3.28 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959 నాటికి పునర్నిర్మాణం చేశారు.మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర,కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుక మేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు700 అడుగులు కాగా, గతంలో గరిష్టంగా 2.90 లక్షల క్యూసెక్కుల వరద రాగా, గత యేడు కురిసిన భారీ వర్షాలకు ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కుల పైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్ల పైనుండి పడిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండిపడటంతో భారీగా వరద నీరుబయటకు వెళ్లిపోయి ఊపిరి పీల్చుకునేలా చేసింది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తం గేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకుపైగా వరద నీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి తొమ్మిది జర్మనీ గేట్లకు నష్టం కలిగింది. ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి. దాదాపు రూ.ఏడు కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. ఇక ఈ యేడు కూడా అదే పరిస్థితి పునరావృతమై, 2,3,6,8 మొత్తం నాలుగు గేట్లు తెరుచుకొక, 14గేట్ల ద్వారా కాకుండా మిగిలిన వరద నీరు ఓవర్‌ఫ్లో అయింది. ఇన్‌ఫ్లో తగ్గి ప్రమాదం నుండి గట్టెక్కడం జరిగింది. స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గేట్ల ఎత్తివేత, ఆపరేషన్ పనులు చేపట్టారు. క్రేన్‌ఫుల్ లిఫ్ట్, మాన్యువల్ లేబర్ సాయంతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని ప్రత్యేక నిపుణుల బృందం పరిశీలించింది. డ్యాంసేఫ్టీ రివ్యూ ప్యానెల్, స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ సంబంధిత 24 మంది నిపుణులు కడెం ప్రాజెక్టు సందర్శన గావించి పరిస్థితిని పరిశీలించారు. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు. ●

# ఈ సమావేశాల్లోనైనా బిసిలకు న్యాయం జరిగేనా?

**నేదునూరి కనకయ్య**

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికీ జనాభాలో 50శాతం ఉన్న బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకపోవడం వల్ల బిసిలకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బిసిలకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకిలోకి తోసి అయోమయ విషవలయంలోకి నెట్టివేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుష్టీకరణ జమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయపార్టీలు ఎన్నికలప్పుడే బిసి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్టసభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బిసిలపట్ల వివక్ష పాటించడంవల్ల ఎంబిసిలు కులవృత్తిదారులు చట్టసభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బిసి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభఅసెంబ్లీ అభ్యర్థులుగా బిసిలకు టికెట్లు నిరాకరించడంపాలక పార్టీ ప్రతిపక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ, ప్రాంతీయ,ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు, స్కాం వీరులకు, మాఫియా డాన్‌లకు, రియల్ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, కార్పొరేట్ వేత్తలకు, నేరచరితులకు టికెట్ల కేటాయింపులలో పోటీ పడడంవల్ల రాజకీయ రంగం అవినీతిమయమైంది. రాజకీయాల్లో బిసిలు అంటరాని వారుగా పరిగణించే ధోరణులు ప్రబలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి ధనప్రభావం అగ్రవర్ణకుల ప్రభావం గీటు రాయికావడం గమనార్హం. దేశ జనాభాలో 10 శాతానికి కంటే తక్కువ ఉన్న అగ్రకులాలవారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు.జనాభాలో దాదాపు 56 శాతం ఉన్న బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. కనీస వసతులు లేక దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారు. విద్య, వైద్యసౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులోలేక పేదరికం, నిరుద్యోగం నిరక్షరాస్యత అల్పపౌష్టికాహారం, అనారోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజాస్వామ్యదేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం, సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం, సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, బిసిల ప్రాతినిధ్యం, దేశంలో బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ హక్కుల భద్రత కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్య్ర భారత్‌లో రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో, లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌లో బిసిల ప్రాతినిధ్యంపై జరిగిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెలువడ్డాయి.దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించకపోవడంవల్ల బిసిల సంక్షేమం అభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. 75యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్‌లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ పంపిణీ న్యాయం, బిసిలకు జరగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరగడం శోచనీయం. బిసిలు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం రాజ్యాంగంలో చట్టసభలకు ఎస్సీ, ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశపెట్టక అణచివేశారు.దేశంలో ఉద్యోగ రంగంలో బిసిల వాటా తొమ్మిది శాతం. పారిశ్రామిక రంగంలో బిసిల వాటా ఒక శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బిసిల వాటా ఐదు శాతం దాటలేదు. ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ వైద్యవిద్య రంగాల్లో సమగ్రవికాసం కోసం కృషిచేస్తూ ఉంటే మనదేశంలో పీడిత కులాలను అణచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉండడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం, అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బిసి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్లస్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిల సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్యవైద్య రంగాలలో శాస్త్రసాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్నిరంగాల్లో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, బిసిల అభివృద్ధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు, ఆర్థికవేత్తలు పాలనావేత్తలు న్యాయనిపుణులతో అధ్యయన కమిటీ వేసి బిసిల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి. బిసిల జనాభా గణన కులాలవారీగా జనాభా గణనచేసే కులాల వారిగా పథకాలు రూపొందించాలి. బిసిలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలి. బిసిల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌ల్లో బిసిలకు సీట్లు రిజర్వు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. 75 ఏళ్లలో చట్టసభల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభాలో బిసిల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి. బిసిలకు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం, రిజర్వేషన్స్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు, కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాస్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణుల చేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగంపట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్రప్రభుత్వం జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిపించడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి బిసిల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయత్తం కావాలని ఆశిద్దాం. ●

# అంతర్జాతీయ శాంతి కోసం పాటుపడాలి!

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా గతంలో ఇది రష్యా ప్రాపకంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9, కమ్యూనిస్టు దేశంగా మారింది. రాజధాని ప్యాంగాంగ్. భాష కొరియా, ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. దక్షిణ కొరియా ఆగస్టు 15న గణతంత్ర రాజ్యం అయింది. రాజధాని సియోల్. వ్యవసాయం ప్రధాన వృత్తి. వరి వారి ముఖ్యపంట. ఈ రెండు దేశాలు ఆసియా ఖండంలోనివే. తూర్పు ఆసియాలో రెండు దేశాలు ఉన్నా ఇప్పటికీ వైరుధ్యాలు ఉన్నాయి. ఒక దేశం అంటే మరో దేశానికి పడదు. దక్షిణ కొరియా కంటే ఉత్తర కొరియా బలమైనది. అందు నిమిత్తమే దక్షిణ కొరియాను బెదిరిస్తూ ఉంటుంది. దక్షిణ కొరియాకు అగ్రరాజ్యం ఊతం. ఉత్తర కొరియాకు చైనా సహాయం. ఇప్పుడిప్పుడే చైనా మూలంగా రష్యా కూడా సహకారం అందిస్తోంది. 1950-1953 మధ్యకాలంలో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఇటీవల చైనా ప్రతినిధుల బృందం ఉత్తరకొరియాలో జరిగిన కొరియా యుద్ధం ముగింపు ఉత్సవాలలో పాల్గొంది. ఆ యుద్ధంలో విజయం ఉత్తర కొరియాను వరించింది. అది చూసుకుని ఉత్తర కొరియా మురిసిపోతోంది. తమదే బలమైన దేశమని దాని ఉద్దేశం. చైనాతో సహకారాన్ని కోరుకుంటున్నట్లు చైనా, ఉత్తర కొరియా వినూత్నమైన ఒరవడికి శ్రీకారం చుట్టాయని ఉత్తర కొరియా పేర్కొంది. ఉత్తర కొరియాకు విచ్చేసిన చైనా ప్రతినిధులకు కిమ్‌జాంగ్ ఉన్ గణమైన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మసలుకొని, రెండు దేశాలు దగ్గర కావడాన్ని మరింత మిత్రత్వంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా చైనా, కొరియా ప్రతినిధులు నిర్ణయించారు. మంచి సయోధ్య ఇరువురం పంచుకుందామని, అంతర్జాతీయంగా ఉన్న క్లిష్ట పరిస్థితులు (రష్యా, ఉక్రెయిన్ యుద్ధం) కలిసి ఎదుర్కోవాలని ప్రతినబూనాయి. ఇదంతా బాగానే ఉంది. కానీ రెండు దేశాలు ఎందులోనూ తగ్గవు. సహకారం మామూలే. అయితే విశ్వంలో సూపర్ పవర్‌గా ఉండాలని రెండు దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో ఉత్తరకొరియా, దక్షిణ కొరియాను భయభ్రాంతులకు గురి చేస్తూ క్షిపణుల ప్రయోగం, బాంబులతో ప్రయోగం చేస్తూ ఆందోళన సృష్టిస్తోంది. అయినా దక్షిణ కొరియా వెరవలేదు. అగ్రదేశం దక్షిణ కొరియాకు ప్రధాన అండ. అందు నిమిత్తమే ఉత్తర కొరియా ఏమి పాలుపోక చైనా పంచన చేరి మా మధ్యసహకారం ఒక కొత్త శిఖరాలకు చేరుతుందని ప్రకటించింది. ఉత్తర కొరియా ఎన్ని కుతంత్రాలు పన్నినా దక్షిణ కొరియాను ఏమి చేయలేదు. ఆ దేశంపై బాంబులు ప్రయోగించడం, గగన తలంపై విహరించడం, ఆ దేశానికి ఒకింత భయాన్ని సృష్టించగలదు. అంతకు మించి ఏమి చేయలేదు. అమెరికా అండ ఉన్నంతవరకు ఉత్తర కొరియా, దక్షిణ కొరియాను



నిలువరించలేదు. ఆసియాలోనే ఈ రెండు దేశాలు ఉన్నా దక్షిణ కొరియా పట్ల, ఉత్తర కొరియా సయోధ్య చూపించాల్సిందిపోయి యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. దక్షిణ కొరియా సహజంగా సౌమ్య దేశం. ఎటువంటి అపకారం ఆ దేశం నుంచి రాదు. పౌరులు కూడా భక్తిభావంతో ఉంటారు. అదే ఆ దేశానికి శ్రీరామ రక్షగా నిలుస్తోంది. ప్రజల వృత్తి ప్రధానంగా వ్యవసాయం. వరి బాగా పండుతుంది. వరి ద్వారా గణనీయ అభివృద్ధి దక్షిణ కొరియా సాధించింది. అదే ఉత్తరకొరియాకు మంట. అందుకనే దక్షిణ కొరియాతో ఎప్పుడూ యుద్ధ వాతావరణం సృష్టిస్తూ ఉంటుంది. చైనా, ఉత్తర కొరియా స్నేహం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేం. రెండు దేశాలు కలవడం వెనుక అగ్రరాజ్యాన్ని నిలువరించాలనే. అందునిమిత్తమే చైనా, రష్యాతో కూడా సయోధ్య నెరపింది. ఉత్తర కొరియా కూడా చైనా, రష్యా స్నేహాన్ని స్వాగతించింది. ఈ మూడు దేశాలు కూడబలుకున్న అమెరికాను నిలువరించలేవు. అమెరికా బలం సాటిలేనిది. ఇప్పటికీ యుద్ధంలో ఉక్రెయిన్, రష్యాతో పోరాడుతూ ఉందంటే అది అగ్రరాజ్య సహాయమే. ఈ విషయం అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. ఇక్కడ ఉత్తరకొరియా, ఒక్కటే తెలుసుకోవాలి. సమయానుకూలంగా వచ్చే స్నేహాలు ఎంతోకాలం నిలబడవు. అమెరికాతో దౌత్యం వహించి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి. రష్యా కూడా పెద్ద మనసు చేసుకుని అమెరికాలో పర్యటించి, యుద్ధం ముగియాలని, శాంతి వీచికలు పూయించడానికి మేము సిద్ధం అని చెప్పాలి. కాని రష్యా ఆ పని చేయదు. రష్యా అడిగితే అమెరికా యుద్ధం ఆపాలనే యోచనలో ఉంది. అమెరికాతో ఎలాగు పొసగదు. కాబట్టి రష్యా, చైనాతో సంబంధాలు నెరపుతోంది. చైనా ఒక్క రష్యాతోనే కాకుండా ఉత్తర కొరియాతో కూడా స్నేహబంధం పటిష్టం చేసుకుంటోంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణులు, బాంబులు దక్షిణ కొరియాపై ప్రయోగించినా అవి అన్నీ నిరూపయోగమే. ఇప్పుడు విశ్వంలో ఉద్రిక్తతలు కాదు, శాంతి కావాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎవరైతే నిలుపుదల చేస్తారో వారే విశ్వంలో హీరోలు. భారత్ ఎప్పుడూ శాంతిపక్షమే. ప్రస్తుతం చైనా, ఉత్తర కొరియా, భారత్, అమెరికా దేశాలే యుద్ధాన్ని ఆపగలవు. చైనా, ఉత్తర కొరియాల కుటీల నీతులు భారత్‌కు బాగా తెలుసు. అందుకనే ఈ దేశాల మధ్య ఉండాలంటే అమెరికానే ఉండాల్సిందే. మరి ఉత్తర కొరియా, చైనాల స్నేహం ఎంతకాలం నిలుస్తుందో చెప్ప లేం. చైనా తమ పబ్బం గడుపుకోవడానికి ఉత్తర కొరియాను మంచి చేసుకుందామనేది నగ్నసత్యం. ఏదిఏమైనా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు దేశాల మధ్య సఖ్యత చూపాలి. దేశాల మధ్య చిత్తశుద్ధి ఉండాలి. నాయకులు ప్రజా సంక్షేమము పాటించాలి. పౌరులు బాగుంటే దేశాలు బాగుంటాయి. దేశాలు పోరాటాలు చేస్తే పౌరులు విసిగించుకుంటారు. ఆయా దేశాలపట్ల గౌరవం పోతుంది. కనుక దేశాలు శాంతిబాట పట్టాలి. శాంతినే కోరుకోవాలి. యుద్ధాన్ని కాదు. కవ్వింపు చర్యలు విడనాడాలి. ఒక దేశాన్ని అణగద్రొక్కాలనే ప్రయత్నం చేయరాదు. ఇది విశ్వంలోని అన్ని దేశాలు గ్రహించాలి. అంతర్జాతీయ శాంతి పెంపొందించుకోవాలి. దాని కొరకు పాటుపడాలి. విశ్వం శాంతిగా ఉంటే ప్రజలు సుఖంగా ఉంటారు. ●

# ప్రజావాక్కు



## తస్మాత్‌జాగ్రత్త

రాజకీయ ప్రవేశానికి వయోపరిమితి, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేకపోవడంతో ఎవరుపడితే వారు, రాజకీయ ఓనామాలు తెలియని వారు పార్టీలు పెంటుకుంటూ ప్రజాసేవ చేస్తామంటూ బయలుదేరుతున్నారు. ప్రస్తుత పాలకులు ఏమి చేయడం లేదని, మేము అధికారంలోకి వస్తే ప్రజల కోసం కష్టపడతామని పనులను చకచకా చేసి పడేస్తామని అరచేతిలో వైకుంఠం చూపిస్తామని ఒక్క అవకాశం ఇచ్చి చూడమని అడుగుతున్నారు. అధికారంకోసం అర్రులు చాస్తున్నారు. జట్టు కడుతున్నారు, పొత్తులుపెట్టుకుంటున్నారు.పాలకులను అధికారంలో నుంచి దింపేయాలనే కక్షతప్ప మరో లక్ష్యం లేని ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-రాశి, హైదరాబాద్

## అశ్లీలతను అరికట్టాలి

ప్రస్తుతం ఒటిటిలహవా కొనసాగుతోంది. ఒటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించి వేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఒటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతో కూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటి వాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. కాబట్టి ఒటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

## బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తర గతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లనుపూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేదలురైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

## ఫేక్‌న్యూస్‌పై చర్యలు చేపట్టాలి

దేశవ్యాప్తంగా ఈఫేక్‌న్యూస్‌లతో అనేక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో మొదలైన సంఘటనతో ఒక మతం మీద మరొక మతంవారు వారి ఇష్టంవచ్చినట్లు గూగుల్ నుండి ఫొటోస్ తీసుకొని పిచ్చి పిచ్చి రాతలు రాస్తూ దేశవ్యాప్తంగా మతకల్లోలాలు రేపేదిశగా ప్రయత్నాలుచేస్తున్నారు.ఇది దేశాన్ని పెద్దఎత్తున నష్టానికి గురి చేస్తుంది. ఈ ఫేక్‌న్యూస్ చేసేవారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. అలాగే అది నిజమో అబద్ధమో తెలియకుండానే దేశవ్యాప్తంగా దాన్ని షేర్ చేయడం వల్ల వివిధ మతాలు ఘర్షణలకు సిద్ధమవుతున్నాయి. జ్ఞానవంతులు తమకు షేర్ చేయబడిన విషయాన్ని పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని ఇతరులకు పంపించడం మంచిది. లౌకిక దేశాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులమీద ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

## భూ వివాదాలు అరికట్టాలి

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు పంచిన ఇండ్ల స్థలాల వివరాలు స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచాలి. ఇండ్ల స్థలాల విషయంలో కాలనీలలో భూమి కబ్జాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్‌వరకు సమస్యలు వెళ్తున్నాయి. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టా వివరాలు విస్తీర్ణం కొనుగోలు అమ్మకం దారుల వివరాలు సరి చేయాలి. భూమి వివాదాలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యార్డుకు 30వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**
గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 30,243 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 28,370 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 11,597 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 23,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.12,000నుంచి 20,000 వరకు, 273 నంబర్ రకం రూ.10,000 నుంచి రూ.20,000 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 23,500 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.11,000 నుంచి 26,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

విజయవాడ వార్త






# ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కీలక సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో బిఎల్ఏలది కీలకపాత్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 3,ప్రభాతవార్త:**ఎన్నికల ప్రక్రియకు సంబంధించి కీలక సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో బిఎల్ఓలది కీలకపాత్ర అని మున్సిపల్ కమీషనర్ స్వపి న్నల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సెంట్రల్,వెస్ట్ నియోజక వర్గాల్లో బూత్ స్థాయి అధికారులకు సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన



మాట్లాడుతూ సెంట్రల్,వెస్ట్ నియోజక వర్గాల్లో బూత్ స్థాయి అధికాఉలకు సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహఙంచడం ద్వారా సమాచారం,సమ్మిళిత ఎన్నికల ప్రక్రియను ప్రోత్సహించే దిశగా సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి,సమర్థవంతమైన ఎన్నికల ప్రక్రియను నిర్ధారించడానికి అవసరమైన నైపుణ్యాలు,జ్ఞానంతో బిఎల్ఓలను శక్తివంతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఇంటింటికి అవగాహన ప్రచారాలు,నివాసితుల నుండి విలువైన అభిప్రాయాన్ని పొందటం కొత్త రిజిస్ట్రేషన్ల కోసం ఫారంలను పూరించడానికి అర్హులైన ఓటర్లకు మార్గ నిర్ధేశం చేయడం వంటివి ఈ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యమని,బిఎల్ఓలు ప్రత్యేకంగా మరణించిన ఓటర్ల నమోదులు,వలస వచ్చిన వారి గురించిన తొలగింపులను నిర్వహించే ప్రక్రియపై శిక్షననిచ్చారు. పౌరులకు,ఎన్నికల వ్యవస్థకుమధ్య ప్రత్యేక కమ్యూనికేషన్ మార్గాలను ఏర్పాటు చేయడంలో బిఎల్ఓల ప్రాముఖ్యతను గురించి ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఇంటింటికి అవగాహన ప్రచారాలను నిర్వహించడం ద్వారా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కీలక సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో బిఎల్ఓలకు కీలక పాత్ర ఉందన్నారు.కార్యక్రమంలో సెంట్రల్,వెస్ట్ నియోజక వర్గాల ఎంఆర్ఓలు,నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ జివిజిఎస్వి ప్రసాద్,అధికారులు,బిఎల్ఓలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటా

**: ప్రాంతీయ సంయుక్త రవాణా కమీషనర్ శ్రీదేవి**

**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్త** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి తానెప్పుడూ ముందుంటానని ప్రాంతీయ సంయుక్త రవాణా కమీషనర్ శ్రీదేవి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలోని ఏపీ రవాణా శాఖ కమీషనర్ కార్యాలయంలో గురువారం ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం.రాజు బాబు ప్రాంతీయ సంయుక్త రవాణా కమీషనర్ శ్రీదేవిని మర్యాదపూర్వకరంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేసి అభినందనలు



తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిసంబంధించిన ఏ విషయాన్నైనా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు.ప్రభుత్వ ఉద్యోగులుగా పదోన్నతులు పొందడం వారి హక్కని అది ఇచ్చే స్థానంలో తానుండటం అదృష్టమన్నారు . జోనల్ అధ్యక్షులు యం.రాజుబాబు మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా బుధవారం పదన్నతులు కల్పించిన శ్రీదేవికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న సీనియర్ అసిస్టెంట్ల పదోన్నతులు ఆర్జెటిసిగా భాధ్యతలు తీసుకున్న అతి తక్కువ కాలం లోనే ఉద్యోగులకు మేలు చేసే విధంగా పదోన్నతులివ్వడం ఆనందంగా ఉందన్నారు. ఆయతో పాటు జోనల్ కార్యదర్శి కెవివి నాగమురళి,కెఆర్ రామచంద్రరాజు,తేజ,శ్రీకాంత్,అరుణ,భవాని తదితరులున్నారు.

# జిల్లాలో ఆయిల్‌పామ్ పెంపకానికి రైతులు ముందుకు రావాలి

**మచిలీపట్నం, ఆగష్టు 3, ప్రభాత వార్త :** జిల్లాలో ఆయిల్‌పామ్ తోటల పెంపకానికి రైతులు పెద్దఎత్తున ముందుకు రావాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ పిలుపునిచ్చారు. ఆమె గురువారం బాపులపాడు మండలంలోని వేలేరు గ్రామం నందు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్‌పామ్ తోటల విస్తరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు పాలడుగు సత్యనారాయణ పొలంలో ఆయిల్‌పామ్ మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు మునుపే అక్కడ సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను ఆమె పరిశీలించి దాని పెట్టుబడి, ఉత్పత్తి, మార్కెటింగ్, తదితర వివరాలను సంబంధిత రైతును అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 150 హెక్టార్లలో ఆయిల్‌పామ్ తోటల పెంపక కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే వేలేరు గ్రామంలోనే 125 హెక్టార్లలో తోటల పెంపక కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియచేశారు. ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయపడుతుందని, సూక్ష్మ సేద్యం చేపట్టేందుకు ప్రభుత్వం రూ.29 వేల సబ్సిడీ ఇస్తుందని, ప్రభుత్వం ఇస్తున్న సహకారాన్ని రైతులు సద్వినియోగపరుచుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి విజయలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు హరిచంద్ర, జోసఫ్, అభ్యుదయ రైతులు శర్మ, జిల్లా ఆయిల్‌పామ్ సంఘ కార్యదర్శి గోపాలకృష్ణ, ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

# పేదరికం విద్యలో ఉన్నతంగా ఎదిగేందుకు శాపం కారాదు

**తెనాలి, ఆగస్టు 3, ప్రభాత వార్త :** విద్యలో ప్రతిభను కనబరిచే విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళేందుకు పేదరికం శాపం కారాదని వారు ఉన్నతంగా ఎదగాలన్న సంకల్పంతో చిన్మయ మిషన్ మెరిట్ పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించడం అభినందించ దగ్గ విషయమని కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం అన్నారు. స్థానిక పాండురంగపేటలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యలో ఉన్నతంగా రాణిస్తూ పేదరికం కారణంగా ఉన్నత విద్యకు వెళ్ళలేని నిరుపేద విద్యార్థులకు అలపర్తి నాగరత్నమ్మ, కొత్త సుబ్రమణ్యం దంపతులు చేతుల మీదుగా లక్ష రూపాయల మేరా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ స్వామి సువిరానంద పాల్గొని స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కొత్త సుబ్రమణ్యం మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా సేవాభావాన్ని చాటుకుంటూ చేపట్టే కార్యక్రమాల వల్ల ఎంతో కొంత సమాజానికి మేలు చేకూరుతుందన్నారు. అలా అవకాశాలను వినియోగించుకున్న వారు వారి జీవితంలో ఉన్నతంగా ఎదుగుతూ మరి కొంత మందికి సహకారం అందిం చాలన్న భావనను వ్యక్తం చేశారు. మున్సిపల్ హైస్కూల్ విద్యార్థు లు కళాశాల విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రాణించిన వారిని గుర్తించి వారికి నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్ర మంలో చిన్మయ సభ్యులు కె.రమాదేవి, మాధవిలత, వై.వి. కుమారి, ఎన్.లక్ష్మీకుమారి, వి.ధనలక్ష్మీ సభ్యులు పాల్గొన్నారు.

# 2,300 కిలోమీటర్ల మైలురాయికి చేరిన లోకేష్

**వినుకొండ,ఆగస్టు3,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2300 కిలోమీటర్లు మైలు రాయికి గురువారం ఈపూరు మండలంలోని కొండ్రముట్ల గ్రామం వద్ద చేరింది. ఈ సందర్భంగా పల్నాడు ప్రాంతం సస్యశ్యామల యంగా మార్చేందుకు, నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండల ప్రజల తాగు, సాగు నీటి సమస్య శాశ్విత ప రిష్కారం కొరకు వరికపూడిశెల ప్రాజెక్టుకు హామీ ఇస్తూ లోకేష్, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీ.వీ, ఆయన సతీమణి లీలావతి, కుటుంబ సభ్యులు, మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**అడుగడుగునా జననీరాజనం......**వినుకొండ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర జోరుగా హుషారుగా సాగుతోంది. లోకేష్ యువగళం పాదయాత్ర సాగిన పల్లెలన్నీ పసుపు వర్ణంగా మారాయి. టిడిపి కంచుకోటలైన గ్రామాల్లోని శ్రేణుల్లో ఉత్సాహం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. ప్రతి గ్రామం వద్ద భారీ స్వాగత తోరణాలు, గజమాలలలు..మంగళ హారతులతో మహిళలు ఎదురయ్యారు. మహిళలు, పురుషులు, యువత లోకేష్ అడుగులో అడుగు వేస్తూ ఆయన వెన్నంటి పాదయాత్రలో నడిచారు. పాదయాత్ర పొడువునా లోకేష్ సామాజికంగా,ఆర్ధికంగా వెనుకబడిన వర్గాల సమస్యలు, ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న వెతలను, వినతులను విన్నారు. అధికారంలోకి రాగానే ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు

# రోడ్డు పునరుద్దరణ పనులను వారం రోజుల్లోపు పూర్తి చేయాలి

: మున్సిపల్ కమీషనర్ స్వపి న్నల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 3,ప్రభాతవార్త:అమృత్ పథకం క్రింద పైప్‌లైన్ల కోసం తవ్విన రోడ్డు పునరుద్దరణ పనులను వారం రోజుల్లోపు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. పశ్చిమ నియోజక వర్గ పరిధి లోని 42వ డివిజన్,హౌసింగ్ బోర్డు కాలనీ, 43వ డివిజన్ పరిధిలోని ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు అమృత్ పథకం క్రింద పైప్ లైన్స్ కోసం తవ్విన రోడ్డు పునరుద్దరణ పనులు,ఊర్మిళానగర్ నందలి మేజర్ డ్రెయిన్ పనులను,పారిశుధ్య నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో ఆయన అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన సదరు రోడ్లలో జరుగుతున్న డ్రెయిన్‌ల పురోగతిని పర్యవేక్షించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని



సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా పరిసర ప్రాంతాల్లో సైడ్ డ్రెయిన్ ద్వారా మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని,పాడైన డ్రెయిన్లకు తగిన మరమ్మత్తులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరెడ్డి,నగరపాలక సంస్థ అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్కలకు యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్‌లను నిర్వహించాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 3,ప్రభాతవార్త:**
నగర పరిధిలోని కుక్కలకు ఆపరేషన్ యూనిట్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లను నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలపై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో ఫ్లోర్ లీడర్ వెంకట సత్యన్నారాయణ అథ్వర్యంలో గురువారం రాత్రి కమాండ్ కంట్రోల్ రూంలో కార్పొరేటర్లు,అధికారులతో కలిసి నగరంలోని వీధి కుక్కలను నియంత్రించే దిశగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీధి కుక్కల వలన ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో కుక్కల ప్రేమికులు,జీవకారుణ్య సంఘం సభ్యులతో ఈ సందర్భంగా చర్చించారు. కమీషనర్ సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్ లోని డాగ్ ఆపరేషన్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల ఆపరేషన్ ప్రక్రియను సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. నగర పరిధిలో 100 కుక్కలను పట్టుకొని వాటికి ఆపరేషన్లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు,కుక్కల ప్రేమికులు ఈ అంశంలో విఎంసికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. పెంపుడు కుక్కల యజమానులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి తమ పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌తో ఆపరేషన్ చేసి టీకాలు వేయించాలని పేర్కొన్నారు. యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఆపరేషన్ చేసే రెండు వారాల ముందుగా డివిజన్ల వారీగా యానిమల్ బర్త్ కంట్రోల్ గురించి మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొన్ని కుక్కల ప్రేమికులు,నివాస కాలనీ ప్రతినిథులు వీధి కుక్కల నుండి సురక్షిత కొరకు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. హోటళ్ళు,చేప మాంసం అమ్మేవారు వ్యర్థాలు సక్రమంటగా పారవేయాలని చర్యలు తీసుకోనున్నామన్నారు. నగరంలో ఉన్న మూడు నియోజక వర్గాల్లో మూడు సంచార వాహనాల ద్వారా వీధి కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. 100 కుక్కలకు ఏఆర్‌వి వ్యాక్సిన్ వేయాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న డాగ్ లవర్స్‌కుక్కల అవగాహన సదస్సు పెట్టి ప్రజలను చైతన్యపర్చాలని ఆదేశించారు. కుక్కలను 2001 యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఇండియా వారి నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీధి కుక్కల సమస్యలకు 18004252000 విఎంసి టోల్ ఫ్రీ నెంబర్ మరియు 8181960909 విఎంసి వాట్సప్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు,పుప్పాల నర్సకుమారి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్,కుక్కల ప్రేమికులు,జీవకారుణ్య సంఘం సభ్యులు,పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు అధ్యాపకులకు సీడ్ గ్రాంట్ అందజేత

**- ఒకేసారి 76మందికి రికార్డు సృష్టించిన వర్సిటీ**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు3, ప్రభాతవార్త:** సమాజాభివృద్ధి పరిశోధనలకు, అధ్యయనాలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకులకు గురువారం అందజేశారు. వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈమేరకు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలో అధ్యాపకులు ఇప్పటి వరకు యూజిసి, డిఎస్‌టి, ఇతర పరిశోధనా సంస్థల నుంచి వివిధ రకాల ప్రాజెక్టులు పొందారు. ఆయా సంస్థలతో పాటుగా యూనివర్సిటీ కూడా అధ్యాపకులను పరిశోధనలపైపు మరింత ఉత్సాహంగా పయనించేలా ప్రోత్సహించేందుకు వర్సిటీ ఒక్కో ప్రాజెక్టుకు రూ.2లక్షలు చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టులకు సంబందించి నిపుణుల కమిటీ




ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎంపికలు జరిగినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపి ప్రణాళికా విభాగం కార్యదర్శి, స్టేట్ టాక్సెస్ ఛీఫ్ కమీషనర్ ఎం.గిరిజాశంకర్ మాట్లాడారు. ఆయన తన ప్రసంగంలో యూనివర్సిటీలలో పరిశోధనాత్మక విద్య నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఇక్కడి అధ్యాపకుల అధ్యయనాలు సమాజానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. నూతన ఆవిష్కరణలవైపు వర్సిటీ అధ్యాపకులను ప్రోత్సహించడం , వారికి ఆర్థిక సహకారం అందించడం వీసి రాజశేఖర్ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. పరిశోధనాత్మక, ఉత్తమ విలువలతో కూడిన విద్యా బోధనను అధ్యాపకులు అందిచడం అభినందనీయమన్నారు. వీసి రాజశేఖర్ విలువలతో కూడిన పరిశోధనాత్మక విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య ఆచార య్య కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, స్వరూపరాణి, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, జాన్సన్, సంధ్యాకోల్, కోఆర్డినేటర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందచేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి జోగి రమేష్**

**మచిలీపట్నం, ఆగష్టు 3, ప్రభాత వార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఆయన గురువారం కృత్తివెన్ను మండలంలోని గరిశపూడి గ్రామ సచివాలయ పరిధిలోని చిన చందాల, పెద చందాల, దోమలగొంది గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



కార్యక్రమం నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా తల్లులకు అమ్మఒడి నుండి అవ్వాతాతలకు ఫించన్ల వరకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందచేసే క్రమంలో దళారులు లేకుండా నేరుగా లబ్దిదారులకే చేరుతున్నాయని, దీని వలన అవినీతికి తావే లేదని పునరుద్ఘటించారు. ఈ నేపధ్యంలో గ్రామస్తులు అంతర్గత రహదారులు, డ్రైనేజీలు నిర్మించాలని కోరగా.. తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల జడ్‌పిటిసి మైలా రత్నకుమారి, బంటుమిల్లి మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ కె.బాలగంగాధర్‌రావు, కృత్తివెన్ను ఎంపిడిఓ జి.పిచ్చిబాబు, తహశీల్దార్ రామకోటేశ్వరరావు, గరిశపూడి గ్రామ సర్పంచ్ నాగార్జున, పార్టీ మండల కన్వీనర్ రాజబాబు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టప్రాంత రైతులకు సిరులు కురిపిస్తున్న ఆయిల్‌పామ్ సాగు

**ఎ.కొండూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త :** ఎన్.టి.ఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామం నందు గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏ.పి ప్రభుత్వ సూక్ష్మ సేద్య పథకంలో భాగంగా మెట్టప్రాంత రైతులకు ఆయిల్‌పామ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ ఎమ్మెల్యే రక్షణనిధి రైతులకు ఆయిల్‌పామ్ మొక్కలను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యానశాఖ తరపున అందిస్తున్న ఈ ఆయిల్‌పామ్ మొక్కలను రైతులు సాగు చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అనంతరం ప్రభుత్వం మొక్కలకు సబ్సిడీ కూడా ఇస్తుందని తెలియచేశారు. ఎమ్.పి.పి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడే)లు మాట్లాడుతూ మెట్టప్రాంత ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎమ్మెల్యే హార్టికల్చర్ ద్వారా వారికి ఆయిల్‌పామ్ మొక్కలు పంపిణీ చేయడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల సర్పంచ్ జూపల్లి రాజేష్, జీల్లకుంట సర్పంచ్ బద్దు, జడ్‌పిటిసి మెంబర్ భూట్యా గన్యా, మాజీ సర్పంచ్ దాసరి సతీష్, రాష్ట్ర హార్టికల్చర్ కమీషనరేట్ ఎ.డి.హెచ్ సుజాత, ఏపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పి.డి సుభాని, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.కె.టిప్పుసుల్తాన్, ఉద్యానవన శాఖాధికారి బాలాజీకుమార్, వి.హెచ్.ఎలు శరత్‌బాబు, ఎమ్.వెంకటేశ్వరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ఊపిరిగా పనిచేస్తున్న సిఎం

**ఎ.కొండూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్దే ఊపిరిగా కృషి చేస్తున్నారని ఎన్.టి.ఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి వెల్లడించారు. తిరువూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు పారదర్శక పాలన (సేవ) అందిచడమే తమ కర్తవ్యమని, నియోజకవర్గ వ్యాప్తంగా గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలరోజుల పాటు చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా తిరువూరు అర్బన్, రూరల్, ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో 61,886 వివిధ రకాల సర్టిఫికెట్లను లబ్దిదారులకు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎ.ఎమ్.సి ఛైర్మన్ శీలం నాగినర్సరెడ్డి, ఎమ్.పి.పి గద్దల భారతి, మున్సిపల్ ఛైర్మన్ జి.కస్తూరిబాయి, తిరువూరు, విసన్నపేట జడ్.పి.టి.సిలు భీమిరెడ్డి లోకేష్‌రెడ్డి, వై.రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ వెలుగోటి విజయలక్ష్మి, కౌన్సిలర్లు బీరువాల బాబు, తంగిడాల వెంకటరెడ్డి, కాలసాని గోపాలనాగేశ్వరరావు, కో-ఆప్షన్ మెంబర్ ఏరువా ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి, పేదలకు మేలు చేసే తెదెపాకు పట్టం కట్టండి

**ఎ.కొండూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త :** రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్.టి.ఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్ శేవల దేవదత్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం ఎ.కొండూరు మండలం కమ్మంపాడు గ్రామం నందు మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీ - మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి తిరిగి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందచేసి, వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేసిన వైనాన్ని వివరించారు. చంద్రబాబు పాలనతోనే మహిళాభివద్ధి, రైతాంగ సంక్షేమం, రాజధాని నిర్మాణం, ప్రాజెక్టుల నిర్మాణం, నిరుద్యోగ సమస్య పరిష్కారం సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్‌రాజు, భీమాల నాగేశ్వరావు, మైనారిటీ నాయకులు రజాక్, నియోజకర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పలుమూరి నాగపద్మ, రమేష్, ఎన్.టి.ఆర్ జిల్లా బిసి సెల్ కార్యదర్శి తరిగొప్పుల హుస్సేన్, గొర్ల రమేష్‌రెడ్డి, చిట్టిబోతుల రామకృష్ణ (సిపాయి), ఎన్.నాగేశ్వరరావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, సంగీత, ఉష, తదితరులు పాల్గొన్నారు.

# మూడునెలల్లో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి

-ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి

**మంగళగిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** నగరంలోని కార్పొరేషన్ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవడంతోపాటు వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఆయన నగరంలోని ఇందిరానగర్‌కాలనీలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే ఆయా కమ్యూనిటీలకు సంబంధించి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని,ఆయా కమ్యూనిటీ హాల్స్ తుది దశకు చేరుకోగా త్వరలోనే నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



నగరంలోని విలువైన కార్పొరేషన్ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు వాటిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆయా సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని ఆరోగ్యాన్ని అందించేందుకు పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా ఇటీవల ఇందిరానగర్ ప్రాంతంలోని సుమారు 20సెంట్ల కార్పొరేషన్ స్థలాన్ని గుర్తించడం జరిగిందని,ఈ ప్రాంతంలో మురికినీరు నిలిచి వాటిలో పందులు సంచరిస్తున్న కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నామని స్థానికులు కొందరు తన దృష్టికి తీసుకురాగా ఈ స్థలంలో బీసీలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.సా ్థనికంగా అధిక సంఖ్యలో నివశించే యాదవ సామానికవర్గ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ ప్రాంతంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు.త్వరలోనే పనులు ప్రారంభించి రానున్న మూడు నెలల్లో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిఈ కృష్ణారెడ్డి,మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మీ ్మ,మునగాల మల్లేశ్వరరావు,పట్టణ జేసిఎస్ కన్వీనర్ ఎండి ఫిరోజ్,నాయకులు తోట శ్రీనివాసరావు,చిన్ని రామారావు,తోట సాంబ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వృత్తి తరతరాలుగా కొనసాగాలి

**మంగళగిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించాలనే సదుద్దేశ్యంతో నగరంలోని రాజీవ్ గృహకల్ప సముదాయం ఆవరణలో నిర్మించిన చేనేత మగ్గాల షెడ్లు ఈనెల 7వ తేది జాతీయ చేనేత దినోత్సవం నాటికి పూర్తిస్థాయిలో అందు బాటులోనికి తీసుకురానున ్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తెలిపారు.గురువారం ఎమ్మెల్యే, ఆప్కో చైర్మన్‌తో కలసి నగరంలోని రాజీవ్ గృహ



సముదాయంలో నిర్మితమైన చేనేత మగ్గాల షెడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారివురు చేనేత కార్మికులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంత్రిగా ఉన్న హయాంలో నగరంలోని ఎర్రచెరువు ప్రాంతంలో చేనేత కార్మికులకు రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలను నిర్మించారని,అప్పట్లోనే ఖాళీ స్థలాల్లో మగ్గాల షెడ్లు ఏర్పాటుచేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఆలోచన కూడా గుర్తుచేశారు.డాక్టర్ వైఎస్సార్ అకాల మరణానంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మగ్గాల షెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా సుమారు రూ.3.60కోట్లతో ఆరు మగ్గాల షెడ్లను నిర్మించామని,అందులో భాగంగా ఎన్‌హెచ్‌డిపి కింద భారత ప్రభుత్వం రూ.1.10కోట్లు,రూ.2.50కోట్ల కార్పొరేషన్ నిధులతో మగ్గాల షెడ్లను నిర్మించి అందులో 146మగ్గాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.వాటిలో సగం స్టాండ్ మగ్గాలు కాగా మరికొన్ని గుంట మగ్గాలని తెలిపారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిఈ కృష్ణారెడ్డి,మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మీ,మునగాల మల్లేశ్వరరావు,పట్టణ జేసిఎస్ కన్వీనర్ ఎండి ఫిరో జ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగలకుదురులో భవిష్యత్ గ్యారెంటీ ప్రచారం

**తెనాలి, ఆగస్టు 3, ప్రభాత వార్త :** ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు చుక్కలు చూపిస్తుందని, భవిష్యత్ భద్రంగా ఉండాలంటే మరలా చంద్రబాబు ప్రభుత్వం రావాలని ముఖ్యంగా మినీ మ్యానిపెస్టో ద్వారా మహిళలకు, యువతకు మెరుగైన అవకాశాలు లభించనున్నాయని అంగలకుదురు గ్రామంలో విస్తృతంగా భవిష్యత్ గ్యారెంటీ ప్రచారాన్ని ఇంటింటికి తిరిగి నిర్వహిస్తున్నారు. గురువారం 3వ రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, సర్పంచ్ ఊసరపు రాజ్యలక్ష్మీ, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, కరణం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు,



కనగాల పిచ్చయ్య, నలుకుర్తి విజయ్, అలపర్తి సుధాకర్ తదితర వార్డు సభ్యులు ప్రతి ఇంటికి వెళ్ళి చంద్రబాబు మినీ మ్యానిపెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పెరిగిన నిత్యావసర ధరలు, విద్యుత్ బిల్లులు ఇలా ప్రతి ఒక్కటి సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయని ఒక్క అవకాశం కల్పించినందుకు వైఎస్ జగన్ పాలనలో బ్రతుకు బారంగా మారిందని ప్రచారం చేశారు. మినీ మ్యానిపెస్టోలో మహిళలకు కల్పించే అవకాశాలు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, రక్షిత మంచినీరు, మహిళలకు, చదువుకునే పిల్లలకు ఎంత మంది ఉంటే అంత మందికి ఆర్ధిక భరోసా కల్పించడమే లక్ష్యంగా చంద్రబాబు తమ విజన్‌తో మ్యానిపెస్టో రూపొందించారని వివరించారు.

# బైక్ దొంగ అరెస్టు

**తెనాలి, ఆగస్టు 3, ప్రభాత వార్త :** త్రీటౌన్ పరిదిలో నమోదైన బైక్ దొంగతనం కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు షేక్ నాయబ్‌రసూల్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 2బైకులు స్వాదీనం చేసుకున్నట్లు గురువారం మీడియాకు వివరించారు. వీటిలో ఒకటి తెనాలి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగిలించిది కాగా, మరోకటి ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో దొంగలించినట్లు నిర్ధారించారు. ముద్దాయిని రిమార్డు నిమిత్తం కోర్టులో హాజరు పరచినట్లు త్రీటౌన్ సిఐ రమేష్ మీడియాకు తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన ఫిజియో లీగ్ టి-20 క్రికెట్ పోటీలు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఫిజియోథెరపిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహించే రాష్ట్రస్థాయి "ఫిజియో లీగ్ టి-20" క్రికెట్ పోటీలు స్థానిక చౌడవరం ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ క్రీడా మైదానంలో,నంబూరు ఎమ్మెస్కె క్రీడా మైదానాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. చౌడవరం ఆర్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో జరిగిన ప్రాంభ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న డాక్టర్ ఎన్ శరత్‌చంద్ర మాట్లాడుతూ గ్లోబలీకరణ నేపథ్యంలో ప్రపంచ మానవజాతి



ని ఒకచోట చేర్చి సహృద్భావ వాతావరణంలో క్రీడాసూ ్ఫర్తిని క్రికెట్ అందిస్తుందని తెలిపారు.ఫిజియో లీగ్ టి-20 చైర్మన్ డాక్టర్ ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ కేవలం ఫిజియోథెరఫీ డాక్టర్ల చే 8టీంలతో ఐదు రోజులు పాటు ఆర్‌విఆర్ క్రీడా మైదానం నంబూరు ఎమ్మెస్కె క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నామని చెప్పారు.విన్నర్ టింకు లక్ష రూపాయల నగదు రోలింగ్ ట్రోఫీ,రన్నర్స్ టీమ్ కు రూ.50,000ల నగదు షీల్డ్ అందిస్తున్నట్లు తెలిపారు.ఐదు రోజులపాటు జరిగే లీగ్ పోటీలను టీవి 2 చానల్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రసారం చేస్తున్నట్లు చెప్పారు.తొలుత క్రీడాజ్యోతిని వెలిగించి బెలూన్లను ఎగురవేశారు.8టీమ్‌ల కెప్టెన్లను అతిధులకు పరిచయం చేశారు.కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు శివప్రసాద్,ముప్పరాజు వెంకట్రావు,డాక్టర్ షేక్ సుభాని,డాక్టర్ ఏడుకొండలు,రాజేష్ రోషన్,డాక్టర్ రాజేంద్ర,డాక్టర్ జోత్స్న తేజ,పాల్గొన్నారు.




# 31మంది ఎంపిలతో ప్రత్యేకహోదా సాధించడానికి ఇప్పడైనా కృషిచేయాలి

-అవగాహన సంస్థ విజ్ఞప్తి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

కేంద్రంలో ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం రాజ్యసభలో నెగ్గాలంటే వైసీపీ ఎంపీల మద్దతు అవసరం అవుతుందని ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్‌చేసి కేంద్రం సానుకూలంగా స్పందించేలా 31మంది వైసీపీ ఎంపీలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళు కావస్తున్నా రాష్ట్రానికి కేంద్రం చేసిందేమిటని ఒక్కసారి ప్రశ్నించుకోవాలని రాజధానిపై స్పష్టం లేదు,పోలవరానికి నిధులు,దుగ్గరాజపట్నం పోర్టు పెట్రో కారిడార్,పరిశ్రమల ఏర్పాటు,విశాఖ,చెన్నై కారిడార్ వంటి వాటిల్లో మార్పులేదని తదితర అంశాలపై ఇప్పటికైనా ప్రత్యేకదృష్టి పెట్టాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# బాపట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం

**బాపట్ల,ఆగస్టు3ప్రభాతవార్త :** బాపట్లజిల్లా ను అభివృద్ధి చేయడమే కాకుండా బాపట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తెలిపారు.శాసన సభ్యుడు,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి 65వ జన్మధిన వేడుకలను గురువారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.జన హృదయ నేత ఎమ్మెల్యే కోనా రఘుపతి జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు,కార్యకర్తలు,వివిధ శాఖల అధికారులు,వివిద ఆసోసియేషన్ సభ్యులు, అదిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన స్వగృహంలో అభిమానుల మద్య బారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బావితరాలకు కానుకగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తన త ండ్రి ఆశయాలు,లక్ష్యాలను నేరవేర్చడానికే తాను రాజకీయాలల్లోకి వచ్చానని ఆయన తెలిపారు. తన తండ్రి అనాడే బాపట్ల ను విద్యాకేంద్రానికి పునాదులు వేశారని ఆయన అశయానికి అనుగునంగా నేడు బాపట్లలో అనేక కళాశాలలు ఏర్పడ్డాయన్నారు.అంతేకాక కోనా ప్రభాకరరావు అశయాలకు అనుగునంగా నేడు బాపట్ల లో 500 పడకల వైద్యశాల,మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాలల నిర్మాణం జరుగుతుందన్నారు.అంతే కాకుండా జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణ అభివృద్ధికి అందరి సహకారంతో రోడ్ల విస్తరణ చేయడం జరిగిందన్నారు.భావపురి ఇలవేల్పు అయిన భావన్నారాయణస్వామి దేవాలయా పున:నిర్మాణానికి,రథశాల ఏరా ్పటుకు పురావస్తుశాఖ అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించి దేవాలయాన్ని అభివృద్ధి చేశామన్నారు..గొప్ప పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోవడానికి సూర్యలంక సముద్రతీరం అభివృద్ధికి కేంద్ర మంత్రులతో చర్చించి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేశానన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నివేశన స్థలాలు లేని నిరుపేదలకు నివేశన స్థలాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తో స్వయంగా మాట్లాడి సెంటున్నర భూమిని మంజూరు చేయించటం జరిగిందని ఆయన తెలిపారు..ప్రజాధరణ,నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న విశ్వాసానికి అనుగుణం గా పనిచేస్తానన్నారు.




నియోజకవర్గ ప్రజలు, అభిమానులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోనా రఘుపతిని గజమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అభిమానులు ఎమ్మెల్యే కోనాకు జన్మధిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పోటీ పడ్డారు. అభిమానులు,నాయకులతో ఆయన స్వగృహం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. డిప్యూటీ స్పీకర్ కోనాకు జన్మధిన శుభాకాంక్షలు తెల్పిన వారిలో డిఎస్పీ వెంకటేశ్వర్లు,,సిఐలు పి.కృష్ణయ్య,వేణుగోపాల్‌రెడ్డి,ఎస్ఐలు రఫీ,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,డీఈ శ్రీనివాసరావు,టిపివో లక్ష్మి.ఎంపిడివో రాధాకృష్ణ,సిడిపివో శైలజ,కర్లపాలెం, పిట్టలవాని పాలెం మండలాల వివిధ శాఖల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణ మాజి అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు,గవిని కృష్ణమూర్తి,,కోకి రాఘవరెడ్డి,చేజర్ల నారాయణరెడ్డి,దగ్గుమల్లి జోసఫ్ కేనడి,పెరికల జోసఫ్,నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి,జిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత గుండ్రెడ్డి శివ,,అంజిరెడ్డి,కోట్రా లక్ష్మీనారాయణ,ఆర్మీ రవి,కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గోని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.,

# పోలీసు జాగిలంకు అధికార లాంచనాలతో ఘనంగా అంత్యక్రియలు

-అంత్యక్రియలు నిర్వహించిన ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** స్థానిక పోలీసు కార్యాలయంలో డాగ్ స్క్వాడ్‌లోని మరణించిన పోలీసు జాగిలానికి అధికార లాంఛనాలతో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ ్ ఘనంగా నివాళులరి ్పంచి అంత్యక్రియలు నిర్వహించారు.మరణించిన ట్రాకర్ షాడో డాగ్ 2013లో శిక్షణ పూర్తిచేసుకొని గుంటూరు జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ముఖ్యమైన కేసుల్లో ఎంతగానో ఉపయోగపడి ఎన్నో రకాలుగా విన్యాసాలు ప్రదర్శించి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొంది నెల్లూరు,నరసరావుపేట,గుంటూరు ల్లో అనేక దొంగతనాల కేసుల్లో మర్డర్ కేసుల్లోను జాగిలం ద్వారా క్లూస్ చేధించి అనేక సేవలందించింది.పోలీస్ ట్రాకర్ డాగ్ గత నాలుగురోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున ్న పోలీస్ డాగ్ షాడో గురువారం ఉదయం



9.30గంటలకు మరణించగా విషయం తెలిసిన వెంటనే కార్యాలయంలో ఉన్న డాగ్ స్క్వాడ్ దగ్గరకు ఎస్పీ వచ్చి జాగిలం మృతిపట్ల పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కె.కోటేశ్వరరావు,ఎఆర్ ఆర్ఐలు రాజారావు,థామస్‌రెడ్డి,రమేష్‌కృష్ణన్,పోలీసు జాగిలం షాడో హ్యాండ్లర్స్ ముఖ్యఅధికారులు పాల్గొన్నారు.

# జిఎంసీ ఇన్‌చార్జ్ ఎస్ఈ గా సుందర్రామిరెడ్డి

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ఈ పివికే భాస్కర్ ఈనెల 7వ తేది వరకు వ్యక్తిగత శెలవు తీసుకున్నారు.ఈఈ సుందర్రామిరెడ్డి ని ఇన్‌చార్జ్ ఏస్ఈగా నియమిస్తూ కమీషనర్ కీర్తి చేకూరి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

# 6న చుండూరు మృతవీరుల సంస్మరణ సభ

**గుంటూరు విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

ఆగస్టు 6 ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు గుంటూరు ఏసి కళాశాల ఎదురు అంబేద్కర్ భవన్‌లో చుండూరు మృతవీరుల సంస్మరణ సభ జరుగుతుందని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.కార్యక్రమంలో దళిత బహుజన ఉద్యమకారులు,అంబేడ్కర్ యువజన సంఘాలు,మహిళా సంఘాల నాయకులు,దళిత గిరిజన సంఘ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీమ్ భారత్ జిల్లా కమిటీ కోరింది.

# తురకపాలెంలో తల్లిపాల వారోత్సవాలు

**మేడికొండూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తురకపాలెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం గ్రామ సర్పంచ్ రబ్బాని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ రబ్బాని మాట్లాడుతూ 6నెలల్లోపు జన్మించిన శిశువుకు తల్లిపాలు ఎంతో సురక్షితమని పిల్లల



ఎదుగుదలకు,ఆరోగ్యంగా జీవించడానికి ఎంతో శ్రేష్టమని రబ్బాని అన్నారు.అప్పుడే జన్మించిన శిశువుకు తల్లులు అందరూ శిశువు ఎదిగేంతవరకు తల్లిపాడు ఇచ్చి సురక్షితంగా చూసుకోవాలని ఆయన ఈ విధంగా కన్న తల్లులను కోరారు.అనంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కిట్లను తల్లులకు అందించారు.

# అవగాహన...లో జాతీయజెండా రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** జాతీయ జెండా రూపకర్తగా వ్యవసాయ ఖనిజ శాస్త్రవేత్తగా,బహుభాషా ప్రజ్ఞాశాలిగా,బహుభాషా కోవిదుడిగా అన్నింటికీ మించి జాతీయవాదిగా ప్రఖ్యాతిగాంచిన పింగళి వెంకయ్య ఆంధ్రులు కావడం తెలుగువారందరికీ గర్వకారణమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.తొలుత పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయజెండాలతో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో అవగాహన సంస ్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ జెండా



వెంకయ్యగా అందరూ ఆప్యాయంగా పిలుచుకునే పింగళి వెంకయ్య స్వాతంత్ర్య పోరాట తొలిదినాలు 1906నుంచి స్వాతంత్ర్యం సిద్ధించేదాకా జరిగిన ఎన్నో ఉద్యమాలు,ఆందోళనల్లో పాల్గొని నిస్వార్థంగా సేవలు అందించి ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు.పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని,అన్ని ప్రాంతాల్లో ఆయన విగ్రహాలు ఏర్పాటుచేయాలని అవగాహన సంస్థ సమావేశం విజ్ఞప్తి చేస్తుంది.కార్యక్రమంలో ఘనశ్యామాచార్యులు,భాస్కరరావు,విద్యావేత్త చంద్రయ్య పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

**బాపట్ల ఆగస్టు3,ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారాలోకేష్ ప్రతిష్టాత్మకంగా చెపట్టి నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రవిజయవంతం చేయాలని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్,పెద్దకూరపాడు యువగళం పాదయాత్ర ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.బాపట్ల



నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మను నారాలోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర నిర్వహణకు సంబందించి ఉమ్మడి గుంటూరు జిల్లా పెద్దకూరపాడు నియోజవర్గ ఇన్‌చార్జ్‌గా పార్టీ అదిష్టానం నియమించింది.దీనిలో బాగంగా యువగళం విజయవంతం అయ్యేవిధంగా పెద్దకూరపాడు నియోజకవర్గ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి యువగళం విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనులు,సలహాలనుఅ ందించారు.

# అభివృద్ధి..సంక్షేమం రెండు కళ్ళు

**కొల్లిపర,అగష్టు 3 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అభివృద్ధి..సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర సచివాలయం..3 పరిధిలో



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది.స్థానిక నేతలతో కలసి శివకుమార్ ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు గత నాలుగేళ్ళలో చేసిన అభివృద్ధిని..ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద.మధ్య తరగతి ప్రజలు అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందన్న సత్యాన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గత కాలంలో ఎన్నడూ లేని విధంగా కుటుంబ అభివృద్ధికి అవపరమైన నవరత్నాల ద్వారా సంక్షేమ పధకాలను అందిస్తున్నారన్నారు.కార్యక్రమాలలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ పిల్లి రాధిక గంగాధర్,తహశీల్దార్ నాంచారయ్య,ఎంపిడిఓ చంద్రమోహన్,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,మండల ఉపాధ్యక్షుడు అద్దంకి బోసుబాబు,తెనాలి మార్కెట్ యార్డు డైరెక్టర్ భట్టిప్రోలు వెంకటలక్ష్మి శ్రీనివాస్,ఎంపీటీసీలు శ్రీలత,చిలువూరు ఝాన్సి,వైసీపీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి,నాయకులు భీమవరపు సంజీవరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,అడపా నారాయణరెడ్డి,అన్నవరపు రమేష్,జొన్నల శివారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి,తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,జొన్నల అమ్మిరెడ్డి,కూరపాటి రవిశేఖర్‌రెడ్డి,అద్దంకి వేణుగోపాల్,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పనిచేద్దాం...చంద్రబాబును గెలిపిద్దాం

రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

**కొల్లిపర,అగష్టు 3 ప్రభాతవార్త:** అందరం సమిష్టిగా కలిసి పనిచేసి చంద్రబాబును గెలిపించుకుందామని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని అత్తోటలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యయాత్ర కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ మనబిడ్డల భవిష్యత్తు బాగుండాలన్నా రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబునాయుడు తప్పకుండా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలన్నారు .వైసీపీ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.ఎన్నికల సమయంలో మాట తప్పను



మడమ తిప్పనంటూ జగన్ చెప్పిన గారడీ మాటలకు ఓట్లు వేసిన ప్రజలను ఇప్పుడు కల్లబొల్లి మాటలతో మాయచేయాలని చూస్తున్నాడని విమర్శించారు.టీడీపి అధికారంలోకి రాగానే మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందజేస్తారని,జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తారన్నారు.అత్తోట గ్రామంలో తిరుగుతూ మహిళలకు మేనిఫెస్టోలో పేర్కొన్న పధకాలను సాంబిరెడ్డి వివరించారు.కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,వరికూటి సోమయ్య,ఆళ్ళ వీరారెడ్డి,దేశబోయిన పోతురాజు,కొఠారు అంజనేయులు,యర్రు కృష్ణార్జున,తులిమిల్లి అమ్మారావు,కొల్లి కోటిరెడ్డి,దేశబోయిన అయ్యప్ప,చిక్కాల సామ్యూల్,దాసరి నర్సయ్య,ఉయ్యూరు వెంకటరెడ్డి,బొమ్ము శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెనాలిలో విద్యుత్ సరఫరా అంతరాయం

**తెనాలి, ఆగస్టు 3, ప్రభాత వార్త :** తెనాలి పట్టణంలో ఈనెల 4న చెంచుపేటలోని విద్యుత్ సబ్ స్టేషన్ నుండి లైన్ల మరమ్మత్తులు కారణంగా పట్టణ ప్రాంతంలోని ఉడా ఫీడర్ అమరావతి ప్లాట్స్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, ఆలపాటి నగర్, సుందరయ్య నగర్ ఏరియాల్లో మధ్యాహ్నం 1గంట నుండి 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి పనులు చేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని డి.ఇ.బి.అశోక్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పులివెందుల గడ్డలోనే లోకేష్ సత్తా చూపారు

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వగ్రామంలోనే సత్తా చూపారు.. అదే పంథాను పల్నాడులో కూడా చూపించాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం కారంపూడిలోని ఆంజనేయ ఫంక్షన్ హాలులో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన లోకేష్ యువగళం పాదయాత్ర కారంపూడి శివారులోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్దకు చేరుతుందని, 40 వేల మంది పార్టీ కార్యకర్తలతో లోకేష్‌కు ఘన స్వాగతం పలకాలన్నారు. ఏడో తేదీన ప్రారంభమయ్యే పాదయాత్ర కారంపూడికి చేరుకొని నాగులేరు బ్రిడ్జి సమీపంలో భహిరంగ సభ జరుగుతుందన్నారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రత్యేకంగా మహిళలు పాల్గొనే విధంగా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. వైసీపీ నాయకులు పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తారని, వారు ఎన్ని దాడులు చేసినా పాదయాత్రను కొనసాగిస్తామన్నారు. గ్రామాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, పంగులూరి అంజయ్య, మాజీ ఎంపీపీ నాగులునాయక్, చప్పిడి రాము, పంగులూరి అంజయ్య, చావా వీరాంజనేయులు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, గోళ్ల సురేష్ యాదవ్, బాలునాయక్, బొల్నేడి శ్రీనివాసరావు, షేక్ నన్నేసా తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ కాపు జేపీసీ కన్వీనర్‌గా శ్రీనివాస్

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ కాపు జేపీసీ కన్వీనర్‌గా నూనె శ్రీనివాసరావును నియమిస్తూ కాపు జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు అమ్మ శ్రీనివాస నాయుడు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను గుంటూరు పల్నాడు జిల్లాల అధ్యక్షుడు కురియాల ఉదయ్‌బాస్కర్ అందజేశారు. శ్రీనివాస్ కన్వీనర్‌గా రెండోసారి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన కాపు నేతలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ కాపు కన్వీనర్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌కు పలువురు అభినందనలు తెలిపారు.



# రోడ్డుకు అడ్డుగా విరిగిపడిన భారీ చెట్టు

### ట్రాఫిక్‌కు అంతరాయం

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మండలంలోని ఒప్పిచర్ల గ్రామం నుంచి గురజాలకు వెళ్లే రహదారిలో లక్ష్మీపురం గ్రామం సమీపాన వందల యేళ్లనాటి చెట్టు గురువారం ఒక్కసారిగా రోడ్డుకు అడ్డుగా విరిగిపడింది. దీంతో గ్రామానికి వెళ్లే ప్రజలకు అంతరాయం ఏర్పడింది. చెట్టును తొలగించడానికి ఆర్అండ్‌బి అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. డివిజన్ కేంద్రం గురజాలకు వెళ్లే ప్రజలు మరింత ఇబ్బంది పడ్డారు. అధికారులు వెంటనే చెట్టును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

**కారంపూడి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మండలంలోని కాచవరం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, అంగన్ వాడీ సూపర్‌వైజర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలంది స్తోందన్నారు. ఇంటి వద్దకే పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమ ంలో సర్పంచ్ నవులూరి లక్ష్మయ్య, కిష్టిపాటి అంకిరెడ్డి, వెన్నపూసల జగన్‌మోహన్‌రెడ్డి, పులిచర్ల హను మంతురెడ్డి, జక్కిరెడ్డి నాగిరెడ్డి, తెప్పాల సీతారామిరెడ్డి, దిబ్బమడుగు వీరయ్య, కొత్తపల్లి సైదులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లీశ్వరి, పద్మ పాల్గొన్నారు.



# ఘర్షణలో మహిళకు గాయాలు

**మాచర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఘర్షణలో మహిళకు గాయాలైన సంఘటన వెల్దుర్తి మండలం బోదలవీడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మామిళ్లపల్లి సునీతకు సంబంధించిన బర్రె గతంలో అదే గ్రామంలోని నంబూరు కృష్ణమూర్తి పశువుల దొడ్లో మేత మేసింది. ఆ సమయంలో ఇరు కుటుంబాల మధ్య వివాదం తలెత్తింది. కాగా గురువారం కృష్ణమూర్తికి చెందిన బర్రె సునీతకు చెందిన పశువుల దొడ్డెలో మేత మేసింది. ఈ విషయంలో ఇరు కుటుంబాల మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో సునీతపై దాడి చేశారు. గాయపడిన సునీతను మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సునీత ఫిర్యాదు మేరకు నంబూరి కృష్ణమూర్తి, శ్రీనివాసరావు, పంగులూరి వెంకటేష్, నంబూరి బూషయ్య, భారతి, సుబ్బయ్యలపై పోలీసులు కేసు నమోదు చేశారు.


# గ్రామ పంచాయితీ నిధులను దారి మళ్ళించడం శోచనీయం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీ నిధులను, అధికారాలను దారి మళ్ళించడం శోచనీయమని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు, పార్లమెంట్ కన్వీనర్ పి.రవిశంకర్ పాల్గొని మాట్లాడారు. గ్రామాలకు పంచాయితీ నిధులను వ్యయం చేయాలని నినాదంతో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఈ నెల 10న ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలకు నిధులను దారి మళ్ళించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడం లేదన్నారు. 14వ ఫైనాన్స్ కమీషన్ వేల కోట్ల నిధులను గ్రామ సర్పంచ్ ఎకౌంట్‌లో జమ చేశారన్నారు. అయితే టిడిపి ప్రభుత్వం అప్పట్లో పి.డి.ఎకౌంట్‌లకు ఆ నిధులను మళ్ళించిందన్నారు. 15వ ఫైనాన్స్ నిధులను వైకాపా ప్రభుత్వం దారి మళ్ళించడం జరిగిందన్నారు. చెరువుల ద్వారా, సంతల ద్వారా గ్రామాలకు వచ్చే ఆదాయాన్ని వైకాపా నాయకులు, ఎమ్మెల్యేలు గ్రామాల అభివృద్ధికి వినియోగించడం లేదని ఆరోపించారు. అనేక మంది సర్పంచ్‌లు తమ సొంత నిధులతో పరువు కోసం గ్రామాలలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రంగిశెట్టి రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మధుబాబు, అంజనారెడ్డి, శ్రీనివాసరావు, రవిశంకర్ పాల్గొన్నారు.



# సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాడతాం

**మాచర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త:** సీపీఎస్ రద్దు చేసే వరకు యూటీఎఫ్ పోరాడుతుందని ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారధి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన యూటీఎఫ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఏ, సంపాదిత సెలవులు, ప్రభుత్వ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. సుమారు 12 వేల మంది ఉపాధ్యాయులు రెండు నెలలుగా జీతాలకు నోచుకోలేదన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, భోదనేతర పనులు, నాడు-నేడు తదితర పనులతో అల్లాడిపోతుంటే రాష్ట్ర విద్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ భయపెడుతూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. విద్యార్థుల సమదుస్తుల కుట్టుకూలి, అమ్మఒడి వెంటనే విడుదల చేయాలన్నారు. మధ్యాహ్న భోజన రేటును పెంచాలన్నారు. పల్నాడు ప్రాంతంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఖాళీలు అధికంగా ఉన్నాయన్నారు. ఖాళీలను వెంటనే భర్తీ చేసి విద్యార్థులు నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం వలన విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాట పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు షేక్ ఆయేషా సుల్తానా, నాసర్‌రెడ్డి, శ్రీనివాసరావు, జేవీడీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# బిసిలను గురించి లోకేష్ మాట్లాడటం హస్యాస్పదంగా ఉంది

### : మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** యువగళం సందర్భంగా జరిగిన సభలలో బిసిల గురించి లోకేష్ మాట్లాడటం హస్యాస్పదంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గురువారం ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 151మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని ముఖ్యమంత్రి అయిన జగన్‌ను ఎమ్మెల్యేగా కూడా గెలవలేని లోకేష్‌కు విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. లోకేష్‌కు దమ్ముంటే బీసి కార్పోరేషన్లను ఏత్తెస్తాడా అని అనగలడా అని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికలలో కుప్పంలో ఓడిపోయి ఇప్పుడు వైనాట్ పులివెందుల అని చ ంద్రబాబు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. సాగునీటి పాఠాలు మీరు చెప్పడం కాదు ప్రజలే మరోసారి గుణపాఠాలు చెపుతారని మంత్రి విడదల రజిని అన్నారు. రెడ్‌బుక్ పేరుతో లోకేష్ అధికారులను బెదిరిస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. రైతులకు సంపూర్ణ రుణ మాఫీ అని చెప్పి 2014 ఎన్నికలలో హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కి అరకొర డబ్బులు రైతుల ఖాతాలో వేసిన చరిత్ర చందబాబుది అన్నారు. అసలైన కటింగ్ అంటే ఇదేనని మంత్రి దుయ్యబట్టారు. 600 హమీలు ఇచ్చి మోసంచేసిన టిడిపిని 600 సార్లు కటింగ్, ఫిట్టింగ్ అని అనాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో జగనన్న నలుగురు బీసిలకు రాజ్యసభ సీట్లు ఇచ్చారని, 11మంది బీసీలను మంత్రులుగా చేశారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బీసిలకు మంత్రి పదవులు ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడుకు దమ్ముంటే తన స్వంత నియోజకవర్గం కుప్పంలో ఏ పార్టీతో పొత్తు లేకుండా పోటీ చేయాలని మంత్రి సవాల్ విసిరారు. ఒంటరిగా పోటీచేసే దమ్మేలేని వాళ్లు వైనాట్ పులివెందుల అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడటం అత్యంత హస్యాస్పదం అన్నారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు 60వరోజు అన్నదానం

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో 2 అన్న మొబైల్ క్యాంటిన్లద్వారా పేదలకు, కార్మికులకు అందిస్తున ్న సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో కొనసాగుతున్న ఈ 2 అన్న మొబైల్ క్యాంటిన్ల సేవలు గురువారానికి 60వ రోజులకు చేరుకున్నాయి. పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ వద్ద ఉన్న 2 అన్న మొబైల్ క్యాంటిన్ల దా ్వరా 945మందికి ఉచితంగా భోజనాలు అందచేశారు. ఈ అన్న క్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. కాగా గురువారం ఈ 2అన్న క్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు స్వచ్ ్ఛందంగా సేవలు అందించారు.



# ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో జయనర్సింగ్ హోంలో తల్లిపాల వారోత్సవాలు

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలలో భాగంగా 3వరోజు పట ్టణంలోని జయ నర్సి ంగ్ హోంలోగరి ్భణీస్త్రీలకు పౌష్టికా హారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ ముద్దన రమేష్‌బాబు, డాక్టర్ సుష్మ తల్లిపాల ప్రాముఖ ్యం గురించి గరి ్భణీ స్త్రీలకు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికిషోర్, డాక్టర్ వెంకటసుబ్బయ్య, ఇన్నర్‌వీల్ క్లబ్ అద్యక్ష, కార ్యదర్శులు మారెళ్ల ఇందిర, రాయని హరిత, ఆసుపత్రి సిబ్బంది పాల ్గొన్నారు. ఈ సందర్భంగా జీరో వేస్ట్, గో గ్రీన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ముద్ ్దన రమేష్‌బాబు రూ10వేలు ఆర్దిక సహాయాన్ని అందచేశారు.



# యువగళం పాదయాత్రలో పాల్గొన్న టిడిపి నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు, శేషగిరి

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార ్యదర్శి నారా లోకేష్‌బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర పల్నాడుజిల్లా వినుకొండ నియోజకవర్గంలో కొండ్రముట్ల గ్రామం వద్దకు చేరుకునేసరికి 2300 కిలోమీటర్లు పూర్తయ్యింది. ఈ సందర్భంగా అక్కడ పార్టీ నాయకులు ఎర్పాటుచేసిన శిలాఫల కాన్ని లోకేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు ఇంటూరి శేషగిరి పాల ్గొన్నారు.



# 9న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

### : వామపక్ష కార్మిక సంఘ నాయకులు

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు3, ప్రభాతవార్త:** క్విట్ ఇండియా స్ఫూర్తితో ఈనెల9వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయంనుంచి చిలకలూరిపేట ప్రాంతలో ప్రచార జీపు



యాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వై రాధాకృష్ణ పాల్గొంటారని వారు తెలిపారు. విజయవాడలో జరిగే ధర్నాకు కార్మికసంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, ఏఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, సిఐటియు నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, బొంతా భగత్‌సింగ్, ఆవుల వెంకట్రావు, ఎవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

### ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** నారా లోకేష్ తనపై చేసిన అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామాకు సిద్ధం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రకటించారు. గురువారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడారు. యువగళం పేరుతో యువతను రెచ్చగొడుతూ నీచాతీనీచమైన రాజకీయాలు చేస్తున్న లోకేష్‌కు వినుకొండ అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ముందా అని ప్రశ్నించారు. తాను వినుకొండ నియోజకవర్గంలో నేరుగా పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలిచానని లోకేష్‌లా దొడ్డిదారిన ఎమ్మెల్సీ అయి మంత్రి కాలేదన్నారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కొని ఆయన మరణానికి కారకులైన చంద్రబాబుకు ఆయన కొడుకు లోకేష్‌కు ఎన్టీఆర్ పేరు చెప్పి ఓట్లు అడిగే అర్హత ఉందా అన్నారు. చంద్రబాబు అధికారంతో లోకేష్ అమరావతిలో భూములు ఆక్రమించుకొన్నారని ఆరోపించారు. వినుకొండలో తాను ఒక్క సెంటు ప్రభుత్వ భూమిని అక్రమించుకున్నట్లు నిరూపించగలిగితే పదవికి రాజీనామా చేస్తానని లోకేష్‌కు సవాల్ విసిరారు. మంత్రిగా ఉన్నప్పుడు లోకేష్ వినుకొండకు ఏం చేశారో చెప్పాలన్నారు. వైసిపి ఎమ్మెల్యేలపై లోకేష్ చేస్తున ్న అసత్య వ్యాఖ్యలు మానుకోవాలన్నారు. సమావేశంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# వినుకొండ ప్రజలు బొల్లాను తరిమికొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి

### మాజీ ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా వినుకొండ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ లోకేష్ వినుకొండకు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనేక విధాలుగా ప్రయత్నించారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజల మద్దతుతో బహిరంగ సభ వేదికగా ఎమ్మెల్యే బొల్లా అవినీతి బాగోతం చిట్టాను లోకేష్ బయటపెట్టడంతో ఆయన గుండెల్లో దడ మొదలైందన్నారు. గతంలో కోటప్పకొండ శివయ్య వద్ద ప్రమాణం చేద్దామని తాను సవాల్ విసిరితే చాతకాక పారిపోయిన పిరికిపంద అని విమర్శించారు. లోకేష్‌బాబును ఛాలెంజ్ చేసే స్థాయి బొల్లాది కాదన్నారు. వినుకొండ ప్రజలు బొల్లాను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.



# కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు, ఏఐటియుసిలు పోరాటం చేస్తాయని నాయకులు తెలిపారు. ఆగస్టు 9న క్విట్ మోడీ - సేవ్ ఇండియా నినాదంతో విజయవాడలో శ్రామిక మహాగర్జన సభ జరుగుతుందన్నారు. శనివారం పల్నాడులో జీపు ప్రచారయాత్ర జరుగుతుందన్నారు. కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని, కార్మికులను బానిసలుగా మారుస్తున్నాయన్నారు. రైల్వేలు, ఓడరేవులు, ఎల్ఐసి, విశాఖ స్టీల్ ప్లాంట్, విమానాశ్రయాలు, దేశ సంపదలు ఆదానీ, అంబాని వంటి వారికి కట్టబెడుతున్నాయన్నారు. 4,5 తేదీలలో పల్నాడు జిల్లాలో జరిగే జీపు యాత్రలు, 7వతేదీన బైక్ ర్యాలీలు, 8వ తేదీన మానవహారాలు, 9వతేదీన విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరిన వారిలో నాయకులు కాసా రాంబాబు, శివకుమారి, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ తదితరులు ఉన్నారు.

# పిఎన్‌సి అండ్ కెఆర్ విద్యార్థులకు మంచి మార్కులు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జూలై 23న నిర్వహించిన మూడవ సంవత్సరం 5,6 సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో స్థానిక పిఎన్‌సి అండ్ కెఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు 85 శాతం మార్కులు సాధించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ బికాం (కంప్యూటర్), బిసిఏ, బిఏ స్పెషల్ ఇంగ్లీష్, బికాం జనరల్ విభాగాలలో దేవజ్యోతి, సువర్ణబాబు, దూపాటి కీర్తి, ఎం.రమణానాయక్, కె.లోకేష్‌లు 87 శాతం వరకు మార్కులు సాధించడం జరిగిందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ప్రేమ్‌చంద్, కోశాధికారి డాక్టర్ అన్నపూర్ణమ్మ, జాయింట్ సెక్రటరీ పి.శ్రీనివాసప్రసాద్, ప్రిన్సిపాల్ మేజర్ జి.వెంకటేశ్వరరావులు విద్యార్థులను అభినందించారు.

# జెడ్పీ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ తయారు చేసే విధానం గురించి శిక్షణ ఇచ్చారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా డిప్యూటీ డిఈవో ఈ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే విధంగా బాలలు ప్రాజెక్టులను తయారు చేయనున్నారు. శాస్త్రవేత్తలుగా బాలలు ఎదగాలన్నారు. విద్యార్థులు తయారు చేసే ప్రాజెక్ట్ ద్వారా జాతీయ స్థాయిలో పల్నాడుకు గుర్తింపు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాసరావు, జిసిడిఓ రేవతి, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ సీతారామయ్య, రిసోర్స్ పర్సన్ నాగేశ్వరరావు, అప్పారావు, రాజశేఖర్ పాల్గొన్నారు.




# నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ (ఐఏఎస్) గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఐఏఎస్ కల్పశ్రీ శిక్షణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ బాధ్యతలను స్వీకరించారు. ఆమె రెండు వారాల పాటు కమిషనర్ హోదాలో శిక్షణ పొందుతారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం తదితర అంశాలు శిక్షణలో భాగంగా ఉన్నాయి. పురపాలక సంఘ పరిధిలో పర్యవేక్షణ, పరిపాలన, వ్యవహారాల బాధ్యతను ఐఏఎస్ కల్పశ్రీ ప్రత్యక్షంగా తెలుసుకోనున్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఆర్ఎంపి నబీషా మృతి

**రొంపిచర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఆర్ఎంపి నబీషా గురువారం మృతిచెందారు. ఈ సందర్భంగా వివరాలను స్థానికులు తెలియజేశారు. మండలంలోని కర్లకుంట గ్రామంలో ఆర్ఎంపిగా నబీషా సేవలందిస్తున్నారు. అందరికీ ఆయన సుపరిచితులు. 38 సంవత్సరాలు ఉన్న నబీషా వ్యక్తిగత పనుల నిమిత్తం రొంపిచర్లకు వచ్చి తిరిగి కర్లకుంట గ్రామానికి వెళ్తున్నారు. అద్దంకి - నార్కెట్‌పల్లి రహదారిపై నబీషా బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా నరసరావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మాతాశ్రీ హాస్పటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని పాలపాడు గ్రామానికి చెందిన చెన్నయ్యకు పట్టణంలోని మాతాశ్రీ హాస్పటల్‌లో ఛైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డి అరుదైన శస్త్ర చికిత్సను చేశారు. వైద్యశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి వివరాలను తెలియజేశారు. సుమారు 50 సంవత్సరాల వయస్సు కలిగిన చెన్నయ్య అనుకోకుండా ఆల్కాహాల్‌లో యాసిడ్ కలుపుకొని తాగాడు. దీంతో పొట్ట నుంచి చిన్నప్రేగుకు వెళ్ళే దారి మూసుకుపోయింది. ఆహారం ఏది తీసుకున్నా బయటకు రావడం, వాంతులు కావడం జరుగుతుంది. దాదాపు 30 రోజులకు పైగానే ఈ సమస్య పరిష్కారం కోసం వివిధ వైద్యశాలలను చెన్నయ్య సంప్రదించారు. మాతాశ్రీ హాస్పటల్‌లో డాక్టర్ రామచంద్రారెడ్డిని చెన్నయ్య కుటుంబసభ్యులు సంప్రదించారు. సమస్యను తక్షణమే గుర్తించిన ఆయన రెండు రోజుల పాటు ప్రత్యేక పరిశీలనలో ఉంచారు. ల్యాప్రోస్కోపి ద్వారా సర్జరీ చేశారు. శస్త్ర చికిత్స అనంతరం చెన్నయ్య పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని డాక్టర్ రామచంద్రారెడ్డి తెలియజేశారు.





# గిరిజన మహిళల జీవనోపాధికి..

**కుంబయాని మధ్యప్రదేశ్‌లోని నీమ్‌ఖేడ్ గ్రామ ప్రజలు దేవాలయంలా భావిస్తారు. మహిళలకు ఆర్థిక కష్టాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షించిన సామాజిక భవనమిది. దీన్ని ప్రారంభించింది నివేదితా బెనర్జీ. వేల మంది గిరిజన మహిళల జీవనోపాధికి కారణమయిన నివేదిత మనోగతమిది.**

మాది దేవాస్ జిల్లా. ఢిల్లీ జెఎన్‌టియూలో చదువుకున్నా. విద్యార్థినిగా ఉన్నప్పుడే మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేదాన్ని. చదువు పూర్తై బయటికి వచ్చాకా. 20 మంది స్నేహితులం కలిసి సామాజ్ ప్రగతి సహయోగ్‌ను (ఎస్‌పిఎస్) స్థాపించాం. 'నర్మదా బచావో' ఉద్యమం జరుగుతున్న రోజులవి. నీటి నిల్వవలు, నదుల సంరక్షణ వంటి వాటిపై ఊరూరా తిరిగి ప్రచారం చేసే వాళ్లం. ఆ క్రమంలోనే నీమ్‌ఖేడ్‌ను సందర్శించాం. అక్కడ మహిళల దుస్థితి చూసి నిద్ర పట్టలేదు. ఇంటికి వెళ్లినా అదే ఆలోచన. వాళ్లకు పనులు లేవు. కూలికి వెళ్తే యజమానులు అసభ్యంగా ప్రవర్తించేవారు. అన్నిటిని ఓర్చుకుని రోజంతా కష్టపడితే రూ.14 కూలీ. వ్యసనాలకు బానిసలై మద్యం కోసం ఆడవారిని అంగట్లో అమ్మడానికి సిద్ధమైన మగ వారిని చూశా.

**ఉపాధి చూపించాలని..**

మహిళలకు ఆ దుస్థితి నుంచి బయట పడేయాలను కున్నా. ఏం చేయాలి. నేనేం చేయ గలను? ఇలా ఆలోచిస్తున్నప్పుడే ఒక రోజు కొంతమంది మా ఇంటికి వచ్చారు. పాత, చినిగి పోయిన బట్టలను ఉపయోగించి ప్యాచ్‌వర్క్‌తో కుట్టిన కుషన్లు, బెడ్‌షీట్లు చూపించారు. వారికి ఒక కుట్టు మెషిన్ ఇప్పించమని కోరారు. అప్పుడే ఒక ఆలోచన తట్టింది. దీన్నే వ్యాపారంగా మలచి వారికి ఒక దారి చూపించాలని. అనుకున్నదే తడవుగా మూడు మెషిన్లను అద్దెకు తీసుకున్నాను. ఢిల్లీలో నా స్నేహితుల దగ్గర నుంచి వస్త్రాలు, దారాలు రప్పించాను. మూడు నెలలు శిక్షణ ఇచ్చాం. నలుగురు కాస్తా 20 మందిగా మారారు.

**రాళ్లతో కొట్టారు...** పేదరికం, ఆకలి బాధలు ఉన్నా ఆడవారు బయటికి వచ్చి పనిచేయడానికి చాలా మంది ఒప్పుకోలేదు. వాళ్లని మేం తప్పు దోవ పట్టిస్తున్నామటూ మాపై దాడులకు దిగారు. రాళ్లతో కొట్టారు. వారందరికీ అర్థమయ్యేట్లు చెప్పేవాళ్లం. వీరు చేస్తున్న పనిపట్ల అవగాహన కల్పించాం. మూడు నెలల శ్రమ తర్వాత ప్యాచ్‌వర్క్‌తో అమెరికాకూ ఎగుమతులు ప్రారంభించాం. కుంబయాలో పనిచేసిన మహిళలకు రోజుకు రూ.100 వేతనం వచ్చేది. వీళ్లనే ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు 100 గ్రామాల ప్రజలు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. సంవత్సరంలో 300 రోజులు ఇక్కడ పనిని కల్పిస్తున్నాం. ఎంత పని చేస్తే అంత ఆదాయం. ప్యాచ్‌వర్క్‌తో డ్రెస్‌లూ డిజైన్ చేస్తున్నాం. వస్త్రాల వ్యర్థాలు లేకుండా ప్రతిదీ ఇక్కడ వినియోగిస్తాం. వాటితోనూ దుస్తులు కుట్టడం మా సంస్థ ప్రత్యేకత. ❑



# పాలిచ్చే తల్లులకు తగు జాగ్రత్తలు అవసరం

**పసి పిల్లలకు తల్లిపాలే ప్రాణాధారం అన్న విషయం తెలిసిందే. అందుకే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి సంవత్సరం లేదా సంవత్సరంన్నర వయసొచ్చేదాకా తల్లులు పాలిస్తూనే ఉంటారు. ఇది కేవలం బిడ్డకే కాదు.. తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిది. అయితే ఈ సమయంలో తల్లి చేసే కొన్ని పనులు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు.. చిన్న చిన్న అనారోగ్యాలకే మాత్రలు మింగడం, చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం.. వంటి వాటివల్ల చిన్నారులకూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే పాలిచ్చే తల్లులు కొన్ని అంశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ఇటు తల్లికీ, అటు పాపాయికీ.. ఇద్దరికీ మంచిది. మరి , బ్రెస్ట్ ఫీడింగ్ మదర్స్ ఏయే విషయాల్లో జాగ్రత్త వహించాలో తెలుసుకుందాం..**

**ఆ మాత్రలు వద్దు...** బిడ్డకు పాలిస్తున్నంత కాలం మరోసారి గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది చాలామంది తల్లుల భావన. అయితే ఇది వంద శాతం నిజం కాదంటున్నారు నిపుణులు. దీంతో కొంతమంది మహిళలు ఈ సమయంలో గర్భనిరోధక మాత్రల్ని ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో గర్భనిరోధక మాత్రలు వేసుకోవడం వల్ల ఇవి పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పాల ఉత్పత్తి ఆగిపోయే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి ఈ సమయంలో గర్భం ధరించకుండా ఉండాలంటే ఇలాంటి మాత్రలు ఉపయోగించడానికి బదులుగా ఇతర పద్ధతుల్ని పాటించడం మంచిది.

**నిర్ణీత వ్యవధిలో....** పిల్లలకు ఆకలేసినప్పుడు పాలిద్దాంలే.. ఇపుడేగా వాడు పాలు తాగింది. ఇంకా రెండు మూడు గంటల దాకా పాలివ్వాల్సిన పనే లేదు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా అనుకుంటూ ఉంటారు. కానీ పిల్లలు పుట్టినప్పటి నుంచి వారికి ఆరు నెలల వయసొచ్చే వరకు రోజూ కనీసం పది నుంచి పన్నెండు సార్లు పాలివ్వడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. తద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి బాగా జరుగుతుందని వారి అభిప్రాయం అలాగే ఇలా చేయడం వల్ల చిన్నారులకు అందాల్సిన అన్ని పోషకాలు తల్లిపాల ద్వారా వారికి అందుతాయి.



ఇక్కడ గుర్తుంచ కోవాల్సిన మరో విషయం ఏంటంటే. రాత్రుళ్లు కూడా ప్రతి రెండు గంటలకోసారి బిడ్డకు పాలు పట్టడం తప్పనిసరి. ఎందుకంటే రాత్రంతా పిల్లలకు పాలు పట్టకుండా ఉండడం వల్ల చిన్నారులు ఆకలికి తట్టుకోలేరు. అలాగే తల్లులు కూడా ఎక్కువ సమయం పాలివ్వకుండా ఉండడం వల్ల కొన్నాళ్లకు వారిలో పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పగలులాగే రాత్రుళ్లు కూడా నిర్ణీత వ్యవధిలో తల్లులు బిడ్డలకు పాలివ్వడం మర్చిపోకూడదు.



**ఇవి తింటున్నారా...** గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తర్వాత.. ఇలా ప్రసవమయ్యే దాకా తల్లులు కఠినమైన ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి. హమ్మయ్య.. బిడ్డ పుట్టింది. ఇక ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అనుకొని చేతులు దులిపేసుకుంటే పొరపడ్డట్లే, ఎందుకంటే నిజానికి ప్రసవానంతరం అనుసరించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరింత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమయంలో మరిన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా చాక్లెట్లు, బిస్కట్లు, స్వీట్లు, శీతల పానీయాలు.. మొదలైన వాటిని బాగా తగ్గించాలి. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్, చక్కెరలు తల్లుల్లో పాల ఉత్పత్తిని తగ్గిస్తాయి. అలాగే పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల వారికీ దగ్గు, జలుబు , జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పిల్లలకు పాలివ్వడం ఆపే వరకు తల్లులు ఇలాంటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**చిన్న చిన్న సమస్యలకు...** కొంతమంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అది గర్భం ధరించిన సమయంలో, ప్రసవం తర్వాత కూడా అలాగే కొనసాగుతుంది. దీంతో వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర పరిణామాల వల్ల వారు త్వరగా జబ్బు పడే అవకాశాలుంటాయి. మరి, వీటి బారి నుంచి బయటపడడానికి వారే స్వయంగా ఏవో ఒక మాత్రలు వేసుకుంటూ ఉంటారు. ఇలాంటి మందుల వల్ల పాల గ్రంథులు కుచించుకుపోయి పాల ఉత్పత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. తద్వారా బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి కాకపోగా.. పాపాయికి లేనిపోని ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశాలుంటాయి. కాబట్టి తల్లులు ఏ చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడినా.. దానికి స్వయంగా మందులు తీసుకోవడం కాకుండా. ఓసారి సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారు సూచించిన మందులు వేసుకోవడమే తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**ఒత్తిడి అనర్థదాయకం...** బిడ్డకు జన్మనిచ్చిన తల్లుల్లో ఒత్తిడి, ఆందోలనలు సహజం. ఓవైపు బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూనే.. మరోవైపు ఇతర పనుల్ని చక్కబెట్టుకోవాలి. వీటితో పాటు సిజేరియన్ అయిన తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. వీటిన్నింటినీ తట్టుకొని ముందుకు సాగాలంటే చాలా ఓపిక అవసరం. కానీ కొందరు మహిళలు ఏకకాలంలో ఇవన్నీ నిర్వర్తించుకోవడానికి తెగ ఇబ్బంది పడిపోతూ టెన్షన్‌కి గురవుతుంటారు. కానీ ఇలా బిడ్డకు పాలిచ్చే సమయంలో ఒత్తిడికి గురవడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతుందనేది వారి అభిప్రాయం. ఇలా పిల్లలకు సరైన మొత్తంలో తల్లిపాలు అందకపోవడం వల్ల వారి ఎదుగుదలకు అవసరమైన పోషకాలూ లభించకుండా పోతాయి.



కాబట్టి ఇలాంటి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళనలకు గురికాకుండా నిరంతరం మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం నచ్చిన పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, ధ్యానం చిన్న చిన్న వ్యాయామాలు..ఇలా వయసుకు నచ్చిన పనులతో ఆనందంగా ముందుకు సాగాలి. పాలిచ్చే తల్లులు ఎలాంటి విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలో! మరి, మీరూ ఇవన్నీ పాటించి ఇటు మీ ఆరోగ్యాన్ని అటు మీ పాపాయి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటారు కదూ ! ❑

# పొట్ట తగ్గాలంటే ఇవి..



**వ్యాయామం చేయకపోవడం,** జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు. .కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.



**ఓట్స్..** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్ కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**గుడ్డు....** మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోసిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



**బాదం., పండ్లు ..** మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు బెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర నట్స్ పండ్లు కూడా తినాలి. ❑

# ఆన్‌లైన్‌లో ఫౌండేషన్ కొంటున్నారా ..

**షాపింగ్ చేసేటప్పుడు ముఖ ఛాయకు సరిపడే ఫౌండేషన్ ను చెక్ చేసుకొని మరీ కొనుక్కో వచ్చు.** ఆన్‌లైన్‌లో ఆ అవకాశం ఉండదు. అది సరిపడక పోతే శ్రమ, కొన్ని సార్లు డబ్బు వృథా. కాబట్టి.. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక. ఇదిచర్మాన్ని తేమగా ఉంచుతుంది. జిడ్డు చర్మం వారు మ్యాటిఫైయింగ్ లేదా పౌడర్ తరహాది తీసుకొంటే మేకప్‌ను ఎక్కువసేపు తాజాగా ఉంచుతుంది. కొందరికి మొటిమల సమస్య ఉంటుంది. వారికి మైల్డ్ మినరల్ బేస్ట్ ఫార్ములేషన్స్ అయితే ముఖం నునుపుగా కనిపించేలా చేస్తాయి. పరిశీలించి.. ప్రస్తుతం పలు సౌందర్య సాధనాల సంస్థలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే వినియోగదారులకు వర్చువల్ ట్రై-ఆన్ సర్వీస్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ప్రత్యేక సాంకేతికత ద్వారా చర్మవర్ణం తీరులను గుర్తించి తగిన షేడ్స్‌ను ఎంపికచేసి మరీ సూచిస్తున్నాయి. ఈ సౌకర్యాలనూ వినియోగించుకోవచ్చు. ముఖానికి నప్పితే సరిపోదు నాణ్యతకు కూడా పెద్దపీట వేయడం మంచిది. ఉత్పత్తులను ఎంపిక చేసుకొనేముందు వాటి రివ్యూలను పరిశీలించాలి. అలాగే రసాయనరహితమైన వాటిని ఎంచుకొంటే ముఖచర్మం ఎటువంటి చెడు ప్రభావానికీ లోను కాకుండా సంరక్షించుకో వచ్చు. ❑




## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# జొన్న దోసె..



**కావలసినవి :** మినపప్పు-కప్పు, జొన్నపిండి-3 కప్పులు, అటుకులు - పావుకప్పు, మెంతులు-పావుటీస్పూన్, ఉప్పు-అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి - టీ స్పూన్‌లు.

**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటలు సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు, కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్నపిండి, నీరు వేసి బాగా కలపడం కోసంకొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనపప్పు చట్నీ లేదా కొబ్బరి-పచ్చిశనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# మెటబాలిజం రేటు పెంచేద్దామిలా..



ఈ మధ్య ఆరోగ్య ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. ఎక్కువగా చర్చకొచ్చే అంశం మెటబాలిజం. తీసుకునే ఆహారంలోని పోషకాలని శరీరం సమర్థంగా ఉపయోగించుకుని వాటితో మనక్కావాల్సిన శక్తిని అందించడమే మెటబాలిజం మారిన జీవనశైలితో చాలామందిలో ఇది మందగిస్తోంది. దాని ఫలితమే ఊబకాయంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు. ఇది వేగమందుకోవాలంటే..

**తిండి మానొద్దు..** జీవక్రియ రేటు మందగించడానికి ఆహార వేళలు పాటించకపోవడం, పోషకాహారం తీసుకోకపోవడం వంటివీ కారణలే. ముఖ్యంగా ఉదయం అల్పాహారాన్ని దాటేయడం, డైటింగ్ పేరుతో పొట్ట మాడ్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందవు. దాంతో శరీరం తన అవసరాల కోసం కండర కణజాలంలో ఉండే శక్తిని వాడుకుంటుంది. దీనివల్ల మరింత బలహీనమవుతారు. ఈ పరిస్థితి దాటి జీవక్రియా రేటు బాగుండాలంటే.. ఆకుకూరలూ, కాయగూరలూ, పండ్లూ, గుడ్లు, చేపలూ, నట్స్, చిరు, తృణ ధాన్యాలు.. ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి.

**నీళ్లూ తాగాలి..** శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి జీవక్రియని వేగవంతం చేయడంలో నీటిది కీలకపాత్ర రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్ల తాగగలిగితే అవయవాలన్నీ వాటి విధుల్ని అవి సక్రమంగా నిర్వర్తిస్తాయి. నిద్రా ముఖ్యమే.. రోజుకి ఎన్ని గంటలు నిద్రపోతున్నారు. ఎంత గాఢంగా కునుకు తీస్తున్నారు వంటివీ మెటబాలిజం రేటు హెచ్చు తగ్గులపై ప్రభావం చూపేవే. అందుకే నిద్రవేళల్ని పాటించాలి. షిఫ్టుల్లో పనిచేస్తుంటే కనీసం ఎనిమిదిగంటల తప్పనిసరి నిద్ర అవసరమనే విషయం మరిచిపోవద్దు. ఫలితంగా ఒత్తిడి దరిచేరదు. శరీర వ్యవస్థా సరిగా పని చేస్తుంది.

**శ్రమ ఉంటేనే..** అవయవాలన్నీ సరిగా పనిచేయాలంటే వ్యాయామం తప్పనిసరి కానీ, మారిన జీవనశైలితో ఎక్కువ సేపు కూర్చుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. దీంతో మన శరీరంలో కొవ్వు కరిగించే ఏంజైమ్‌లు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రోజూ కనీసం నలభై ఐదు నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. అప్పుడు ఆహారం సరిగా జీర్ణమవడమే కాదు అదనంగా కొవ్వూ చేరదు. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు.కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑



ఆధ్యాత్మికం

# పట్నాయక్‌కు మోడీఫోన్

## అవిశ్వాసం, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై బిజెపికి బిజెడి మద్దతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు అధికారపక్షం నడుంబిగించింది. ఇప్పటివరకూ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని, సమగ్రచర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షం ఏ రూల్ కింద అయినా చర్చకు సిద్ధమేనని ప్రకటించడం కొంత ఊరటనిచ్చింది. అయితే మణిపూర్‌సమస్యపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రధానిమోడీ స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులోభాగంగానే తన మిత్రపక్షంగా భావిస్తున్న బిజుజనతాదళ్ అధ్యక్షుడు ఒడిశా సీఎం నవీన్‌పట్నాయక్‌తో సంభాషించారు. అంతేకాకుండా విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికారపక్షానికి మద్దతివ్వాల్సింగా కూడా కోరారని సమాచారం. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానంపరంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని బిజెడి అంగీకరించింది. మోడీతో నవీన్ ఫోన్ సంభాషణలతో మొత్తం సీన్ మారిపోయిందని పరిశీలకులు పేర్కొంటున్నారు. పట్నాయక్ తన పార్టీ సహచరులతో మాట్లాడి మూడు పంక్తులతో కూడిన విప్‌ను జారీచేయాలని ఆదేశించినట్లు సమాచారం. అవిశ్వాసానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి మద్దతుపలకాలని



పట్నాయక్ సూచించారు. అంతేకాకుండా ఢిల్లీ ఆర్డినెన్స్‌కు సైతం ఎన్డీయేకే మద్దతివ్వాలని నిర్ణయించారు. వాస్తవానికి మోడీకి, బిజెడి అధినేతకు మంచి మైత్రీబంధం ఉంది. పార్టీ రాజకీయాలకు అతీతమైన స్నేహం వారిద్దరిమధ్య ఉంది. ఇద్దరూ కూడా అభివృద్ధి కాంక్షించే రాజకీయవేత్తలు కావడం కీలకం. బిజెడి ఇపుడు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌లో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. రాష్ట్రంలో ఈరెండుపార్టీలు కీలక అంశాల్లో భిన్నదృవాలుగా ఉన్నప్పటికీ దేశ రాజకీయాల్లో మాత్రం స్నేహబంధం కొనసాగిస్తున్నాయి. మరోపక్క మణిపూర్ హింసపై చర్చకు పట్టుబడుతుండటంతో అసహనం వ్యక్తంచేసిన స్పీకర్ ఓం బిర్లా సద్దుమణిగేంతవరకూ సభకు రానేరానని తెగేసి చెప్పడంతో వైఎస్ఆర్‌సి ఎంపి మిధున్‌రెడ్డి, బజెపి ఎంపి కిరీట్‌సోలంకిలు ఛైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. ప్రధానమంత్రినుంచి ప్రకటనరావాల్సిందేనని పట్టుబట్టారు. హోంమంత్రి అమిత్‌షా మణిపూర్‌సమస్యపై ప్రకటనకు సిద్ధం కాగాప్రధాని మాత్రమే ప్రకటన చేయాలని వారుపట్టుబట్టారు. మధ్యాహ్నం వరకూ మిధున్‌రెడ్డి స్పీకర్‌గా వ్యవహరించగా భోజనవిరామం తర్వాత సోలంకి సభను కొనసాగించారు. రెండుసార్లు కూడా అటు బిజెపి, ఇటు ఇండియా కూటమి సభ్యులుపరస్పర నినాదాలతో సభలు హోరెత్తిపోయాయి.



## ఎన్సీపీ చీలికతో కాంగ్రెస్‌కే రానున్న ప్రతిపక్షనేత పదవి!

**ముంబయి, ఆగస్టు 3:** మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వేచిచూసే ధోరణిలో ఉంది. అసెంబ్లీలో 45 మంది ఎమ్మెల్యేలతో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష హోదాకోసం పార్టీ వేచిచూడాల్సి వస్తోంది. అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ కాంగ్రెస్ ప్రతినిధి బృందానికి అధికారి కంగానే ఈ సమాచారం అందించారు. ఎన్సీపీలో చీలిక ఉన్నట్లుతనకేమి అధికారిక సమాచారం లేదని, రికార్డుకూడా రాలేదని తనవద్ద ఉన్న రికార్డులప్రకారం ఎన్సీపీ అతిపెద్ద ప్రతిపక్షంగా నిలుస్తోందని చెప్పారు. మొత్తం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 54 మంది ఎమ్మెల్యేలు ఎన్సీపీకి ఉన్నారు. ఈకారణంగా ఎన్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే న్యాయపరమైన సలహాలు పొందుతున్నారు. అంతకుముందురోజు కాంగ్రెస్ రాష్ట్ర బృందం పార్టీ శాసనసభా పక్షనేత బాలాసాహెబ్ తోరట్; మాజీ సీఎం అశోక్‌చవాన్, ముంబయి కాంగ్రెస్ చీఫ్ వర్షా గైక్వాడ్‌లు స్పీకర్‌ను కలిసి పార్టీ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్‌ను ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 45 మంది ఎమ్మెల్యేలతో అతిపెద్ద ప్రతిపక్షంగా ఉందని, అజిత్‌పవార్ ప్రభుత్వంలో చేరిన తర్వాత ఆపదవి అప్పటినుంచి ఖాళీగానే ఉందని ప్రస్తావించారు. అయితే ఇదే విషయమై స్పీకర్ నర్వేకర్ అడ్వకేట్‌జనరల్‌ను సంప్రదించాలని, అలాగే తమ పార్టీ సీనియర్లతోకూడా చర్చించి న్యాయపరంగా సలహా తీసుకున్నతర్వాత ప్రతిపక్ష నేత నియామకలేఖను అందించాలని నిర్ణయించినట్లు తేలింది. బిజెపి ఏదీ కూడా అంత సులువుగా తమకు ఇవ్వదని మాకు తెలుసని, అంతకు ముందు ప్రతిపక్షనేత పేరు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ జాప్యంచేస్తోందని అన్నారని, ఇపుడు మేం పేరును కూడా ఇచ్చామని, స్పీకర్ తమకు ఇచ్చే లేఖపైనే కసరత్తులుచేస్తున్నారని, మాకు న్యాయ పరంగాను, చట్టపరంగాను ప్రతిపక్షనేతహోదా పొందే అవకాశం ఉందని పార్టీ నేతలు చెపుతున్నారు. స్పీకర్ సత్వ ర నిర్ణయం ప్రకటించకపోతే తాము న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించక తప్పదని అన్నారు. ఒకే పార్టీ అటు ప్రతిపక్షంలోను, ప్రభు త్వం లోనూ ఎలా కొనసాగుతుందని కాంగ్రెస నేతలు ప్రశ్నించారు. తమకు ఎన్సీపీనుంచి ఇప్పటికే ఇమెయిల్ అందిందని, కాంగ్రెస్‌కు ప్రతిపక్ష నేత పదవి ఇచ్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపిందని పిసిసి చీఫ్ తోరట్ చెప్పారు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపి ప్రభుత్వంలో ఉందని, మరో వర్గం ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం తమకు లేఖ ఇచ్చిందని అన్నారు. స్పీకర్‌కు ఇపుడున్న అభ్యంతరాలేమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా స్పీకర్ వ్యవహరిస్తారనే నమ్మకంతోఉన్నట్లు తోరట్ చెప్పారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలో మొదటిసారి స్పీకర్‌కు చిక్కుసమస్య ఎదుర యింది. ఒకే పార్టీ అధికారం, ప్రతిపక్షంలో ఉన్న పుడు ప్రతిపక్షనేత హోదాకు నాయకులను నియ మించడం తలకుమించిన భారంగానే పరిణమిస్తోంది.

## హర్యానాలో ఘర్షణలు

### త్రుటిలో తప్పించుకున్న జడ్జి, మూడేళ్ల కుమార్తె

**గురుగావ్, ఆగస్టు 3:** రెండు వర్గాల మధ్య హింస చెలరేగడంతో హర్యానాలో నూహ్ జిల్లాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో హర్యానాకు చెందిన ఓ జడ్జి, ఆమె మూడేళ్ల కుమార్తె త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించి దాఖలైన ఎఫ్ఐఆర్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సోమవారం ఘర్షణలు చోటు చేసుకున్న సమయంలో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జస్టిస్ అంజలి జైన్, ఆమె మూడేళ్ల కుమార్తె ప్రయాణిస్తున్న కారుపై అల్లరిమూక దాడి చేసింది. తొలుత రాళ్లతో దాడి చేసి తర్వాత కారుకు నిప్పంటించారు. అప్పుడు కారులో జడ్జితో పాటు కొందరు సిబ్బంది కూడా ఉన్నారు. వారంతా కారు దిగి నూహ్‌లోని పాత బస్టాండ్‌కు వెళ్లి ప్రాణాలు దక్కించుకున్నారు. తర్వాత వారిని కొందరు న్యాయవాదులు వచ్చి రక్షించారు. తెల్లారి వెళ్లి కారును చూడగా అది పూర్తిగా దహనమై కనిపించింది. ఈ ఘటనపై కోర్టు సిబ్బంది గుర్తుతెలియని దుండగులపై కేసు పెట్టారు. ప్రస్తుతం నూహ్‌లో కర్ఫ్యూ అమల్లో ఉంది. ఇంటర్నెట్‌పై ఆంక్షలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ పరిస్థితులు పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేదు. బుధవారం రాత్రి కొందరు దుండగులు రెండు ప్రార్థనా మందిరాలపై బాంబులు విసిరారు.

దాంతో ఆ మందిరాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని గురువారం పోలీసులు తెలిపారు. అలాగే కొన్ని చోట్ల గోదాములు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. నూహ్‌లో వరుసగా నాలుగో రోజు కర్ఫ్యూ అమల్లో ఉండడంతో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంక్షలను సడలించారు. నూహ్ జిల్లాలో మొదలైన ఘర్షణలు గురుగావ్ సహా చుట్టుపక్కల ప్రాంతాలపై ప్రభావం చూపడంతో ఢిల్లీలో భద్రతను పెంచారు. ఈ పరిస్థితులపై అమెరికా స్పందించింది. శాంతికి పిలుపునిచ్చింది. దీనివల్ల తమ దేశ పౌరులపై ప్రభావం పడిందా అనే దానిపై ఎలాంటి సమాచారం లేదని అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు.



## స్పీకరే ఈ సభకు సంరక్షకుడు ఆయన్ను రమ్మనండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉభయ సభలను మణిపుర్ అంశం కుదిపేస్తోంది. ఆ రాష్ట్రంలో ఘర్షణలపై గురువారం కూడా విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మణిపుర్ అంశంపై చర్చను ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన మార్గాలపై మాట్లాడేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం అవుదామని రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభ్యులను కోరారు. దానిపై సభ విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. అప్పటి వరకు సభను వాయిదా వేయాలని కోరారు. అలాగే మణిపుర్‌పై చర్చ విషయంలో ఛైర్మన్ ఎందుకు ప్రధానిని కాపాడుతున్నారని ఖర్గే ప్రశ్నించారు. నేను ఎవరిని రక్షించాల్సిన అవసరం లేదు. రాజ్యాంగాన్ని సభ్యుల హక్కులను కాపాడటమే నా విధి. మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు అని ఛైర్మన్ ఘాటుగా బదులిచ్చారు. లోక్‌సభ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష ఎంపిల తీరుపై అసంతృప్తితో ఉన్న స్పీకర్ ఓం బిర్లా సభకు హాజరుకావడం లేదు. ఆయన రాకపోవడంతో నిన్న, నేడు ఆ బాధ్యతలను ఇతర సీనియర్ ఎంపిలు నిర్వరిస్తున్నారు. తాజాగా రాజేంద్ర అగర్వాల్ దిగువ సభను నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనకు కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి ఓ అభ్యర్ధన చేశారు. ఓం బిర్లా సభకు వచ్చేలా చూడాలని రాజేంద్ర అగర్వాల్‌ను కోరారు. ఆయనే ఈ సభకు సంరక్షకుడని అన్నారు. దీనిపై అగర్వాల్ స్పందించారు. మీ అభ్యర్ధనను ఆయనకు వెల్లడిస్తాను అని చెప్పారు.

## అయోధ్య మందిర ప్రారంభోత్సవానికి ఐదులక్షలమంది భక్తులు

### పదివేలమందికి ఆహ్వానాలు, ఐదువేలమంది సాధువులు, మఠాధిపతుల రాక

**అయోధ్య, ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం, బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయోధ్య రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహాలనుప్రతిష్ఠించే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు మందిరట్రస్టు ఏర్పాట్లు చేస్తోంది. సుమారు ఐదు లక్షలమంది భక్తులు హాజరయ్యేందుకు వీలుగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పదివేలమందికి ఆహ్వానాలు పంపించారు. ప్రధానిమోడీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ సంప్రోక్షణ ఈ పవిత్ర మందిరంలో జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి 15, 24 తేదీల్లో ఈ కార్యక్రమాలు భారీ ఎత్తున ట్రస్టు నిర్వహించనున్నది. దేశవ్యాప్తంగా ఐదువేలమంది సాధువులు, మఠాధిపతులను కూడా ఆహ్వానించింది. ఆహారం, మంచినీరు, వైద్యసేవలు, మరుగుదొడ్లు వంటి వాటిని కూడా నిరిక్మస్తోంది. ప్రధాన మందిరానికి రెండు కిలోమీటర్లపరిధిలో వీటన్నింటినీ ఏర్పాటుచేస్తోంది. దీనివల్ల భక్తులు ఎక్కువదూరం నడిచివెళ్లే భారం ఉండదు. అయోధ్య మందిరం ఓపక్క భారీ ఎత్తున ప్రారంభోత్సవానికి వస్తుంటే బదౌన్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎంపిగా ఉన్న సంఘమిత్ర మౌర్య తన తండ్రినుంచే చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆమె తండ్రి స్వామిప్రసాద్‌మౌర్య పార్టీ మారి ఎస్పీలో చేరారు. అంతేకాకుండా మతపరమైన వివాదాస్పద వ్యాఖ్యలతో ఇపుడు కుమార్తెను ఇరుకున పెడుతున్నారు. ఇందుకోసం ఇపుడు తన తండ్రిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇందుకోసం పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే స్వామిప్రసాద్‌మౌర్యను పార్టీలోకి తెచ్చేందుకు ఆమె సిద్ధంగా ఉంది.



జ్ఞానవాపి కోర్టు వివాదం, హర్యానా మతపరమైన హింసాకాండలనేపథ్యంలో ఇపుడు పరిస్థితులు మతపరంగా ఉద్రిక్తతలతో నిండి ఉన్నాయి. ఇదే సమయంలో సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ తన పార్టీ అధికార ప్రతినిధులను టివిచర్చల్లో ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని సంయమనం పాటించాలని సూచించారు. ఇప్పటికే స్వామిప్రసాద్‌మౌర్య బదరినాద్ మందిరాన్ని అప్పటికే అక్కడ ఉన్న బౌద్ధమందిరాన్ని కూల్చివేసి నిర్మించారని వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అయితే ఈ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని సమాజ్‌వాది స్పష్టంచేయడంతో కొంతమేర ఉద్రిక్తతలు వివాదాలు తగ్గాయి. ఇపుడు అయోధ్యపరంగా కూడా సంయమనం పాటించడమే మంచిదని అఖిలేష్ తన పార్టీ నేతలకు సైతం సూచిస్తున్నట్లు సమాచారం.

## జ్ఞానవాపి మసీదులో సర్వే కొనసాగించండి: హైకోర్టు



**అలహాబాద్, ఆగస్టు 3:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. మసీదు ఆవరణలో సర్వే కొనసాగించేందుకు భారత పురావస్తు శాఖకు అనుమతినిచ్చింది. ఈ మేరకు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. న్యాయ ప్రయోజనాల కోసం శాస్త్రీయ సర్వే చేపట్టడం అవసరమని తీర్పు వెలువరిస్తూ కోర్టు వ్యాఖ్యానించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి జిల్లా కోర్టు జులై 21న తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం జులై 24న సర్వే ప్రారంభించింది. దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సర్వేపై రెండు రోజుల పాటు స్టే విధించింది. వారణాసి కోర్టు తీర్పుపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎఎస్ఐ సర్వేపై స్టే విధించి తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. తక్షణమే సర్వే ప్రారంభించేందుకు ఎఎస్ఐకి అనుమతినిచ్చింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం నుంచి మళ్లీ మసీదు ప్రాంగణంలో ఎఎస్ఐ బృందం సర్వేను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించ తేల్చాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు.

దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వాజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డైటింగ్, ఇతర పద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. ఇప్పుడు ఈ ఉత్తర్వులను హైకోర్టు కూడా సమర్థించింది.



## నవరత్నాల సరసన 14వ రత్నంగా ఓఎన్‌జీసీ విదేశ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ సంస్థను కేటగిరి 1 మినీరత్న నుంచి నవరత్న హోదా కల్పించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో మొత్తం నవరత్న సంస్థల సంఖ్య 14కి చేరింది. ఓఎన్‌జీసీ విదేశ్ కేంద్ర పెట్రోలియం, సహజవాయుశాఖ, అధీనంలో పనిచేస్తోంది. తాజాగా నవరత్న హోదా పొందడంతో సంస్థలో పెట్టుబడి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, ఇతర ఆర్థిక నిర్ణయాల విషయంలో సంస్థకు మరింత స్వయంప్రతిపత్తి ఉంటుంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఓఎన్‌జీసి విదేశ్ లిమిటెడ్ సంస్థను నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌గా గుర్తించేందుకు ఆమోదం తెలిపారు అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ట్విటర్‌లో పేర్కొంది. ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ వార్షిక టర్నోవర్ రూ.11,676 కోట్లు కాగా 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.1700 కోట్లు లాభాలు గడించింది. ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థకు నవరత్న హోదా దక్కాలంటే మినీరత్న హోదా కలిగి ఉండి కనీసం నలుగురు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఉండాలి. అంతేకాకుండా సంస్థ నికర విలువ, లాభాలు, ఉత్పత్తి విలువ, సేవల విలువ, మూలధన ఉపాధి, తరుగుదల, వడ్డీ, పన్నులు చెల్లించక ముందు లాభమెంత? తదితర అంశాలపై 60 శాతంపైగా స్కోరు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్ తదితర 13 నవరత్న సంస్థలు ఉన్నాయి. తాజాగా ఓఎన్‌జీసీ విదేశ్‌కు 14 సంస్థగా నవరత్నలో చోటు దక్కింది.

## ఉల్లిగడ్డల వాసనతో వెనక్కి వచ్చిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్!

**కోచి, ఆగస్టు 3:** ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఉల్లిగడ్డల కంపు దట్టించి కొట్టడంతో ప్రయాణీకులు అసహనం ప్రకటించారు. దీనితో షార్జాకు వెళ్లే ఎయిరిండియా విమానం కోచిలో ల్యాండింగ్ కావాల్సి వచ్చింది. షార్జాకు వెళ్లే విమానంలో మొత్తం 175 మందిప్రయాణీకులున్నారు. కార్గో ప్రాంతంలో ఒక బాక్సులో ఘాటైన ఉల్లి గడ్డలను ఉంచినట్లు తేలింది. ముందురోజురాత్రి కోచినుంచి షార్జాకు విమానం టేకాఫ్ అయింది. అయితేప్రయాణీకులు ఒకవిధమైన పొగవాసన, ఉల్లిగడ్డల వాసన వస్తోందని ఫిర్యాదులుచేసారు. ఆ తర్వాత మరికొందరు ప్రయాణీకులు ఇదే విధంగా ఫిర్యాదులుచేసారు. దీనితో కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విధిలేక దింపాల్సి వచ్చింది. ఇంజనీరింగ్ బృందం మొత్తం విమానాన్ని తనిఖీచేసారు. ప్రాథమికంగా ఎలాంటి పొగవస్తున్న సందర్భాలు లేవని సాంకేతిక లోపాలు లేవని గుర్తించారు. విమానంలో ఉల్లిగడ్డలు లేదా ఇతర కూరగాయాల ఉత్పత్తులను రవాణాచేస్తున్నారని, బహుశా వీటినుంచే ఆ దుర్వాసన వచ్చి ఉంటుందని నిర్ధారించారు. విమానం నుంచి దుర్గంధం వస్తోందన్న ఫిర్యాదురావడంతో ముందస్తు భద్రతకోసం విమానాన్ని వెనక్కి తీసుకురావాలిస వచ్చిందని అధికారులు తెలిపారు. విమానంలోనే ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుర్ఘుల్నదాన్ మాట్లాడుతూ ప్రయాణీకుల్లోనే కొంత సందిగ్ధత నెలకొన్నదని అయితే విమానం మాత్రం సురక్షితంగా ల్యాండ్ అయిందన్నారు. ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని చెప్పిన ఎయిర్ ఇండియా మరొక విమానంలోప్రయాణీకులందరినీ షార్జాకు తీసుకువెళ్లింది. ఉదయం 5.14 గంటలకు ఈ విమానం బయలుదేరింది.

మధ్యప్రాచ్యప్రాంతాలకు వెళూతూ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కూరగాయాలు,పండ్లు, పువ్వులు భారీ ఎత్తున కార్గో ప్రాంతంనుంచి రవాణాచేస్తుంది. ఈ ఉత్పత్తుల రవాణవల్ల కూడా సంస్థకు రాబడులుంటాయి. కేవలం ప్రయాణీకులనే కాకుండా రైతులనుంచి వచ్చే ఉత్పత్తులను గల్ఫ్‌దేశాలకు తీసుకువెళతామని ఎయిరిండియా ప్రకటించింది.

## మణిపూర్‌లో సామూహిక ఖననంపై హైకోర్టు స్టే - కర్ఫ్యూ పొడిగింపు

**ఇంఫాల్, ఆగస్టు3:** మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లో మృతి చెందిన 35 మంది మృతదేహాలను ఖననం చేసేందుకు గురువారం కుకీ, జోమి వర్గానికి చెందిన గిరిజన నాయకుల ఫోరం సిద్ధమైంది. అయితే దీనిపై మణిపూర్ హైకోర్టు స్టే విధించింది. సామూహిక ఖననానికి నిర్దేశించిన ప్రాంతంలో యధాస్థితిని కొనసాగించాలని హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభ్యర్థన మేరకు అయిదు రోజులపాటు మృతదేహాల ఖననం ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఐటిఎల్ఎఫ్



ప్రకటించింది. తాజా పరిస్థితులపై మా వర్గం వారితో చర్చించాం. కేంద్ర హోం శాఖ అభ్యర్థన మేరకు మృతదేహాల ఖననాన్ని అయిదు రోజుల వాయిదా వేయాలని నిర్ణయించాం. మృతదేహాలను ఖననం చేసేందుకు మేం ఎంచుకున్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. మిజోరం సిఎం సైతం ఇదే విషయంపై మమ్మల్ని అభ్యర్థించారు. ఈ విషయమై అయిదు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచాం అని ఐటిఎల్ఎఫ్ తెలిపింది. అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లా హవోలై ఖోపి ప్రాంతంలో గత మూడు నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లలో మరణించిన కుకీ, జోమి వర్గానికి చెందిన 35 మందిని సామూహిక ఖననం చేయనున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. దీంతో ఆ వర్గానికి చెందిన ప్రజలు హవోలై ఖోపికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చురాచంద్‌పుర్, బిష్ణుపుర్ జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించింది. బిష్ణుపుర్ జిల్లాలో భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి సామూహిక ఖననం చేసే ప్రాంతానికి చేరుకునేందుకు స్థానికులు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కర్ఫ్యూను తిరిగి అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.



## 78 యేళ్ల వయసులో స్కూల్‌కు, యూనిఫాంతో 3 కి.మీ. నడుచుకుంటూ..

**ఐజ్వాల్, ఆగస్టు 3:** వయసు అయిపోయింది. హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. కుటుంబ పరిస్థితులను బట్టి ఏమైనా పని చేసుకోవచ్చు. కానీ మిజోరంకి చెందిన 78 ఏళ్ల వృద్ధుడి జీవన యానం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. మిజో రంలోని చంపై జిల్లా హ్రుయికాన్ గ్రామానికి చెందిన లాల్రింగ్‌తర 1945లో జన్మించాడు. చిన్నతనంలో తండ్రి చనిపో వడంతో కుటుంబభారమంతా తల్లి మీదే పడింది. ఒక్కడే సంతానం కావడంతో ఇంట్లో కష్టాలు చూడలేక తన తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. దాంతో అతని చదువు మధ్యలోనే ఆగిపోయింది. మాతృభాషలో చదవడం, రాయడం రావడంతో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇంగ్లీషు నేర్చుకోవాలనే ఆసక్తితో పాఠశాలకు వెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అందరి పిల్లలతో పాటు యూని ఫాంతో బ్యాగ్ వేసుకుని ప్రతిరోజు 3 కిలో మీటర్లు నడిచి బడికి వెళుతున్నాడు. ప్రస్తుతం ఓ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్నాడు. లాల్రింగ్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఇంగ్లీషు అప్లికేషన్లు రాయ డం, టీవీలో ఆంగ్ల వార్తలను అర్థం చేసుకోవడమే ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ లాల్రింగ్ ఇతర విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. ఈ వయ సులో కూడా నేర్చుకోవాలనే ఆసక్తి కలిగిన ఆయన నిజంగా అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.

## డేటా దుర్వినియోగానికి పాల్పడితే రూ.250 కోట్ల జరిమానా!



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయడంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023 ఎట్టకేలకు లోక్‌సభ ముందుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమే కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీన్ని దిగువ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని ద్రవ్య బిల్లుగా తీసుకొచ్చారన్న విపక్షాల ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. సాధారణ బిల్లుగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాగా ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులో ముసాయిదా బిల్లుతో పోలిస్తే చాలా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ముసాయిదా బిల్లులో ప్రతిపాదించిన అనేక నిబంధనలు సడలించారు. తాజాగా ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం ఏదైనా కంపెనీ సమాచార దుర్వినియోగానికి పాల్పడితే గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్ల నుంచి గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరినిమా విధించనున్నట్లు బిల్లులో పేర్కొన్నారు. ఈ చట్టం అమలు కోసం డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఈ బోర్డు, దాని సభ్యులు, ఉద్యోగులు, అధికారులపై ఎలాంటి న్యాయపరమైన చర్యలు ఉండవని బిల్లులో తెలిపారు. ఈ బిల్లులోని నిబంధన ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బోర్డు రిఫరెన్స్‌తో కేంద్రం ఏదైనా సమాచారాన్ని బ్లాక్ చేసేందుకు అనుమతి ఉంటుంది. దీనిపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ వేదికల్లో వ్యక్తుల సమాచార దుర్వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే ప్రతి పౌరుడి డిజిటల్ హక్కులకు రక్షణ లభిస్తుంది అని అన్నారు.

## కోయంబత్తూరు, కరూర్‌లలో ఇడి సోదాలు

**కోయంబత్తూరు, ఆగస్టు 3:** తమిళనాడులో ఇడి అధికారులు అరెస్టుచేసిన డిఎంకె మంత్రి సెంథిల్ బాలాజీ నివాసాలు ఇతరప్రాంతాల్లో దాడులునిర్వహించారు. కోయంబత్తూరు, కరూర్‌ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలునిర్వహించారు. కోయంబత్తూరులో మూడు చోట్ల దాడులు జరిగాయి. టాస్‌మాక్ సూపర్‌వైజర్ ముతుబాలన్ ఇంటిపైద ఆడులుజరిగాయి. అలాగే రామనాథపురం ఆఫీస్, ఇంటి ఆవరణల్లో కూడా జరిగాయి. ఇక్కడ ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ ఉంది. అరుణ్ అసోసియేట్స్ పేరిట నాడార్ వీధిలో ట్రిచిరోడ్‌లో పనిచేస్తోంది. ఇడి అధికారులు వీటిపైనా దాడులుచేసి సమగ్ర తనిఖీలునిర్వహించారు. సిఆర్‌ఫిఎఫ్ సిబ్బందిని వెంటబెట్టుకుని ఉదయంనుంచి ఈ సోదాలు, దాడులు ప్రారంభించారు. కేరళ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాల్లో వచ్చిన ఇడి అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తేలింది. అదేవిధంగా కరూర్‌లోకూడా ఈతనిఖీలు గురువారం నిర్వహించారు. సెంగుంతపురం, అంబల్‌నగర్‌లలో సెంథిల్ బాలాజీ వ్యక్తిగత సహాయకుడు శంకర్ నివాసాలపైనా దాడులుజరిగాయి.

# అభివృద్ధి చేతకాని సిఎం జగన్

## కియాతో యువతకు ఉపాధి అవకాశాలు

### టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



కియా వద్ద సెల్ఫీ తీసుకుంటున్న చంద్రబాబు

**పెనుకొండ, ఆగస్టు 03 ప్రభాతవార్త** :అభివృద్ధి చేయని వేస్టు సీయం జగన్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై విధ్వంసం యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రబాబు నాయుడు పెనుకొండ నియోజకవర్గం పర్యటించారు. యర్రమంచి వద్ద ఉన్న కియా పరిశ్రమ వద్ద ఆయన సెల్ఫీ తీసుకుని చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...‘‘వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలెన్నో? పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులెన్నో చెప్పాంటూ? జగన్‌ను ప్రశ్నించారు. హంద్రీనీవా తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ చలువే, కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చున ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీనే. ఆనాడు కియాను అనంతపురం జిల్లాకు తెచ్చా, ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్ చూపేవారు, నేడు హైటెక్ సిటీ చూపిస్తున్నారు. ఆనాడు అనంతపురం అంటే టవర్ క్లాక్ చూపేవారు, ఇప్పుడు కియా చూపిస్తున్నార్ణు అని చంద్రబాబు అన్నారు.‘‘కియాను తెచ్చింది నేనే, భూమిపూజ చేసింది నేనే, మొదటి కారును విడుదల చేసింది నేనే. మొన్న లక్షకార్ల ఉత్పత్తి జరిగి కియా సిబ్బంది ఆనందంతో బాలయ్య సాంగ్ తో చిందులు వేసి ఆనందం పంచుకున్నారు. యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి గొల్లపల్లి ప్రాజెక్టు నుంచి కియా కార్ల పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేశాం. రికార్టు సమయంలో రూ.13వేల కోట్లు పెట్టుబడులతో పరిశ్రమ ఏర్పాటైంది. కియా కార్ల అమ్మకాలు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో రూ.56వేల కోట్లు ఆదాయం వచ్చింది. ఇది తెలుగుదేశం పార్టీకీ ఉన్న విజన్ష్ అని ఆయన వివరించారు.‘‘ఇక్కట చాలా గ్రేట్ ఎంపీ ఉన్నాడు, అతడిని చూస్తే నాకు భయమేస్తుంది. ఎందుకంటే ఎప్పుడు బట్టలు విప్పి బయటకు వస్తాడో అని, ఇలాంటి ఉన్మాదులున్న పార్టీ వైకాపా. పనికి మాలిన సైకో జగన్‌కు ప్రజలు చమరగీతం పాడే రోజు దగ్గరలో ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమకు మరిన్ని పరిశ్రమలు తెస్తా, ప్రతి ఒక్క యువతకు ఉద్యోగం ఇస్తా అని చంద్రబాబు అన్నారు.‘‘మాటతప్పను మడమ తిప్పను అని యూటర్న్ తీసుకుని అన్ని మరచిపోయిన పిచ్చి తుగ్లక్ ఈ జగన్.ఈ రోజు ఒకవైపు కియా, మరో వైపు మిమ్మల్ని చూస్తేంటే ఆనందంగా ఉంది.

# తక్కువ సమయంలో సురక్షిత ప్రయాణానికి వందే భారత్



## సామర్లకోట జంక్షన్‌లో రైలుకు ఎంపి వంగా గీత ఘన స్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సామర్లకోట ,ఆగస్టు 3, (ప్రభాతవార్త):** తక్కువ సమయంలో సుదీర్ఘ దూరం సురక్షితంగా ప్రయాణించే విధంగా వందే భారత్ రైలును ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు. వందే భారత్ ఎక్ స్ప్రెస్ రైలుకు సామర్లకోటలో హాల్ట్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం సామర్లకోటలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులతో కలిసి వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందే భారత్ రైలు సామర్లకోట స్టేషన్‌కి చేరుకోగానే ఎంపి వంగా గీత ఇతర ప్రజా ప్రతినిధులు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడారు. వందే భారత్ రైలుకు సామర్లకోట జంక్షన్‌లో స్టాఫ్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. రైలు గురించి ఇతర దేశాల్లో చాలా ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటారన్నారు. విజయవాడలో కూడా మెట్రో ట్రైన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఎంపి వంగా గీత తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 15న విశాఖపట్నం, సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైలు ప్రారంభమైందన్నారు. ఈ రైలుకు మన రాష్ట్రంలో సామర్లకోట, రాజమహేంద్రవరం, తెలంగాణాలో ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లో నాలుగు చోట్ల మాత్రమే స్టాఫ్ ఇవ్వడం జరిగిందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర సభ్యుల అభ్యర్థనను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకు వెళ్లి చర్చించగా వెంటనే స్పందించి రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో రైలు ప్రయాణం చేసే ప్రజలకు వందే భారత్ రైలు చాలా సౌకర్యంగా ఉంటుందని, ఈ సదావకాశాన్ని కాకినాడ జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పురపాలక సంఘ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, జెడ్.ఆర్.యు.సి.సి మెంబర్ రావుల మాధవరావు, డి.ఆర్.యుసి.సి మెంబర్ మద్దాల శ్రీను, సామర్లకోట రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## చంద్రబాబు పర్యటనలో గందరగోళం

### - టిడిపి నేతలతో గొడవకి దిగిన కార్యకర్తలు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనలో గందరగోళం చోటు చేసుకుంది. టీడీపీ నేతలు పైనే కార్యకర్తలు గొడవకు దిగడం చర్చనీయాంశం అయింది. గురువారం ఉదయం అనంతపురం శివారులోని బళ్లారి రోడ్‌లోగల వైవిఆర్ కళ్యాణ మండపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. కొందరు టిడిపి నాయకులు ముఖ్యంగా న్యాయవాదులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో ఘర్షణకు దిగారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మేధావులు, మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అయితే కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశానికి గుంపులుగా గుంపులుగా రావడంతో గందరగోళం నెలకొంది. టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు లీగల్ సెల్ నాయకునితో దురుసుగా వ్యవహరించడంతో వివాదం చెలరేగింది. కొందరు టీడీపీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. నన్ని చావనీలే అంటున్నారంటూ సదరు వ్యక్తి గొడవకు దిగినట్లు తెలియవచ్చింది. అందులో కొందరు న్యాయ వాదులు కూడా ఉన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అవతలి వర్గం వారు కూడా దూసుకుని రావడంతో గొడవ పెద్దదైంది. పార్టీలో మీరు ఒక్కరే ఉన్నారా.. మేము లేమా అంటూ నేతల్ని నిలదీశారు. సుమారు అరగంటపాటు ఈ గొడవ సాగింది. అయితే సమావేశం సజావుగా జరగ కుండా కొందరు టీడీపీ కార్యకర్తలు అనవసరంగా రభస చేశారని, పనికట్టుకుని గొడవ చేశారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తన సన్నిహితుల వద్ద అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది. క్రమశిక్షణ గల పార్టీలో ఇలాంటి గొడవలేమిటని కాలువ హెచ్చరించినట్లు సమాచారం.



## 80 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగస్టు 3, (ప్రభాతవార్త):** ఏజన్సీ ప్రాంతం నుంచి వస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఎం.భువనేశ్వరి దేవి భర్త రాజేష్ రంపచోడవరం మండలం పోక్స్‌పేట చెక్‌పోస్ట్ అధికారిగా, వారితో పాటు ముగ్గురు సిబ్బంది గురువారం డ్యూటీలో ఉన్నారు. అయితే ఉదయం 9గంటల సమయంలో ఒక ఆటో అతివేగంతో వచ్చింది. దీనిని గమనించిన అధికారులు ఆటో ఆపడానికి ప్రయత్నించారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ఆటోను ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. రామన్నపాలెం వద్దకు వచ్చే సరికి ఆటో నడుపుతున్న వ్యక్తి ఆటోను ఆపి అతడికి సహాయంగా ఆటో వెనుకనే వచ్చిన బైక్ వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడు. ఇంతలో అక్కడకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఆటో వెనుక ఉన్న నాలుగు మూటలను గుర్తించారు. అందులో ఒక మూట విప్పి చూడగా అందులో ప్యాకింగ్ చేసిన గంజాయి బయటపడింది.

వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆటోతో పాటు గంజాయిని పోలీసులకు అప్పగించారు. ఈ గంజాయి విలువ సుమారు 80కిలోలు ఉన్నట్లు తెలిపారు. సదరు ఫిర్యాదుపై గోకవరం ఎస్సై శివ నాగబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## పులివెందులలో పనులు జరిగాయి కుప్పంలో ప్రచారం జరిగింది

### - రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**కుప్పం, ఆగస్టు 3 ప్రభాతవార్త** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో పనులు జరిగితే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ప్రచారాలు మాత్రమే గతంలో జరిగాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. గురువారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఓ వర్గం మీడియా కావాలనే సిఎం జగన్‌పై బురదచల్లుతోందని వ్యాఖ్యానించారు.తెలంగాణా రాష్ట్రంలో వరదలు వచ్చి నలభైమంది చనిపోతే చిన్నగా చూపుతారని అదే ఎపిలో ముంపు గ్రామాల్లో నీరు వస్తే మొత్తం మునిగిపోయినట్లు చూపుతారని విమర్శలు చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదల పాలిటి పెన్నిధి సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో పాలన జరగలేదని వ్యాఖ్యలు చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దివంగత వైఎస్ఆర్, సిఎం జగన్‌లు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రింగ్ రోడ్లు, బిర్లా సంస్థలు, ప్రభుత్వ కళాశాలలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్. జెఎన్‌టియు ఇలా పులివెందుల హైదరాబాద్‌తో పోటీ పడుతోందన్నారు. పులివెందులతో పోల్చితే కుప్పంలో అభివృద్ధి తక్కువేనని పేర్కొన్నారు. ఇక్కడ రోడ్లు మామూలుగా ఉన్నాయని పరిశ్రమలు తక్కువ ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకు చేసింది ఏమీ లేదన్నారు. కుప్పంలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేయలేదన్నారు. కుప్పంలో జగనన్న కాలనీల్లో ప్రజలు తమకు ప్రస్తుతం ఇళ్లు రావడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. కుప్పంలో వందకోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కుప్పంను రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్‌తో కలసి కుప్పం బాలుర హైస్కూల్, పరమసముద్రం వద్ద హంద్రీ-నీవా కాలువ పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, ఓఎస్‌డి శ్రీనివాస్ జీవన్ పాల్గొన్నారు. అంతకుముందు ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేనిని ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్, ఎంపిపి అశ్విని, డిపిఆర్ఒ పద్మజ, ఎపిఒ రమణ స్వాగతం పలికారు.

## బియ్యం ఎగుమతుల నిషేధాన్ని పునఃపరిశీలించాలి రైస్ ఎక్స్‌పోర్టర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సన్నబియ్యం ఎగుమతులపై విధించిన నిషేధాన్ని పున:పరిశీలించాలని భారతీయ బాస్మతీయేతర బియ్యం ఎగుమతిదారుల సంస్థ రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి ఒక వినతిపత్రం సమర్పించింది. ఎగుమతి దారులలో చాలా మంది కొనుగోలుదారుల నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ కలిగి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా ఒప్పంద బాధ్యతలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బియ్యం ఎగుమతులపై నిషేధం సోనా మసూరి రవాణాను పెద్ద ఎత్తున ప్రభావితం చేసిందని తెలిపింది. బియ్యం ఎగుమతి పరిమాణాన్ని సంవత్సరానికి ఒక మిలియన్ టన్నులకు పరిమితం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# గాంధీజీ, అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా జగనన్న పాలన

### జగనన్న సురక్ష విజయవంతం సంబరాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త** నాడు స్వాతంత్ర సమరయోధులు పూజ్య మహాత్మాగాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు గన్న గ్రామస్వరాజ్యం,పాలనకు నేడు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని స్వర్గం నుంచి వారు ఆశీర్వదిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.గురువారం వైకాపా కార్యాలయంలో ‘‘జగనన్న సురక్ష’ విజయోత్సవ సంబరాలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘‘గ్రామ స్వరాజ్యం నక్షత్రంగా’ జగనన్న వెలిసాడన్నారు.దేశంలో ఎన్నో ప్రభుత్వాలున్నాయి. కానీ ఏ నాయకుడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రజల వద్దకు వారు కోరుకునే పత్రాలు, సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. శ్రీకాళహస్తిలో86,228 ఇళ్ళను సర్వే చేసిన ఘనత అధికారులు వాలంటీర్లకు దక్కిందన్నారు.71494 మంది దరఖాస్తు చేసుకోగా 68,663 పత్రాలు అందించి 96 శాతం సత్ఫలితాలు సాధించి జగనన్న ద్వారా అభినందన అందుకున్నారని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూదనరెడ్డి వివరించగా పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షధ్వానాలు చేసారు. ఆంధ్రరాష్ట్రంలో నిరుపేదలకు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.దేవాలయంలో వెలసిన దేవుని కొబ్బరి కాయ కొట్టి వరం కోరితే కొన్ని మాత్రం ప్రసాదిస్తాడు.కానీ జగనన్న నిరుపేదలు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని వివరించారు.నేడు రాష్ట్రంలో అధికారం కోసం తండ్రి కొడుకులు పరుగులు తీస్తూ ఊరూరా తిరుగుతున్నారని తమకు అధికారం ఇస్తే అది చేస్తాం, ఇది చేస్తా మంటున్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా అవకాశం కల్పించారు ప్రజలు. మరి ఏం చేసారని మధు సూధనరెడ్డి ప్రశ్నించారు. నేడు జగనన్న కుటుంబంలో తాను ఒక సభ్యుడుగా శ్రీకాళహస్తి నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నానని వివరించారు.దేశంలో ఏ నాయకుడు ఆచరిం చని రీతిలో తాను ముస్లింలకు మేనమామ సాంగ్యంగా మంచం బీరువా ఇంటి వస్తు వులను అందిస్తున్నా మన్నారు. అలాగే నిరుపేదలు చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు రూ. 10వేలు ఆర్థిక సహాయం చేస్తున్నాను.ఇది చరిత్ర అంటే అని మధుసూధనరెడ్డి వివరించారు.కరోనా కాలంలో జనాలకు దూరంగా కాలం గడిపిన నాయకులు నేడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నేడు అధికారం కోసం ఆర్రులు సాచుతూ ఊరూరా తిరుగుతున్న చంద్రబాబునాయుడు శ్రీకాళహస్తికి వస్తునాడట.ఆయనకు తెలుసు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అంటే ఏమిటో? అని కార్యకర్తలకు వివరించారు.శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి నాలుగేళ్ళుగా ఏం చేసానో ప్రజలకు తెలుసు అన్నారు. అలాగే ఎవర్ని గెలిపించాలో తెలిసిన చైతన్యవంతులని మధుసూధనరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలు జయగోపాల్, తొట్టంబేడు మండల సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, రేణిగుంట ఎంపిపి హరిప్రసాద్‌రెడ్డి, మాజీ వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలలో స్త్రీ-శిశు సంక్షేమ పథకం ద్వారా అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బ్రాహ్మణబజార్‌లోగల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారం కిట్స్‌ను ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈకిట్స్‌ను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఉదయభాను జన్మదినం పురస్కరించుకుని సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500ల మంది పేద విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విప్ ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి పంపిణీచేశారు. పట్టణంలోని 30వ వార్డులో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో రెండోరోజైన గురువారం విప్ ఉదయభాను సతీమణి విమలాభాను ప్రారంభించి స్వయంగా వడ్డించారు. అనాథలు, నిరుపేదలు, పట్టణానికి పలు పనులపై వచ్చే వారి ఆకలి తీర్చుతున్నట్లు విమలాభాను తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

# ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళికతో నిండిన నీటి వనరులు :ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళిక కారణంగా రిజర్వాయర్లలోని నీటిని క్రమపద్ధతిలో చెరువులకు పంప్ చేయబడినాయని ఎమ్మెల్సీ కవిత శాసనమండలిలో అన్నారు. దీని మూలంగా 23,328 చెరువులను 42 రిజర్వాయర్లను నింపడానికి వీలు కలిపించబడిందని ఆమెచెప్పారు.

మిషన్ కాకతీయ కారణంగా చెరువు కట్టలు బలంగా వుండటంతో ఎంత వరదనైనా తట్టుకొని నిలబడ్డాయని కవిత వదరపై సాగిన స్వల్పకాల చర్చలో పాల్గొని అన్నారు. శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ కుంభవృష్టితో మెరుపువేగంగా తలెత్తిన వరదల భారీ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయ కత్వంలో ప్రజాప్రతినిధులు అధికారగణం క్షేత్ర స్థాయిలో పకడ్బందిగా పనిచేసిందని చెప్పారు. తక్కళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ వాగులు ఉప నదులపై చెక్ డ్యాంలు కట్టడంతో నీటిప్రవాహ వేగం తగ్గి వరద నష్టాలు పెద్దమొత్తంలో జరుగలేదని ఆయన అన్నారు. మజ్లీస్ ఎమ్మెల్సీ బేగ్ మాట్లాడుతూ మీరాలా ఆలం చెరువు ఔట్‌లెట్ పెద్దగచేయాలని ఎస్ఎన్‌డిపి పనులు బహద్దూర్‌పురా, రహమత్‌నగర్ కిసాన్‌బాగ్ నుంచి మూసిలోకి తీసుకొని పోవాలని కోరారు. తాత మధు మాట్లాడుతూ కెసిఆర్ సూచనలతో పనిచేయడం వల్ల మెరుపు వరదల్లో కూడా నష్టం తక్కువగా జరిగిందని చెప్పారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో సంభవించిన అకాల వర్షం పంటనష్ట పరిహారం జాప్యం జరగడానికి కారణం కౌలురైతుల ఎన్యుమరేషన్ చేయడం జరుగుతుందని అది తేలితే కౌలు రైతుకు కూడా లాభం జరుగుతుందని జీవన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.

# ‘ఇంకేం కోపం! 45 యేళ్ల క్రితమే పెళ్లయిన వాడిని’

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆందోళన నడుమ కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో గురువారం సరదా సన్నివేశం చోటు చేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున ఖర్గే, చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మధ్య సంవాదం నవ్వులు పూయించింది. మణిపుర్ అంశంపై రూల్ 267కింద చర్చచేపట్టాలని మల్లిఖార్జునఖర్గే చైర్మన్‌ను మరోసారి డిమాండ్ చేశారు. ఈ రూల్ కింద చర్చ చేపడితే సంబంధిత అంశంపై చర్చించేందుకు ఎక్కువ సమయం ఉంటుందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ రూల్ 176 ప్రకారం స్వల్ప కాలిక చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదే కారణంతో గత కొన్ని రోజులుగా ఎగువ సభలో కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ధన్‌ఖడ్ గుర్తు చేశారు. చైర్మన్ సమాధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఖర్గే ప్రతిరోజు ఇదే మాట చెబుతున్నారని, నిన్న కూడా అభ్యర్థిస్తే కోపగించుకున్నారని అన్నారు. దీంతో సభ్యులు నవ్వ అందుకున్నారు. చైర్మన్ చిరునవ్వు నవ్వుతూ నాకు 45 ఏళ్ల క్రితమే పెళ్లయింది. కోపం నాకెందుకొస్తుంది అని బదులిచ్చారు. దీంతో సభలో మరోసారి నవ్వులుపూశాయి. ఆఆ తర్వాత ధన్‌ఖడ్ కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరాన్ని ఉద్దేశిస్తూ చిదంబరం ఓ విశిష్టమైన న్యాయవాది. సీనియర్ అడ్వకేట్ ఎలాం ఉండాలో ఆయనకు బాగా తెలుసు. వాళ్లు అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయలేరు. మీరు మా అధిష్టానం సార్ అంటూ సరదాగా సమాధినమిచ్చారు. దీంతో అధికార విపక్ష సభ్యులంతా మరోసారి ఫక్కున నవ్వారు. తన వ్యాఖ్యల్లో ఏమైనా అభ్యంతరం ఉందా? అని ఖర్గేను ప్రశ్నించగా మీరు కోపాన్ని ప్రదర్శించరు. కానీ లోలోపల దాచుకుంటారు అని ఖర్గే అన్నారు.

దీంతో చైర్మన్‌తో సహా అందరు సరదాగా నవ్వుకున్నారు. ఈ సరదా సన్నివేశం తరువాత కూడా ఖర్గే తన వాదనను కొనసాగించారు. రూల్ 267 కింద రాజ్యసభ సభ్యులు ఎవరైనా ఆ రోజు సభలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఇతర సభ్యులు ఇచ్చిన నోటీసులు తాత్కాలికంగా రద్దు చేయాలని కోరుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్య గురించి చర్చకు డిమాండ్ చేయొచ్చు.

ఇందుకోసం రాతపూర్వకంగా సదరు సభ్యుడు నోటీసు ఇస్తే దాన్ని రాజ్యసభ చైర్మన్ అనుమతిస్తారు. దీనిపై చర్చించే సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని ఏ అంశం గురించైనా ప్రశ్నలు అడగవచ్చు. మణిపూర్ అంశంపై ఈ రూల్ కింద చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

### బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి

# మళ్లీ రుజువైంది

### కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం

### ట్విట్టర్‌లో మంత్రి కె.తారకరామారావు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని మరోసారి రుజువైందని పురపాలక, ఐటి శాఖల మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. జై కిసాన్ అనేది మాకు కేవలం నినాదం కాదని, మా ప్రభుత్వ విధానమని మరోసారి తేలిపోయిందన్నారు. కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం తగ్గినా, కేంద్రంలోని బిజెపి సర్కారు అడుగుడుగునా ఆర్థిక ఇబ్బందులు సృష్టించినా, రైతు రుణమాఫీని సంపూర్ణయంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్ప బలానికి ఇది నిలువెత్తు నిదర్శనం అన్నారు. రైతు సంక్షేమంలో తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్తానం దేశ చరిత్రంలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. రైతుకు రక్షణ కవచంగా అమలు చేసిన ప్రతి పథకం, వ్యవసాయ రంగం చరిత్రపై చెరగని సంతకం అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం అంటే సంక్షోభం కాదని, ఒక్క తెలంగాణలోనే వ్యవసాయం అంటే సంతోషం అంటూ మంత్రి ట్వీట్ చేశారు.



## అసెంబ్లీ ముట్టడించిన యూత్ కాంగ్రెస్

### నిరుద్యోగభృతి ఇవ్వని సిఎంకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తాం

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించడగో పాటు ఉద్యోగాల భర్తీ చేయకపోతే వచ్చే ఎన్నికలలో సిఎం కెసిఆర్ బుద్ధి చెప్తామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో నేతలు అసెంబ్లీ ముట్టడించేందుకు ప్రయత్నించారు. ఈక్రమంలో పోలీ సులకు, యూత్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు యూత్‌కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకునే క్రమం లో చాలామంది నేతలు కిందపడిపోయారు. ఈన క్రమంలో శివ సేనారెడ్డితో నగర అధ్యక్షులు మోతె రోహిత్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి మాట్లాడుతూ నిరు ద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామిలు ఇచ్చి మరిచిపోయారని, మళ్లీ ఎన్నికలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా బకాయి సొమ్ముతోపాటు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం

### డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి మంత్రి కెటిఆర్ హామీ

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇస్తామని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు హామీ ఇచ్చారు. ఈ అంశం ముఖ్యమంత్రి పరిశీలనలో ఉందన్నారు. అసెంబ్లీలో గురువారం మంత్రి కెటిఆర్‌ను డెక్కన్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (డిజెహెచ్ ఎస్) అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు మరిపాల శ్రీనివాస్, డైరెక్టర్లు డేగా కుమార్, ప్రతాప్‌రెడ్డి, దండా రామకృష్ణ, సలహాదారులు విక్రంరెడ్డి, సభ్యులు వేములపల్లి రాజు, పోలంపల్లి ఆంజనేయులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమకు ఇంటి స్థలాలు కేటాయించాలని కెటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రి కెటిఆర్ డిజెహెచ్ఎస్ గురించి అడిగి తెలు సుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ డిజె హెచ్ఎస్ అని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంపై సిఎం కెసిఆర్‌తో మాట్లాడుతానని కెటిఆర్ పేర్కొన్నారు.

## దొరకు ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశంలో ముఖ్యమంత్రులు ప్రమాణ స్వీకారం తరువాత హామీలు నెరవేరిస్తే దొరకు మాత్ర ఎన్నికల ముందే హామీలు యాదికొస్తాయని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. నాలుగేండ్లు గడీల్లో కుంభకర్ణుడిలా మొద్దునిద్రపోయిన ముఖ్యమంత్రి, ఓట్ల కోసం అటక మీద దాచిన మేనిఫెస్టో తిరగేస్తున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ రైతులను ఓట్లు అడిగే ముఖం లేక రుణమాఫీ చేస్తానని నక్క వినయం ప్రదర్శిస్తున్నారన్నారు. అమలు చేసేందుకు చిల్లిగవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ బందిపోట్లకు నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికి సరిపోయిందన్నారు. ఇక మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయన్నారు. అందుకే రుణామాఫీకి డబ్బులు లేక నవంబరులో చేయాల్సిన మద్యం టెండర్లను మూన్నెళ్ల ముందే ముంగటేసు కున్నారన్నారు. జనాలకు మద్యం తాగిస్తాడటం, వచ్చిన సొమ్ముంతో రుణమాఫీ చేస్తాడట అంటూ ప్రశ్నించారు. మద్యం తాగించి, మహిళల మంగళసూత్రాలు తెంపి, జనాలకు మద్యానికి బానిస చేసి ఓట్లు దండు కుంటున్నాడన్నారు. నిధుల కొరత లేదని ఇన్నాళ్లు గప్పాలు కొట్టిన దొరకు రుణమాఫీ చేయడానికి కరోనా అడ్డుతగిలిందంట అన్నారు. అరచేతిలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్లు, మహిలలకు 33శాతం రిజర్వేషన్లు, దళిత బంధు, మైనారిటీ బంధు, బిసి బందు, ఎన్నికల ముందే రెండు దఫాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# అనాథలకు అండగా కెసిఆర్ సర్కార్

### పలు సిఫార్సులపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణలోని అనాథలకు కేసీఆర్ సర్కార్ అండగా ఉండాలని నిర్ణయించింది. అనాథ పిల్లల సంరక్షణ బాధ్యను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది. వారికి 21 ఏళ్లు వచ్చేంత వరకూ ప్రభుత్వమే బాధ్యత తీసుకోనుంది. అనాథల సంరక్షణపై ప్రస్తుతం ఉన్న వేర్వేరు ఉత్తర్వులను ఒకే విధానం కిందకు తీసుకువచ్చేందుకు, వారి సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైంది. ఈ మేరకు దీనికి సంబంధించి కల్వకుంట్ల తారకరామారావు, సత్యవతిరాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, టి శ్రీనివాసయాదవ్, జగదీశ్‌రెడ్డి, ఎ దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, సబితాఇంద్రారెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం గురువారం హైదరాబాద్‌లో భేటీ అయింది. సంఘం ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేసింది. అనాథ పిల్లల చదువుకు పూర్తి సహకారం అందించడంతో పాటు, వారిని వివాహం చేసుకుని కుటుంబ పరంగా స్థిరపడేందుకు అవసమైన సహాయం అందించాలని సూచించింది. అలాగే అనాథ బాలలకు బిసి ఏ కేటగిరి కింద ధృవీకరణ పత్రాల జారీని మరింత సులభతరం చేయడం, గురుకులాల్లో మూడు శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయడం, ఆనంద నిలయాలు, బాల సదనాలను ఒకే పరిపాలన కిందకు తీసుకువచ్చి వాటిని బలోపేతం చేయడం, విక్టోరియా మెమోరియల్ హోంలో 10వ తరగతి వరకూ చదువుకునే అవకాశాలు కల్పించడం, ఈ విద్యాలయాలను కేజీ టు పీజీ విద్యా కేంద్రంగా అప్‌గ్రేడ్ చేయడం, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయలు కల్పించడం వంటి పలు సిఫార్సులు చేసింది. దీనిపై ఇటీవల సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో చర్చించారు, ఈ నివేదికలో మరిన్ని అంశాలను చేర్చాలని సీఎం సూచించారు. అలగే ప్రతీ జిల్లాలో ప్రత్యేకంగా అనాథ నిలయాలు ఏర్పాటు చేయడం వంటి కొన్ని సూచనలు రావడం వీటిపై మంత్రివర్గ ఉప సంఘం చర్చించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరొకరికి పునర్జన్మ ఇవ్వొచ్చు

- ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- అవయవదాతల కుటుంబీకులకు ఘనసత్కారం చేసిన మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాసయాదవ్, మహమూద్అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** బ్రెయిన్‌డెత్ వ్యక్తి మరణించాక వ్యర్ధంగా ప్రకృతిలో కలిసిపోయేదానికంటే అవయవదానంతో మరణించినా మరొకరికి పునర్జన్మ ప్రసాదించి కాపాడి మరోరూపంలో జీవించవచ్చునని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లు, జీవనశైలితో చాలా ఇబ్బందులు వస్తున్నాయని, ప్రజలు అనునిత్యం వ్యాయామం, యోగా, ప్రాణామాయం లాంటివి చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ముఖ్యంగా బిపి, షుగర్ వచ్చినవాళ్లు క్రమంతప్పకుండా ప్రతిరోజూ డాక్టర్లు సూచించిన మందులనువాడి ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే అవయవాల వైఫల్యం నుండి అధిగమించవచ్చని, మద్య, ధూమపానం వల్ల కూడా లివర్ దెబ్బతిని ప్రమాదకర క్యాన్సర్ వ్యాధికికు దారితీస్తోందని, నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు, లివర్ వైఫల్యాలపై ప్రభావం కనబడుతుందని, ప్రజలంతా తమచేతిలోనే ఉన్న ఆరోగ్యరక్షణ చర్యలు పాటిస్తే తీవ్రమైన జబ్బుల నుండి దూరంగా ఉండే అవకాశముంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవన్‌దాన్ ఆధ్వర్యంలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవం శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు గౌరవ అతిథులు మహ్మద్ మహ్మూద్అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, ఎగ్రోల్ల శ్రీనివాస్, ఆత్మీయ అతిథులు డా. ఎన్.బీరప్ప, డా. కె.రమేష్‌రెడ్డి, డా. బి.నాగేందర్, డా. ఎం.రాజారావు తదితరులతో కలిసి అవయవదానం చేసిన కుటుంబాలను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందజేసి ప్రసంగించారు.

మనిషి పుట్టుక, చావు మనచేతిలో ఉండదని, కాని మూఢనమ్మకాలతో అవయవదానం చేయకూడదన్న ఆలోచనలు చేస్తున్నారని, ఒక బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి నుండి సేకరించే గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలను అవసరమైన 8మంది రోగులకు ప్రాణదానంచేసి పునర్జన్మ ప్రసాదించే అవకాశముందని, ఆ మనిషి మరణించాక కూడా ఈలోకంలో జన్మించడానికి, చనిపోయినా మనం దానం చేసిన అవయవాలు మరొకరిలో పనిచేస్తూనే ఉంటూ మరొకరూపంలో జీవించే అవకాశముందంటే కూడా కేవలం అవయవదానం వల్లనేనని, అవయవదానమనేది ఎంతో దుఖ సమయంలో తీసుకునే చాలా గొప్ప నిర్ణయమని, తెలంగాణ రాష్ట్రంలో అవయవదానం చేసిన వందలాదిమందిని ఈరోజు సత్కారం పొందుతున్న వందలాదిమందిని చూసి ప్రతీఒక్కరూ స్ఫూర్తినిపొంది ప్రతిఒక్కరూ అవయవదానంతో ముందుకురావాలని, దేశంలో తెలంగాణ రాష్ట్రం అవయవదానం, అవయవమార్పిడి ప్రక్రియను ఆన్‌లైన్‌లో పోర్టల్‌ను ప్రారంభించి పారదర్శకంగా నిర్వహిస్తూ మొదటిస్థానంలో ఉండి మార్గదర్శకంగా ఉన్నా ఇంకా ముందుకుపోదామని మనవిచేస్తూ అవయవదానంలో భాగస్వాములు కావాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు నిచ్చారు. అనంతరం వైద్యశాఖాధికారులు ఆయా గణాంకాలను విశదీకరించారు.




అవయవదాన కుటుంబీకులను సన్మానిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహమూద్అలీ, శ్రీనివాసయాదవ్, వైద్యశాఖాధికారులు

# విద్యుత్ బకాయిల స్టే పొడింపుపై కోర్టులో పిటిషన్‌కు తెలంగాణ నిర్ణయం

### ఆంధ్రప్రదేశ్ తమకే చెల్లించాలంటున్న డిస్కంలు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల చెల్లింపు విషయమై స్టే ముగియడంతో దాని పొడిగింపు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్వేషణ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ బకాయిల రికవరీపై స్టే విధింపునకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులను పొడిగించే విషయమై న్యాయ శాఖతో తెలంగాణ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. విద్యుత్ బకాయిలకు సంబంధించి కోర్టులో కేసు అనేక సందర్భాల్లో జాబితా చేయబడింది. కానీ విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో స్టే పొగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ బకాయిల నిమిత్తం 6 వేల కోట్ల రూపాయల వరకూ తెలంగాణ చెల్లించాల్సి ఉందని, దీనిని కేంద్ర పన్నుల వాటా కింద రాష్ట్రానికి విడుదల చేసే నిధుల్లో కోత పెట్టి వాటిని జమ చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్, న్యాయ, ఆర్థిక శాఖలతో చర్చిస్తున్నట్లు విద్యుత్ బకాయిల విషయమై మంగళవారం రాజ్యసభలో కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా విద్యుత్ బాకాయిలు చెల్లింపు విషయమై తెలంగాణ ప్రభుత్వం కోర్టు నుండి స్టే తెచ్చుకోగా, దాని గడువు కూడా ముగిసిందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యల నేపథ్యంతో తెలంగాణ ప్రభుత్వం స్టే పొడింపు విషయమై జరుగుతున్న పరిణామాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సి ఉందనేదానిపై వివాదం నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 2014 జూన్ 2 నుండి 2017 జూన్ 10వ తేదీ రకూ విద్యుత్ సరఫరా చేయగా, దీనికి సంబంధించి 3,441.78 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, అది 2022 జూలై 31 నాటికి ఆలస్య రుసుం కింద మరో 3,315 కోట్ల రూపాయలు మొత్తంగా 6 వేల కోట్ల రూపాయలకు పైగా చెల్లించాలని కేంద్రం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు 12,900 కోట్ల రూపాయలు మేర బకాయిలు రావాల్సి ఉందని వాదిస్తోంది. విద్యుత్‌తో పాటు, బకాయిలు, పిపిఎలలోనూ తెలంగాణకు నష్టమే చేసిందని అంటోంది. విద్యుత్ బకాయిలు 6 వేల కోట్ల రూపాలు పోను ఇంకా తమకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా ఆంధ్రప్రదేశ్ నుండి తమకు రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. విద్యుత్ బకాయిలపై లెక్కలు క్లియర్ చేసుకుందామని ఆంధ్రప్రదేశ్‌కు లేఖలు రాసినా స్పందించడం లేదని చెబుతోంది.

## నిరుద్యోగ బ్రాహ్మణ యువతీయువకులకు ఉపాధికల్పనా నైపుణ్య శిక్షణ

### తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి పరిధిలో నివాసముంటున్న పేద బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి కనీసం పదవ తరగతి పాసైన 18 నుండి 24 సంవత్సరాల వయస్సు కలిగిన నిరుద్యోగులైన బ్రాహ్మణ యువతి యువకులకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంస్థలో (ఉపాధి కల్పనా నైపుణ్య) శిక్షణిచ్చి, వారిని జిహెచ్ఎంసి పరిధిలోనున్న పేరొందిన రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించుటకు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఒక కార్యక్రమ ప్రణాళిక రూపొందించినట్లు పరిషత్తు కార్యనిర్వహణాధికారి యు.రఘురాం మీడియాకు తెలిపారు. దీనిని సంబంధించి జిహెచ్ఎంసి పరిధిలో నివాసం ఉంటున్న బ్రాహ్మణ యువతియువకులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ హెచ్‌టిటిపి://బ్రాహ్మిణ్‌పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ను సందర్శించి అందులో పొందుపరిచిన దరఖాస్తును పూర్తిచేసి, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్‌ను జతపరుస్తూ ఈ నెల 18వ తేదీ శుక్రవారం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు తేదీలోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పై అర్హతలు కలిగివున్న వారిని మౌకిక ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుందని, మౌకిక ఇంటర్వ్యూలు ఆగస్టు 23వ తేదీ బుధవారం నుండి బొగ్గులకుంటలో ఉన్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ కార్యాలయం ధార్మికభవన్‌లో 3వ అంతస్తులో ఉన్న బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో జరుపబడతాయన్నారు. అర్హులుగా ఎంపికైన బ్రాహ్మణ యువతియువకులకు టాస్క్ నందు మూడురోజుల ఉచిత మౌకిక శిక్షణ ఇచ్చి ఈ నెల 28 సోమవారం నుండి రిటైల్ సంస్థలో ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. ఉద్యోగంలో అంతర్భాగంగా వారికి మూడువారాలపాటు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు.

# రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

### మానవతా దృక్పథంతో రూ.900లకు పెంచిన కమీషన్

### సిఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్తా: మంత్రి గంగుల కమలాకర్



గురువారం సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్‌తో భేటీ అయిన రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వ నిర్విరామంగా పనిచేస్తుందని, రేషన్ డీలర్ల సంక్షేమంలో సైతం తీవ్ర కృషి చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం సచివాలయంలో చీఫ్ విప్ ధాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర డీలర్ల సంఘాల జెఎసి ప్రతినిధులు భేటి అయ్యారు. 2014కు ముందు కేవలం క్వింటాలుకు రూ.200 మాత్రమే ఉన్న కమిషన్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ మానవతాదృక్పథంతో రూ.900లకు పెంచడంతో పాటు అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకుని వచ్చారు. రేషన్ పోర్టబులిటీ ఇతరత్రా కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ డీలర్లు గణనీయంగా ఆదాయం కోల్పోయారని, వారికి గౌరవ ప్రదమైన కమిషన్ వచ్చేలా చేయాలన్నారు. దీంతో గ్రామీణ, మున్సిపల్, కార్పోరేషన్ పరిధుల్లో రేషన్ డీలర్లకు సమన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై కులకషంగా చర్చించి వారి అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కమిషనర్‌న అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు అసలు, వడ్డీ రుణమాఫీ చేయాలి

### టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు అసలు, వడ్డీతో కలిసి మొత్తం రుణమాఫీ చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గురువారం నుంచి రైతులకు రుణమాఫీ చేస్తున్నామని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రైతులకు ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించిందన్నారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతి లెక్క తీసి 2018లో లక్ష రూపాయలు ఉన్న రైతులందరికి ఎంత మొత్తం ఉన్నా వడ్డీతో కలిసి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.



కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

## వాల్మీకి, బోయలను ఎస్టీలో చేర్చండి

### కేంద్రమంత్రి రేణుకాసింగ్‌కు డికె అరుణ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వాల్మీకి, బోయలను ఎస్టీలలో చేర్చాలని కోరుతూ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయమంత్రి రేణుకాసింగ్‌కు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, పాలమూరు పార్లమెంటు కన్వీనర్ పవన్‌కుమార్‌తో కలిసి వినతి పత్రం అందించారు. గురువారం ఢిల్లీలోని కార్యాలయంలో రాష్ట్ర వాల్మీకి ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు సైత్ణం కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. వాల్మీకి నాయకులు తమ సమస్యలను కేంద్రమంత్రికి వివరించారు. సానుకూలంగా సమస్యలు విన్న కేంద్ర మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మంత్రి స్పందించిన తీరుపై వాల్మీకి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు రామాంజనేయులు, రాములు, బాల మనమ్మ, కృష్ణవేని, దేవదాసు, రాములు, నాగరాజు, నల్లారెడ్డిలు ఉన్నారు.

# జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లా పరిషత్‌లలో కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని పలువురు అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి వందకుపైగా అభ్యర్థులు హాజరై తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్లకార్డుల ప్రదర్శించారు. ఈసందర్భంగా అభ్యర్థులు సబిత, రాహుల్‌రెడ్డి, సుశీల్,నాగమణి తదతరులు మాట్లాడుతూ జిల్లాపరిషత్‌లలో కారుణ్య నియామకాలు గత ఏనిమిదేళ్లుగా భర్తీ చేయడం చేయకపోవడం వల్ల కుటుంబ పెద్దలను కోల్పోయిన తమకు కుటుంబపోషణ, ఆర్థిక సమస్యలు, పిల్లల చదువులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు

. సిపిఎస్ అభ్యర్థులకు కనీసం పెన్షన్ కూడా లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దీంతో నియామకాలు చేపట్టాలని పలుమార్లు జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అయినా ఎటువంటి ఫలితం లేదన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెండింగ్‌లో ఉనన్న కారుణ్య నియామకాల కొరకు గతనెల 20న జీవో 79 ద్వారా సూపర్ న్యూమర్‌క్రింద 1266 పోస్టులను మంజూరు చేశారని దీంతో తాము కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లగా ఇవి మీకు వర్తించ వని..జిల్లాపరిషత్ లోకల్ బాడీస్ పరిధిలోకి వస్తాయని తెలిపారన్నారు.అలాగే అయితే విఆర్‌వో,విఆర్ఏలను జిల్లా పరిషత్‌లోని ఖాళీల్లో సర్దుబాటు చేయడం వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. కావున సిఎం కెసిఆర్ స్పం దించి జిల్లా పరిషత్‌లో ఉన్న పోస్టులను తమకు ఇచ్చి న్యాయం విజ్ఞప్తి చేశారు.



# వద్దంటున్నా నాన్న సిలిండర్లు మోస్తూనే ఉన్నారు!

**పేదరికం నుంచి వచ్చిన క్రికెట్‌స్టార్ రింకూసింగ్**



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్రపంచక్లాస్ క్రికెటర్‌గా ఎదిగిన టీమిండియా యువప్లేయర్ రింకూసింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఐర్లాండ్ పర్యటనలో భారత్‌జట్టులో చోటు సాధించిన రింకూ సింగ్ ఈసిరీస్‌లో టీమిండియా క్యాప్ అందుకుంటున్నాడు. పేదరికంలో పుట్టిన రింకూసింగ్ తనకు ఇష్టమైన ఆటకోసం ఎన్నో కష్టాలుపడ్డాడు. ఒకప్పుడు గ్యాస్ డెలివరీ బాయ్‌గా స్వీపర్‌గా కాలం వెళ్లదీసిన ఆతడు ఇపుడు ఐపిఎల్ స్టార్‌గాకోట్లు ఆర్జిస్తున్నాడు. కోట్ల ఆదాయం వస్తున్నా తనతండ్రి ఇంకా గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్నట్లు రింకూసింగ్ ఆవేదన చెందాడు. నాన్నను విశ్రాంతి తీసుకోమని చెప్పాను. కానీ ఆయన ఇప్పటికీ ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లువేసే పనులు మానుకోలేదు. ఆయనకు ఆపనిచేయడం ఇష్టం. ఇంట్లోనే కూర్చుంటే బోర్‌కొడుతున్నదని చెపుతున్నాడని చెప్పాడు. చిన్నవయసులనుంచే కష్టం అలవాటైన వ్యక్తి కావడంతో ఖాళీగా ఉండలేడని రింకూ సింగ్‌చెప్పాడు. కెకెఆర్ ఆకాడమీతో రాటుదేలిన రింకూసింగ్ ఆరంభ సీజన్లలో గాయాలతో ఇబ్బందిపడినా ఐపిఎల్ 2023సీజన్‌లో చెలరేగిపోయాడు. ఒంటిచేత్తో విక్టరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిలోపడ్డాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌లో 149.56 స్ట్రైక్‌రేట్‌తో 474 పరుగులుచేసాడు.

# డబ్ల్యుటిసి పాయింట్లల్లో భారీ కోత

**మ్యాచ్‌ఫీజులోను తగ్గింపే.. యాష్‌సిరీస్‌లో ఇరుజట్లపైనా ఐసిసి గుస్సా**




**లండన్:** ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ 2023 క్రికెట్ అభిమానులకు మంచి మజా అందించింది. హోరాహోరీ సాగిన సిరీస్ సమం అయింది. తొలిరెండు టెస్టుల్లో ఆసీస్ విజయం సాధించింది. బలం పుంజుకున్న ఇంగ్లండ్ మూడు, ఐదు టెస్టుల్లో గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోటెస్టు డ్రాగాముగిసింది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ భారత్ ఆస్ట్రేలియాజట్లమధ్య జరిగింది. ఆమ్యాచ్‌లో గెలిచి ఆసీస్ టెస్టుఛాంపియన్‌గా నిలిచింది. అయితే యాషెస్ సిరీస్‌నుంచి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ 20న23-25 ప్రారంభం అయింది.
ఈ సైకిల్‌లో టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే యాషెస్ సిరీస్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఆటగాళ్లకు మ్యాచ్‌ఫీజులో జరిమానా విధించడంతోపాటు రెండు జట్లకు డబ్ల్యుటిసి పాయింట్లలోను భారీ కోత విధించింది. ఓల్డ్‌ట్రఫార్డ్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో స్లోఓవర్ రేట్‌నమోదుచేసింది. టెస్టుల్లో ఒకరోజుకు ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లువేయాలి. కానీ నిర్ణీత సమయంలో పది ఓవర్లు తక్కువ వేసింది. ఓవర్‌కు ఐదుశాతం చొప్పున జరిమానాతోపాటు డబ్ల్యుటిసి పాయింట్ కోత విధిస్తారు. ఈ లెక్కన ఆసీస్ పది ఓవర్లు చొప్పున పది పాయింట్లను నష్టపోయింది. ఇక ఇంగ్లండ్‌పరంగా అయితూవ భారీ కోట పడింది. తొలిటెస్టులో రెండు ఓవర్లు,
రెండో టెస్టులో తొమ్మిది ఓవర్లు, నాలుగో టెస్టులో మూడు ఓవర్లు చివరి టెస్టులోఐదు ఓవర్లు మొత్తంగా 19 ఓవర్లు తక్కువేసింది. ఫలితంగా ఓవర్‌కు ఒక పాయింట్‌చొప్పున 19 ఓవర్లకు 19 డబ్ల్యుటిసి పాయింట్లుకోతపడ్డాయి. ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులోనూ జరిమానా పడింది. ఇంగ్లండ్‌సాధించిన మొత్తం 28 పాయింట్లలో 19 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం తొమ్మిది పాయింట్లతో పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది.ఆసీస్ పది పాయింట్లు నష్టపోయి 18 పాయింట్లతో మూడోస్థానంలోనిలిచింది. పాయింట్లలోకోతపడటం ఇంగ్లండ్, ఆసీస్‌లకు భారీ దెబ్బ. 2023-25 సైకిల్‌లోఫైనల్‌చేరేందుకు ఇవే కీలకం అవుతాయి. ఐసిసి తీసుకున్న నిర్ణయంపై ఆసీస్ ప్లేయర్ ఖవాజా సహా పలువురు మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# శిక్షణ నుంచి ముందే వచ్చేసిన రెజ్లర్స్

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ పతక విజేతలు భజరంగ్‌పునియా వినేష్ ఫొగాట్‌లు ఆసియాగేమ్స్ కోసంకిర్గిస్థాన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే బజరంగ్ తనకు నిర్ణయించిన తేదీలకంటేముందుగానే తిరిగి రావడం గమనార్హం. ఈనెల 12వ తేదీ రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.



హర్యానాకు చెందిన రెజ్లర్ అనిత షియోరాన్ అధ్యక్షపదవికోసం పోటీలో నిలిచారు. అనిత 2010 కామన్వెల్త్‌గేమ్స్‌లో బంగారుపతకం సాధించారు. అధ్యక్షపదవికోసం నలుగురు పోటీపడుతున్నారు. మొత్తం 15 పోస్టులకు 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధ్యక్ష పదవికి నలుగురు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌పదవి కోసం ముగ్గురు. ఉపాధ్యక్షపదవికి ఆరుగురు, ప్రధానకార్యదర్శి పదవికోసం ముగ్గురు అభ్యర్థులు బరిలోనిలిచారు. అయితే వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు ముందే భారత్ రావడం అంటే కేవలం ఎన్నికల కోసమేనని స్పష్టం అవుతోంది. రెండురోజుల ముందే భారత్‌కు చేరుకున్న వీరిరువురూ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో కీలక పాత్రపోషిస్తారని సమాచారం.



# ఫామ్‌లోకి వచ్చిన సింధు

**ఆస్ట్రేలియా టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిక**

**సిడ్నీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల జోరు కొనసాగిస్తున్నారు. మహిళల సింగిల్స్‌లో పివిసింధు, పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్‌లు క్వార్టర్స్‌లో ఆడుగుపెట్టారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పివిసింధు మన దేశానికే చెందిన ఆకర్షి కశ్యప్‌ను 21-14, 21-10 తేడాతో ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సింధు క్వార్టర్స్‌లోప్రవేశించింది. సింధు ఆడిన గత మూడు టోర్నీల్లో తొలిరౌండ్‌లోనే వెనక్కివచ్చింది. తాజాగా క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది ఇక క్వార్టర్స్‌లో సింధు అమెరికాకు చెందిన నాలుగోసీడ్ బీవెన్‌జాంగ్‌తో తలపడుతుంది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్ ఆస్ట్రేలియన్‌ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకివచ్చాడు. వరుసగా మూడోసారి క్వార్టర్స్‌లోకి వచ్చాడు. రెండోరౌండ్‌లో శ్రీకాంత్ చైనీస్ తైపీకి చెందిన సూలీ యాంగ్‌ను 21-10, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్స్ చేరాడు. మరోగేమ్‌లో హెచ్‌ఎస్‌ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన వైచీని 21-19, 19-21, 21-13 తేడాతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఇక మరో షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోచైనీస్ తైపీకి చెందిన వాంగ్ జు వెయ్‌పై 21-13, 13-21, 21-19తో కష్టపడి గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. ఇక ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌తోపోటీపడుతున్నాడు.

## మరోసారి తెరపైకి సానియా, షోయబ్ డైవోర్స్ టాపిక్!

**ముంబయి:** టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్‌క్రికెటర్‌షోయబ్ మాలిక్‌లు విడాకుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు విడిపోతున్నారంటూ గత ఏడాదిగాప్రచారంజరుగుతోంది. ఈ వార్తలను సానియా, షోయబ్‌లు కూడా ఖండించలేదు. పట్టించుకోలేదు. ఇద్దరూ విడాకులకు దరఖాస్తుచేసుకున్నారని వ్యాపార ఒప్పందాల్లో భాగంగా ఈ అంశం బహిర్గతం చేయడంలేదని పాకిస్థాన్ మీడియా వెల్లడించింది. ఇన్‌స్టా వేదికగా షోబయ్‌మాలిక్ తన బయోను మార్చడంతోమరోసారి ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. షోయబ్ తన బయోలో అథ్లెట్, సూపర్‌వుమన్ సానియా మీర్జాకు భర్త, ప్రేమకు ప్రతిరూపమైన ఒకరికి తండిని అని ఉండేది. అయితే ఇపుడు దాన్ని మాలిక్ మార్చేసాడు. సూపర్‌వుమన్‌సానియా మీర్జాకు భర్తను అన్న పదాన్ని తొలగించి ఓ బిడ్డకు తండ్రి అన్న పదం మాత్రమే ఉంచాడు. దీనితో వీరు విడాకులు తీసుకున్నారన్న పుకార్లువచ్చాయి. పాక్ క్రికెటర్‌మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లిచేసుకుంది. 2010లో హైదరాబాద్ వేదికగా వీరి పెళ్లిజరిగింది. 2018లో వీరికి ఒక కుమారుడున్నాడు. వీరి వైవాహిక బంధం షోయబ్ అఫైర్ దెబ్బతీసిందన్న ప్రచారం ఉంది. పాకిస్థాన్ మోడల్ ఆయేషాతో మాలిక్ రహస్య బంధం కలిగి ఉన్నాడని, సానియా కు తెలిసి ఆతనికి చెప్పకుండా భారత్‌కు వచ్చేసిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఓ యాడ్‌షూటింగ్‌లోభాగంగానే మాలిక్ ఆయేషాతో బోల్డ్‌ఫోటోలు దిగాడని అప్పట్లో సర్దుబాటుజరిగింది. అప్పటినుంచి ఇద్దరూ వేరుగా ఉంటున్నట్లు తేలింది.హైదరాబాద్‌లోజరిగిన సానియా వీడ్కోలు మ్యాచ్‌కు మాలిక్ హాజరుకాలేదని ఈ అంశాలే వీరినిడైవోర్స్‌వరకూ తీసుకెళ్లినట్లు పాకిస్తాన్ మీడియా కోడైకూసింది. వీటిలో వాస్తవం ఎంత ఉందనేది ఈ స్టార్‌కపుల్ మాత్రమే స్పష్టంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.






## బాలీవుడ్ సింగర్‌తో స్మృతి ప్రేమాయణం!

**ముంబయి:** మహిళాక్రికెట్‌జట్టులో స్మృతి మంధాన ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత మహిళా టీమ్ వైస్‌కెప్టెన్ ఆటకంటే అందానికే ఫ్యాన్స్ ఎక్కువ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. స్మృతి మంధాన ఇపుడు ఓ సింగర్ తమ్ముడితో డేటింగ్‌చేస్తున్నదన్న వార్తలు కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. బాలివుడ్ ఫేమస్ సింగర్ పలక్ ముచ్చల్ తమ్ముడు పలాష్ ముచ్చల్‌తో స్మృతిప్రేమాయణం నడుపుతోందని బాలివుడ్ కోడైకూస్తోంది. దీనికి తగ్గట్టు ఇద్దరూ బాహాటంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఇద్దరూ ఇప్పటికీ స్పష్టంచేయకపోయినావీరిపై లవ్‌ప్రచారం మాత్రం భారీగా ఉంది. ముచ్చల్ ఒక మ్యూజిక్ కంపోజర్, మహారాష్ట్రవాసి అయిన ఆతనికి సోషల్‌మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. బాలివుడ్ హీరోను తలపించే ఆతనిఆహార్యానికి మంచి ఫ్యాన్స్ ఉంది. పలాష్ ముచ్చల్‌చేతిపై ఎస్‌ఎంఅనే టాబూ ఉంది.

# వాణిజ్యం

## ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల దిగుమతులపై ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** విదేశాల నుంచి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. తక్షణమే ఇవి అమల్లోకి వస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదలచేసింది. అయితే దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. సరైన అనుమతులు ఉంటే, వాటిని దిగుమతి చేసుకునేందుకు వీలు కల్పించనున్నట్లు తెలిపింది. 'హెచ్‌ఎస్‌ఎన్ 8742 కింద దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, వ్యక్తిగత కంప్యూటర్లు, అల్ట్రా స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లపై ఆంక్షలు విధిస్తున్నాం' అని వాణిజ్య, పరిశ్రమల శాఖ వెల్లడించింది. అయితే, బ్యాగేజీ రూల్స్ కింద చేసుకునే దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తించబోవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాగేజీ రూల్స్ అంటే దేశంలోకి ప్రవేశించే ప్రతి ప్రయాణికుడి



లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తారు. దీని ప్రకారం విదేశాల్లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు కొనుగోలు చేసి కస్టమ్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని అనుమతిస్తారు. ఇక ఇ-కామర్స్ పోర్టల్స్‌లో కొనుగోలు చేసి పోస్ట్ లేదా కొరియన్ ద్వారా దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బెంచ్‌మార్కింగ్, మరమ్మత్తులు, రీ-ఎక్స్‌పోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం దిగుమతి చేసుకునే వాటికి కూడా ఈ ఆంక్షలు వర్తించబోవని పేర్కొంది. అయితే ఇలా దిగుమతి చేసుకునే వాటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని స్పష్టం చేసింది.

## 'ఓవర్‌వెయిట్'లో భారత్ మోర్గాన్ స్టాన్లీ రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థల రేటింగ్‌లలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'మోర్గాన్ స్టాన్లీ' కీలక మార్పులు చేసింది. భారత్ రేటింగ్‌ను మరింత మెరుగుపర్చి 'ఓవర్‌వెయిట్'గా పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల అజెండా మూలధన వ్యయాలు, లాభాల విషయంలో సానుకూల దృక్పథంలో పయనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా భారత్




పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఇక ఇదే సమయంలో చైనా రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్'కు కుదించింది. 'సంస్కరణలు, స్థూల ఆర్థిక స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉంది. దీంతో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియోలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులు, యువ జనాభా మరింత ఉపయోగపడుతున్నాయి. దీర్ఘకాల అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడం ప్రారంభించింది' అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది. భారతస్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి అంచనాలను అందుకునే దిశగా పయనిస్తోందని పేర్కొంది. కొద్ది నెలల క్రితమే మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్‌ను 'అండర్‌వెయిట్' నుంచి 'ఈక్వల్ వెయిట్'కు పెంచగా, తాజాగా దన్ని మరింతి పెంచి 'ఓవర్‌వెయిట్' కేటగిరిలోకి చేర్చింది. చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుండడం, అమెరికా రుణ రేటింగ్‌ను ఫిట్చ్ తగ్గించిన సమయంలో మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్ పెంచడం ప్రాధా న్యం సంతరించుకుంది. 'ఓవర్‌వెయిట్' రేటింగ్ అంటే భవిష్యత్తులో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పరితీరు కనబర్చేందుకు సిద్ధంగా ఉందని, అంచనా వేస్తూ మోర్గాన్ స్టాన్లీ ఈ రేటింగ్ ఇస్తుంది.

## సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై క్లారిటీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వేతన జీవులు సంపాదిస్తున్న ఆదాయానికి అనుగుణంగా యేటా టాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే ఈ పన్ను పోటు నుంచి సెక్షన్ 80సి ద్వారా కొంత మేర లబ్ధి పొందేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే పెరుగుతున్న ఖర్చులు, మెరుగవుతున్న జీవన విధానం వల్ల ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదని, ఈ లిమిట్ పెంచాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. సెక్షన్80సి పరిమితిని పెంచాలని ట్యాక్స్ పేయర్స్, టాక్స్ నిపుణులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఐసిఎఐ కూడా తన ప్రీ బడ్జెట్ 2023 సిఫార్సుల్లో సెక్షన్ 80సి కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్)కు సంబంధించిన మినహాయింపును 1.5 నుంచి 3 లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. అయితే కేంద్రం మాత్రం అందుకు బదులుగా తక్కువ పన్నురేట్లతో న్యూటాక్స్ రెజీమ్‌ను ప్రవేశపెట్టింది. అయితే సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై తాజాగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. దీనిపై లోక్‌సభపై లేవనెత్తిన ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మినహాయింపులు, ప్రోత్సాహకాలను తొలగించి, పన్ను రేట్లను తగ్గించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అందువల్ల 80సి పరిమితి పెంచే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పారు.

## యుపిఐ రికార్డు బ్రేక్

**ముంబై, ఆగస్టు 3:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) దేశం బ్యాంకింగ్ రంగ రూపురేఖలను మార్చేసింది. జులైలో 9.96 బిలియన్ల లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. జూన్‌లో ఇది 9.43 బిలియన్లుగా ఉండగా, ఏకంగా ఏడు శాతం అధిక లావాదేవీలు నమోదయ్యాయి. జులైలో ఈ లావాదేవీలన్నీ కలిపి మొత్తం రూ.15.34 లక్షల కోట్లుగా నమోదైంది. ఇదే జూన్ నెలలో అయితే రూ.14.75 లక్షల కోట్లుగా నమోదు కాగా, ఇప్పుడు 4 శాతం అధికంగా లావాదేవీలు సాగాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) షేర్ చేసిన డేటా ప్రకారం, గత యేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీ పరిమాణం 58 శాతం, విలువ 44 శాతం పెరిగింది. జులై 2022లో రూ.10.63 లక్షల కోట్ల విలువతో 6.3 బిలియన్ లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. మే 2023లో దాదాపు 9.41 బిలియన్ల విలువతో రూ.14.31 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. అలాగే జులై 2023లో ఇమ్మీడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) లావాదేవీలు వాల్యూమ్‌లో 468.1 మిలియన్ల నుంచి 5 శాతం పెరిగి 490 మిలియన్లకు చేరుకున్నాయి. విలువపరంగా ఇది జూన్‌లో రూ.5 లక్షల కోట్ల నుంచి 2.4 శాతం పెరిగి జులైలో రూ.5.12 లక్షల కోట్లకు చేరుకుంది. జులై 2022తో పోలిస్తే, ఇది వాల్యూమ్‌లో 7శాతం, విలువలో 15 శాతం పెరిగింది. మేలో ఇది విలువపరంగా రూ.5.26 లక్షల కోట్లు, పరిమాణంలో 500 మిలియన్లు. ఏప్రిల్ 2023లో ఇది వరుసగా రూ.5.21 లక్షల కోట్లు, 496 మిలియన్లు. ఫాస్టాగ్ లావాదేవీల విషయానికి వస్తే, జూన్‌లో 316మిలియన్లుగా ఉన్న వాల్యూమ్ పరంగా ఈ నెల 7శాతం క్షీణతతో జులైలో295 మిలియన్లకు చేరుకుంది. జూన్‌లో రూ.5,196 కోట్ల నుంచి జులైలో రూ.4,981 కోట్లకు 4శాతం తగ్గింది. జులై 2022తో పోలిస్తే ఈ విభాగంలో 11 శాతం వాల్యూమ్ వృద్ధి, 20శాతం విలువ పెరుగుదల కనిపించింది. ఆసక్తికరంగా మేలో పోలిస్తే జులై గణాంకాలు వాల్యూమ్‌లో 12శాతం, విలువలో 8శాతం తగ్గాయి. మేలో రూ.5,437 కోట్లతో 335 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ జూన్‌లో 96మిలియన్ల నుంచి 109 మిలియన్లకు 14శాతం పెరిగింది. విలువపరంగా ఇది 11 శాతం పెరిగింది.





## క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఫిట్చ్ రూపంలో మార్కెట్లకు తగిలిన షాక్ కొనసాగుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లూ భారీగా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు నెగిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి, చైనా రేటింగ్‌ను ఈక్వల్‌వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. వరుసగా రెండ్రోజుల్లో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. చివరికిసెన్సెక్స్ 542.10 పాయింట్లు క్షీణించి 64,963.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.90 పాయింట్లు నష్టపోయి 19,381.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72గా ఉంది. ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## 'సివిఎస్ హెల్త్'లో లేఆఫ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 3:** అమెరికాకు చెందిన ప్రముఖ రిటైల్ ఫార్మా, హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీ 'సివిఎస్ హెల్త్ కార్పొరేషన్' తన ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 5వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు వెల్లడించింది. తద్వారా ఖర్చులు తగ్గించుకుంటూ, ఆరోగ్య సంరక్షణ సేవలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని చూస్తోంది. హోమ్ కేర్ ప్రొవైడర్ సిగ్నిఫై హెల్త్, ప్రైమరీ-కేర్ కంపెనీ ఓక్ స్ట్రీట్ హెల్త్‌ను సివిఎస్ ఇటీవల అక్వైర్ చేసింది. తద్వారా తన రిటైల్ బిజినెస్ నుంచి హెల్త్ కేర్ దిశగా మరింత విస్తరించడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఉద్యోగాల కోత విధించింది. తమ క్లినికల్ ట్రయల్స్ యూనిట్‌ను కూడా వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిగా మూసివేయనున్నట్లు మేలోనే ప్రకటించింది. అయితే స్టోర్స్, ఫార్మసీలు, క్లినిక్స్ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్లలో కస్టమర్-ఫేసింగ్ పొజిషన్ లను ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితం కావని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ప్రత్యర్థి సంస్థ వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ ఇంక్ కూడా ఇటీవల రిటైల్ ఫార్మసీ కార్యకలాపాల నుంచి వైదొలిగే సమయంలో ఇదేవిధంగా ఉద్యోగాల కోత విధించింది. దాని కార్పొరేట్ వర్క్ ఫోర్స్‌లో 504 మందిని తొలగించగా, ఇప్పుడు సివిఎస్ కూడా అదే బాటలో నడుస్తోంది.




## కాగ్నిజెంట్ లాభాల్లో 20% క్షీణత

**చెన్నై, ఆగస్టు 3:** చెన్నైలో ప్రారంభమై అమెరికా కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ తాజాగా జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీలో మొత్తం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 463 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గత యేడాది ఇదే కాలంతో నికర లాభం 577 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ సారి 20 శాతం మేర క్షీణించింది. ఇదే సమయంలో యేడాది ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం మేర క్షీణించి 4.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడచిన త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక సేవలు, కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ రంగాల నుంచి రాబడుల్లో క్షీణతను చూసింది. అయితే హెల్త్ కేర్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల నుంచి ఆదాయం మాత్రం వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 3,45,600గా ఉంది. ఇది అంతకుముందు త్రైమాసికం కంటే 5,900 తక్కువ. ఇదే సమయంలో అట్రిషన్ రేటు 19.9 శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మెరుగైన పనితీరును కనబరిచిందని సిఇఒ రవికుమార్ వెల్లడించారు. 2022 చివరిలో ఇన్ఫోసిస్ నుంచి కాగ్నిజెంట్‌కు మారిన రవికుమార్ కొద్ది రోజుల్లోనే సిఇఒగా బాధ్యతలు చేపట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14